నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 127

శనివారం | 3 మార్చి 2018 | విజయవాడ | పేజీలు 12+16 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : విదియ తె.4.21, ఉత్తర రా.10.31, వర్జ్యం ఉ.6.07 నుంచి 7.40 వరకు, రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా. 6.20 గం.

10 మంది మావోల ఎన్‌కౌంటర్

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో గర్జించిన తుపాకులు



భద్రాచలం అటవీ ప్రాంతం మరోసారి తుపాకీ తుటాల శబ్దాలతో మారు మోగింది. భద్రాద్రి,ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంత లోని సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లా పూజారి కంకేర్ వద్ద ఈ సంఘటన జరిగింది. ఈ తెల్లవారు జామున మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులతోపాటు ఒక గ్రేహోండ్స్ కానిస్టేబుల్ సునీల్ మరణించారు. సునీల్‌ది కర్నాటక రాష్ట్రంలోని బీదర్. మృతుల్లో మావో యిస్టు పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శితో పాటు 10 మంది ఉన్నట్లు ప్రచారం జరిగింది. మృతులో 4గురు మగ వారు కాగా 6 మహిళలు ఉన్నారు. భద్రాచలం జిల్లా చర్ల మండలం తొండపాల్ వద్ద పోలీసులకు మావోలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోలకు భారీ నష్టం జరిగింది. ఇటీవల కాలంలో ఇదే పెద్ద ఎన్‌కౌంటర్‌గా బావిస్తున్నారు.

అమరుడైన పోలీసు

- మావోల కాల్పుల్లో మరణించిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సునీల్
- ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామన్న పోలీసు అధికారులు



భద్రాచలం: తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోలకు, గ్రేహౌండ్స్ బలగాలకు మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో తీవ్రంగా గాయ పడిన గ్రౌహౌండ్స్ కానిస్టేబుల్ సునీల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. శుక్రవారం తెల్లవారుజామున భద్రాద్రి జిల్లా చర్ల మండలం తొండపాల్ వద్ద కూబింగ్ నిర్వహి స్తున్న గ్రేహౌండ్స్ బలగాలకు మావోలు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది మావోయిస్టులు చనిపోయారు. మావోల ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌ను హుటాహుటిన హెలికాప్టర్లో భద్రాద్రికి తరలించారు. కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతను మరణించాడు. ఎదురుకాల్పుల్లో గాయపడిన మరో ముగ్గురు కానిస్టేబుళ్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఎన్‌కౌంటర్ బూటకం

- ఆరోపించిన విరసం నేత వరవరరావు
- పట్టుకొచ్చి కాల్చి చంపారని ఆరోపణ
- న్యాయ విచారణకు డిమాండ్

వివరాలు లోపలి పేజీల్లో

మృతుల్లో హరిభూషణ్ ఉన్నట్లు ప్రచారం

- ఇంకా వెలువడని అధికారిక ప్రకటన
- హరిభూషణ్ గురించి తెలియదు
- మృతులను గుర్తించలేదన్న ఎస్పీ అంబర్ కిశోర్ ఝా
- పోస్టుమార్టంను వీడియో రికార్డు చేయాలన్న హైకోర్టు




హరిభూషణ్‌దిగా భావిస్తున్న మృతదేహం హరి పాత ఫొటో (ఇన్‌సెట్లో)



హైదరాబాద్ / ఖమ్మం, సూర్య ప్రధాన ప్రతినిధి : నిషేధిత సీపీఐ -మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చత్తీష్‌గఢ్ రాష్ట్ర శివారులోని చర్ల ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరి భూషణ్ మృతిచెందినట్లు సమాచారం. మరో కీలక నేత బడే చొక్కారావు కూడా నేలకొరిగారు. పోలీసులు సైతం వీరి మరణాలను ధృవీకరించారు. కీలక నేతలు, ఆరుగురు మహిళలు సహా మొత్తం 10 మంది ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన మహిళల్లో హరి భూషణ్ సహచరి సమ్మక్క కూడా ఉన్నారు. ఎదురు కాల్పుల్లో పోలీస్ కమాండో సుశీల్ చనిపో యారు. ఇదే ఘటనలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆజాద్‌కు గాయపడినట్లు సమాచారం. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా హరిభూషణ్ నియమితులయ్యారు. అప్పటి నుంచి ఆయన ఉత్తర తెలంగాణాలోని కేకేడబ్ల్యూ (ఖమ్మం, కరీంనగర్, వరంగల్) డివిజన్‌లో కార్యకలాపాలను పెంచడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేసినట్లు నిఘా వర్గాలకు సమాచారం ఉంది. అగ్రనేతగా ఎప్పటి నుంచో హిట్ లిస్టులో ఉన్న హరిభూషణ్ కోసం పలుమార్లు ప్రత్యేక ఆపరేషన్లు కూడా జరిగాయి. హరిభూషణ్‌పై దాదాపు 50 కేసులున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఆయనపై రూ.30 లక్షల క్యాష్ రివార్డు కూడా ఉంది. సరిగ్గా రెండేళ్ల కిందట (2016, మార్చి 2న) ఇదే భద్రాద్రి జిల్లా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సౌత్ సెంట్రల్ జోన్ కార్యదర్శి లచ్చన్న సహా ఏడుగురు దళ సభ్యులు చనిపోయారు. ఆ ఎన్‌కౌంటర్‌లో హరిభూషణ్ కూడా మృతి చెందాడ్ని ఛత్తీస్‌గఢ్ పోలీసు వర్గాలు ప్రకటించాయి. కానీ తెలంగాణ పోలీసులు మాత్రం ఆ ప్రకటనను కొట్టిపారేశారు. అదే సమయంలో హరిభూషణ్ దొరికిపోయినట్లు, కీలక నేత కావడంతో ఆయనను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఏళ్ల తరబడి ప్రయత్నించిన పోలీసులు ఎట్టకేలకు చర్ల ఎన్‌కౌంటర్‌లో హరిభూషణ్‌ను హతం చేసినట్లు ప్రకటించారు. కాగా, చర్ల ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు సానుభూతిపరులు కొందరు హైకోర్టును ఆశ్రయించారు. నాయకులను పోలీసులు ముందే పట్టుకుని, చిత్రహింసలకు గురిచేసి చంపేశారని, ఈ విషయంలో

మిగతా 6లో



తెలంగాణకు 24, ఏపీకి 9 టిఎంసీలు

కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణాకు కొంత ఊరట కలిగింది. కృష్ణానదిలో నీటి వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య నెల కొన్న తగువుకు కృష్ణాబోర్డు పరిష్కరించింది. కృష్ణాలో ప్రస్తుతం ఉన్న 33 టి.ఎం.సి.ల నీటి లభ్యత ఆధారంగా తెలంగాణ కు 24 టి.ఎం.సిలు, ఏ.పి.కి 9 టి.ఎం.సి.లు కేటాయింపులు చేస్తూ కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయించింది. నాగార్జున సాగర్ దగ్గ ర కృష్ణా జలాల వివాదం నేపథ్యంలో శుక్రవారం నాడిక్కడ జలసౌధలో కమిటీ సమావేశమైంది.ఇప్పటికే తన వాటాకు మించి అదనంగా కృష్ణా జలాలను వాడుకున్న ఏ.పి. నాగార్జున సాగర్ కనీస నీటి మట్టం కన్నా దిగువ నుంచి

మిగతా 6లో

ప్రజలకు న్యాయం చేస్తా

- జనంతో మమేకమవుతూ పాదయాత్రను కొనసాగిస్తున్న వైసిపీ అధినేత వైఎస్ జగన్
- వైసిపీ ప్రభుత్వం వస్తుందని భరోసా
- తాను న్యాయం చేస్తానని ప్రజలకు హామీ
- ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్న యాత్ర
- పాదయాత్రకు ప్రజల నుంచి అద్భుత స్పందన
- నూతనోత్సాహంతో వైసిపీ శ్రేణులు
- గడిపత్రిపాలెంలో బస చేసిన వైఎస్ జగన్



(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారి బాధలు వింటూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రను ముందుకు సాగిస్తున్నారు. వందరోజులు దాటి పాదయాత్ర నూటొక్క రోజుకు చేరుకొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ఆలయాలలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తున్నారు. తమ నాయకుడి పాదయాత్ర వంద రోజులు పూర్తి కావడంతో వైసీపీ శ్రేణులు సేవా కార్య క్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. అదే సందర్భంలో వై.ఎస్. జగన్ చేస్తున్న ఆ పార్టీ నేతల్లో, శ్రేణుల్లో ఎనలేని ధీమా పెరుగుతోంది. జనంతో మమేకం అవుతూ, వారి సమస్యలు తెలుసుకొంటూ, నేనున్నానని భరసా ఇస్తూ, తాను అధికారంలోకి వస్తే ఏం చేస్తానోనన్న దానిపై ప్రతి బహిరంగసభలో స్పష్టతనిస్తూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముందుకు సాగడం ఆ పార్టీ నేతల్లో నూతనోత్సాహం నింపుతోంది. శుక్రవారం ఉదయం వైఎస్ జగన్ నైట్ క్యాంపు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. చీమకుర్తి నుంచి మంచికలపాడు చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరించారు. అక్కడి నుంచి బండ్లముడి చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం తొర్రగుడిపాడు క్రాస్ మీదుగా బండ్లముడి కాలనీకి చేరుకొని భోజన విరామం తీసుకున్నారు. మధ్యాహ్నం 3.00 గంటలకు వైఎస్ జగన్ తిరిగి పాదయాత్ర ప్రారంభించారు. అక్కడి నుంచి పలమల్లి మీదుగా గడిప్రతివారి పాలెంకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. సాయంత్రం 5.00 గంటలకు పాదయాత్రను ముగించి రాత్రికి అక్కడే బస చేశారు. కడపజిల్లా ఇడుపులపాయలో ప్రారంభమైన ప్రజా సంకల్ప యాత్ర ఆ జిల్లా నుంచి కర్నూలు

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

హోదా ఇవ్వాల్సిందే

మాట్లాడుకుందాం



- చంద్రబాబుకు అమిత్ షా ఫోన్
- విభజన సమస్యలపై చర్చిద్దామన్న బీజేపీ అధ్యక్షుడు
- తొందరపడవద్దని హితవు
- 5న కేంద్ర మంత్రులతో చర్చించనున్న సుజనా చౌదరి

వివరాలు 6లో



- హోదా లేదంటేనే ప్యాకేజీకి అంగీకారం
- కేంద్ర ప్రభుత్వంపై పోరాడతామని మరోసారి స్పష్టం చేసిన చంద్రబాబు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : వేరే రాష్ట్రాలకు హోదా కొనసాగిస్తే మాకూ అదే పేరుతో ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తలసరి ఆదాయంలో రూ.35వేలు పొరుగు రాష్ట్రాలకన్నా వెనుకబడి ఉన్నామన్నారు. అఖిల భారత తలసరి ఆదాయంతో పోల్చడం కరెక్ట్ కాదన్నారు. హోదా తప్ప మిగిలిన 18అంశాలను వైఎస్సార్ కాంగ్రెస్ వదిలేస్తోందన్నారు. హోదా

మిగతా 6లో

అంతా ఇంతే!



ఈసారి టిడిపి - బిజెపీ విడాకులేనేమో!




టీడీపీ పొత్తు టీఆర్ఎస్‌తోనా?

- చంద్రబాబు వ్యాఖ్యలతో టీటీడీపీలో చర్చోపచర్చలు
- కాంగ్రెస్‌తోనూ పొత్తుకు అవకాశాలు ఉన్నాయంటున్న టిటిపి శ్రేణులు
- బీజేపీ మాత్రం వద్దే వద్దంటున్న తెలుగు తమ్ముళ్లు
- టీఆర్ఎస్, కాంగ్రెస్‌లలో దేనివైపు మొగ్గుతారోనని మల్లగుల్లాలు
- అధినేత అంతరంగం ఏమిటో?

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలుగురాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలలో హాట్ టాపిగ్గా తెలుగుదేశం పార్టీ ఏ పార్టీతో పొత్తు పొడుస్తుందన్న చర్చ కొనసాగుతున్నది. తెలంగాణలో పార్టీ బతకాలంటే ఏదో ఓ పార్టీతో పొత్తులు తప్పనిసరి. ఏ పార్టీతో అన్నది సమయం వచ్చినప్పుడు నిర్ణయిస్తాం అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు ముఖ్యంగా తెలంగాణలోని ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. గత ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్న బీజేపీనే తమను వద్దంటోందని స్వయంగా చంద్రబాబే చెప్పిన నేపథ్యంలో ఏ పార్టీతో పొత్తు ఉంటుందనేది రాజకీయ వర్గాల్లో సైతం ఆసక్తి కలిగిస్తోంది.

పొత్తుపై పార్టీ నేతల్లో ఆసక్తి

అధికార టీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌లలో ఏ పార్టీతో టీడీపీకి పొత్తు ఉంటుందనేది కేడర్‌లోనూ ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌తో పొత్తు కుదిరే అవకాశాలపై టీడీపీలో పెద్దగా సానుకూలత కనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ స్థాపించిందే కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా అని, నేడు ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంటే పార్టీ మరింత దిగజారి



నట్లైవుతుందని నేతలు అంటున్నారు. శనివారంనాడు పార్టీ సీనియర్‌నేత మోత్కుపల్లి నర్సింహులు టీఆర్ఎస్‌తోనే పొత్తు ఉంటుందని వ్యాఖ్యలు చేయడంతో పొత్తుపై మరింత బలపడినట్లైంది. టీఆర్ఎస్‌అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుల మధ్య రాజకీయంగా ఎలాంటి విభేదాలు లేవని, అయితే రాష్ట్రాభివృద్ధికోసమే అప్పుడప్పుడు ఒకరిపై ఒకరు వ్యాఖ్యలు చేసుకుంటున్నారంటూ టీడీపీ నేతలు అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌తో కలసి వెళ్లక తప్పదనే అభిప్రాయం టీటీడీపీలోని కొందరు నేతల్లో వ్యక్తమవుతోంది. టీఆర్ ఎస్‌కు, తమకు కొన్ని సానుకూలతలున్నాయని, ప్రస్తుతం టీఆర్ఎస్‌లో ఉన్న మెజారిటీ నేతలు తమ పార్టీ నుంచి వెళ్లినవారే కావడంతోపాటు సామాజిక వర్గాల కోణంలోనూ ఆ పార్టీ నేతలతో ఇమిడిపోగలమని

మిగతా 6లో



ఏపీ వ్యవహారం జాతీయ సమస్యగా మారింది : రామ్మోహన్ నాయుడు

అమరావతి,సూర్యబ్యూరో: ఏపీ వ్యవహారం జాతీయ సమస్యగా మారిందని, నిర్ణయాలుతీవ్రంగాఉంటాయనికేంద్రం తెలుసుకోవాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో జరిగిన సమావేశంలో చూస్తామన్నారే తప్ప ఏదీ స్పష్టంగా చెప్పలేదన్నారు. 2018 బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై పార్లమెంట్ లోపల, బయట నిరసన తెలిపాం. మా నిరసనల ద్వారా కేంద్రం స్పందించి ఏపీ హక్కులపై నిర్ణయాలు తీసుకుంటుందని మేము భావించాం. లోక్‌సభ, రాజ్యసభలో చెప్పిన మాటలనే మళ్లీ, మళ్లీ చెప్పారే తప్పా కొత్తగా ఏపీ హక్కులపై ఇప్పటి వరకు స్పష్టమైన సమాధానం రాలేదు. మార్చి 5 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రంపై మరింత ఒత్తిడి తెస్తాం అని రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. రైల్వే జోన్‌తో పాటు పలు డిమాండ్లను పరిష్కరించాలని, అమిత్ షాను టీడీపీ ప్రతినిధులు కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై దేశంలోని అన్ని పార్టీలకు లేఖలు రాస్తామని అలాగే నాలుగేళ్ల మిత్రపక్షంగా ఉన్న తాము ఎందుకు ఇలా ఆందోళన చేస్తున్నామో లేఖల ద్వారా వివరిస్తామని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఏపీకి సాయం చేయకపోవడంపై పార్లమెంటులో ఆందోళన తెలిపామని, కానీ అరుణ్ జైట్లీ అప్పట్లో చెప్పిన మాటే మళ్లీ చెప్పారని రామ్మోహన్ నాయుడు అన్నారు. హక్కులను సాధించుకునే క్రమంలో అన్ని ప్రయత్నాలు చేస్తామని, ప్రత్యేకహోదాతో పాటు రైల్వే జోన్, పోలవరం, రాజధాని నిర్మాణం వంటి అన్ని అంశాలపై పోరాడతామని తెలిపారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళతామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గురించి పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరగాలని అన్నారు.



బాబు కోసమే బ్రతికా!

- ఉరితాడు వేసుకుని చంద్రబాబుకు సహకరించా
- టీడీపీ కష్టాల్లో ఉంది ఓటుకు కోట్లు వల్లే ఈ దుస్థితి
- టీఆర్ఎస్‌తోనే పొత్తు
- టీడీపీ నేత మోత్కుపల్లి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : తెలుగుదేశం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన రేవంత్‌రెడ్డిపై మాజీ, టీడీపీ నేత మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఓటుకు నోటు కేసుతో రేవంత్ తెలుగుదేశం పార్టీ పరువు తీశారన్నారు. రేవంత్‌రెడ్డిని ఆనాడే సస్పెండ్ చేసి ఉంటే తెలంగాణలో పార్టీ బతికేది అని మోత్కుపల్లి అన్నారు. టీఆర్ఎస్‌తో రేవంత్‌డ్డికి వైరం ఉండొచ్చు... కానీ నాకు లేదు అని మోత్కుపల్లి అన్నారు. అలాగే... ఎన్టీఆర్ చనిపోయే వరకు ఆయన దగ్గరే ఉన్నా... కీలక సమయాల్లో చంద్రబాబుకు అండగా ఉన్నానని ఆయన అన్నారు. పదవి ఇచ్చినా ఇవ్వకున్నా చంద్రబాబు తమ్ముడినేనని, చంద్రబాబు ద్వారా లబ్ధి పొందినవాళ్లే ఆయన నోట్లో మట్టికొట్టారని మోత్కుపల్లి అన్నారు. చివరకు ముఖ్యమంత్రి అభ్యర్థి అనుకున్న వ్యక్తి కూడా పార్టీని ముంచేసి పోయారని మోత్కుపల్లి అన్నారు.

బాబు కోసమే బతికాను : చంద్రబాబు కోసమే బతికాను.. నాకెవరు ఉన్నారని టీడీపీ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. తాను లేకుండానే చంద్రబాబు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం బాధ కలిగించిందన్నారు. రెండు రోజుల పాటు తెలంగాణ నేతలు, కార్యకర్తలతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సమావేశానికి మోత్కుపల్లికి ఆహ్వానం అందలేదు. చంద్రబాబు కోసం ఒకానొక దశలో జీవితాన్ని బలి చేసేందుకు సిద్ధపడ్డాను. అవసరమైతే చావడానికి సిద్ధపడి చంద్రబాబు పక్కన నిలబడ్డాను అని ఆయన పేర్కొన్నారు. ఎంత మంది పార్టీ మారినా తాను అలాగే ఉన్నానని గుర్తు చేశారు. పార్టీ తనకు ఏం ఇచ్చినా.. ఇవ్వకపోయినా తాను చంద్రబాబు తమ్ముడినేనని స్పష్టం చేశారు. ఆయనను వెన్నంటి ఉంటానని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ దగ్గర ఎలా పని చేశానో.. చంద్రబాబు దగ్గర కూడా అలానే ఉన్నానని తెలిపారు. మీ దగ్గర తాను ఎప్పుడైనా ఐదు నిమిషాలు టైం వేస్ట్ చేశానా? అని బాబును ఉద్దేశించి మోత్కుపల్లి వ్యాఖ్యానించారు.

టీడీపీ విలీన వ్యాఖ్యలపై మోత్కుపల్లి క్షమాపణ : తెలుగుదేశం పార్టీ విలీన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఆపార్టీ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు క్షమాపణ చెప్పారు. మోత్కుపల్లి గతంలో తెలంగాణలో టీడీపీని టీఆర్ఎస్‌లో విలీనం చేయండి.. అంటూ వ్యాఖ్యానించిన సంగతి తెలిసింది. ఈ వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారాన్నే లేపాయి. కాగా... టీడీపీ విలీన వ్యాఖ్యలపై కార్యకర్తలకు నేను క్షమాపణ చెబుతున్నానని మోత్కుపల్లి అన్నారు. కీలక సమయాల్లో చంద్రబాబుకు అండగా ఉన్నానని, నన్ను చంపాలని కొందరు రెక్కీ చేసినా చంద్రబాబును వీడలేదనన్నారు. అలాగే ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని జైల్లో పెడితే అడిగే దిక్కు లేదన్నారు. సమున్నత ఆశయాలతో నాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు భ్రష్టుపట్టిపోయిందని టీటీడీపీ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ప్రస్తుతం టీడీపీ పీకల్లోతు కష్టాల్లో ఉందని, నాయకత్వలోపంతో కొట్టుమిట్టాడుతున్నదని, ఓటుకు కోట్లు కేసు వల్లే ఈ దుస్థితి దాపురించిందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన.. గత ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధించినా, తర్వాతి కాలంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరిగా పార్టీని వీడినా అడిగే దిక్కులేకుండాపోయిందని, పరిస్థితి మారాలంటే చంద్రబాబు నాయుడే స్వయంగా తెలంగానలో తిరగాలని సూచించారు.

ఓటుకు కోట్లు కేసే కారణం : గడ్డు పరిస్థితుల్లోనూ టీడీపీ గత ఎన్నికల్లో 24 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుంది. అయితే, ఓటుకు కోట్లు కేసు తర్వాత అంతా తలకిందులైంది. డబ్బు సంచులతో పట్టుపడ్డ రేవంత్ రెడ్డిని ఆనాడే పార్టీ నుంచి బహిష్కరించేదుంటే పార్టీ బతికుండేది. అలా జరగకపోవడం వల్ల ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్కొక్కరుగా పార్టీ నుంచి జారుకున్నారు. పార్టీనే నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు దిక్కులేకుండా పోయింది. స్వయంగా చంద్రబాబు తిరిగితేగానీ తెలంగాణలో మేం బాగుపడం అని మోత్కుపల్లి అన్నారు.

టీఆర్ఎస్‌తోనే పొత్తు : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకోవాల్సి వస్తే అది టీఆర్ఎస్‌తోనేనని ఆ పార్టీ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే కార్యకర్తలకు మనోధైర్యం వస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదం పొందిన నేతలంతా నేడు టీఆర్ఎస్‌లో ఉన్నారని.. ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంటే ఎన్టీఆర్‌కు సరైన గౌరవం దక్కుతుందన్నారు.

స్పైసెస్ బోర్డు ఆఫీసులో ప్రత్యేక సెల్ ఏర్పాటు

లేఖ ద్వారా తెలిపిన కేంద్ర మంత్రి సురేశ్‌ప్రభు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలోని రైతుల శ్రేయస్సు కొరకు ప్రత్యేకంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాల్ని కొద్ది కాలం క్రితం ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రాసిన లేఖకు కేంద్ర మంత్రి సురేష్ ప్రభు స్పందించారు. స్పైసెస్ బోర్డు కార్యాలయంలో తెలంగాణ కొరకు ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి సురేష్ ప్రభు హామీ ఇచ్చారు. పసుపు పంట మార్కెటింగ్, రీసెర్చ్ ద్వారా పంట అభివృద్ధి చేయాల్సిన భాధ్యత కేంద్ర, రాష్ట్రాల వ్యవసాయ శాఖల పైన ఉంటుందని తనలేఖలో తెలిపిన కేంద్ర మంత్రి, స్పైసెస్ బోర్డు ద్వారా పసుపుతోపాటు ఇతర స్పైసెస్ ఎగుమతులు, నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుందన్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ కోసం ప్రత్యేక సెల్ ను సైసెస్ బోర్డులో ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకువస్తే 'ట్రేడ్ ఇంఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్పోర్ట్ స్కీం పథకం కింద పసుపు కొరకు ప్రత్యేకంగా ఒక స్పైసెస్ పార్క్ కూడా నెలకొల్పుతామని మంత్రి కేటీఆర్‌కు కేంద్ర మంత్రి సురేష్‌ప్రభు రాసిన లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే హోదా ఇస్తామనడం హాస్యాస్పదం : ఎంపీ హరిబాబు



విజయవాడ,సూర్యబ్యూరో: కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే హోదా ఇస్తామనడం హాస్యాస్పదమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు హరిబాబు విమర్శించారు. శుక్రవారం విజయవాడలో జరుగుతున్న ఏపీ బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు హోదాను చట్టంలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. తమ పార్టీ ప్రత్యేక హోదా ప్రకటించకున్నా ప్రత్యేక నిధులు ఇచ్చామని ఆయన అన్నారు. హోదా ఉన్న మూడు రాష్ట్రాలకు కాలం ముగిసినా కేంద్రం హోదా పొడిగించిందని నిరూపిస్తే ఏపీకి ప్రత్యేక హోదా కోసం తాము డిమాండ్ చేస్తామని ఎంపీ హరిబాబు స్పష్టం చేశారు.

తిట్ల దండకంలో కేటీఆర్ పీహెచ్‌డీ: వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తిట్ల దండకంలో మంత్రి కేటీఆర్ పీహెచ్‌డీ చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతా రావు ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్ఎస్, బీజేపీ మధ్య ఫ్రెండ్లీ ఫైట్ నడుస్తుందని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ విషయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్..సీఎం కేసీఆర్‌ను ఎందుకు నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఆయన తనయుడు కేటీఆర్‌ల మాటలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, అహంకార పూరతి వ్యాఖ్యలు సరికాదన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే అమరుల కుటుంబాల నుంచి ఒకరిని రాజ్యసభకు పంపాలని వీహెచ్ డిమాండ్ చేశారు.

ఎకో టూరిజానికి ప్రభుత్వ ప్రోత్సాహం

- అందుబాటులోకి రానున్న ప్రత్యేక ప్యాకేజీలు
- అడవిలో బస చేసేలా హట్స్ నిర్మాణం
- ఏటూరు నాగారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రం
- ప్రకృతి అందాలను వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: చిక్కటి అడవి, అందమైన ప్రకృతి, గలగలా పారే సెలయేర్లు.. ఇవీ తెలంగాణ అడవుల్లో అందాలు. ఈ ప్రకృతి అందాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ప్రభుత్వం ఎకో టూరిజాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. తెలంగాణ అడవులకు తలమానికం అయిన భూపాలపల్లిలో ఎకో టూరిజం టూరిజం ప్రత్యేక ప్యాకేజీలను అటవీ శాఖ అందుబాటులోకి తెచ్చింది. ఏటూరు నాగారం వణ్యప్రాణి సంరక్షణ కేంద్రం, లక్నవరం సరస్సు, బొగత వాటర్ ఫాల్స్, సమ్మక్క సాలక్క జాతర ప్రాంతం, కాలేశ్వరం గుడి, ప్రతాపగిరి కోట లాంటి ప్రాంతాలను పర్యాటక ప్రేమికులకు చూపేందుకు వీలుగా మూడు ప్రత్యేక ప్రాకేజీలు అందుబాటులోకి వచ్చాయి. పర్యాటకులు ఒకట రెండు రోజుల అడవిలోనే గడిపేందుకు వీలుగా తాడ్వాయి హట్స్ కూడా కొత్త రూపు సంతరించుకున్నాయి. ఇక అడవిలోనే గడిపేందుకు వీలుగా టెంట్లలో కూడా రాత్రిపూట బస సౌకర్యాన్ని కూడా అటవీ శాఖ కల్పిస్తోంది. అడవిలో సైక్లింగ్, ట్రెక్కింగ్, పర్యావరణంపై అవగాహన కల్పించే సెంటర్ సందర్శన, ఆదిమ మానవుల గుహలు, బ్లాక్ బెర్రీ ద్వీపం, కొండేటి వ్యూ పాయింట్ లాంటి ప్రాంతాలకు ఒక రోజు బస, భోజన సౌకర్యం, గైడ్ తో కలిపి ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల చొప్పున ఒక ప్యాకేజీ, అలాగే లక్నవరం ఫెస్టివల్ లో భాగంగా మరో ప్యాకేజీ కూడా అందుబాటులోకి రానుంది. దీనిలో భాగంగా రాత్రిపూట టెంట్లలో బస, క్యాంప్ ఫైర్, బోటింగ్, ద్వీపం సందర్శన, అడవిలో ట్రెక్కింగ్, ఎడ్ల బండిపై విహారం, లేక్ వ్యూ సఫారి ఈ రెండో ప్యాకేజీలో భాగంగా ఉంటాయి. దీనికి కూడా ఒక్కొక్కరికి ఒక రోజుకు రెండు వేల చొప్పున ఫీజుగా అటవీ శాఖ నిర్ణయించింది. ఇక మూడవ ప్యాకేజీలో పాండవుల గుట్ట సందర్శన ఉంటుంది. అక్కడ రాక్ క్లైంబింగ్, రాప్లింగ్, ట్రెక్కింగ్, బౌల్డరింగ్ లాంటి సహస క్రీడలను ఇష్టపడే వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లను అటవీ అధికారులు చేశారు. నిపుణులైన పర్యవేక్షకుల సహకారంతో ఇక్కడ సాహస క్రీడలను ఆస్వాదించవచ్చు. ప్రతీ వారం శని, ఆది వారాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు మధ్యలో భోజనంతో సహా ఒక్కొక్కరికి ఐదు వందల రూపాయలను రుసుముగా నిర్ణయించారు. భూపాల పల్లి అటవీ ప్రాంతం అందాలను ప్రతీ ఒక్కరు ఆస్వాదించేందుకు వీలుగా, పెద్దలకు, పిల్లలకు, సాహస క్రీడలను ఇష్టపడేవారికి ప్రత్యేకంగా ప్యాకేజీలు రూపొందించామని, హైదరాబాద్ నుంచి వచ్చే విద్యార్థులు, ప్రొఫెషనల్స్ కోసం కూడా ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తామని భూపాలపల్లి డీ.ఎఫ్.ఓ రవి కిరణ్ వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా అడవుల్లో ఉన్న కొత్త వ్యూ పాయింట్లు, జల పాతాలు, ఇతర అటవీ అందాలను గుర్తిస్తున్నామని, పర్యావరణహిత పర్యాటకానికి అనువుగా ఉన్న ప్రాంతాలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పీసీసీఎఫ్ పీ.కే.ఝా వెల్లడించారు.

నిరుద్యోగ సమస్యపై యువత పోరాడుతుంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో నిరుద్యోగ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపకపోతే ఆ యువత చేపట్టే పోరాటాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండాలని తెలంగాణ రాజకీయ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యపై యువతలో ఆవేదన ఉందన్నారు. జేఏసీ చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమంలో విద్యార్థులు, యువకులు పాల్గొని రెండు లక్షల 20 వేల ఉత్తరాలను ప్రభుత్వానికి రాసినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచే దాదాపు ఇరవై వేల ఉత్తరాలను ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను ప్రకటించి, వాటిని భర్తీ చేసేందుకు ప్రణాళికను ప్రకటించాలని కోదండరామ్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు భృతి ఇవ్వడంతో పాటు, పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమం తీవ్రస్థాయిలో ఉంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆయన నిరుద్యోగ సమస్య పరిష్కారం కోరుతూ పోస్టుకార్డును ప్రభుత్వ చిరునామాతో సోమాజిగూడలోని పోస్ట్ బాక్స్ లో వేశారు.

ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఏమీ ఇవ్వలేదు

- అవసరమైతే కోర్టుకెళతాం
- ఎంపీ గల్లా జయదేవ్



అమరావతి,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఏమీ ఇవ్వలేదు తాము ఇక ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తున్నామని టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అనంతరం గల్లా జయదేవ్ మీడియాతో మాట్లాడుతూ అవసరమైతే విభజన హామీలపై కోర్టుకు కూడా వెళతామని అన్నారు. ఫైనాన్స్ బిల్లులో సవరణలు చూశాక తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు.సమస్యకు పరిష్కారం వచ్చేవరకూ పోరాటం కొనసాగిస్తామని గల్లా జయదేవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదో బడ్జెట్‌లోనూ ఏపీకి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంపై తాము ఇప్పటికే పార్లమెంటులో అడిగామని అన్నారు. మళ్లీ సద్దిచెప్పాలని చూస్తే ఊరుకోబోమని అన్నారు. మిత్రపక్ష ధర్మం పాటిస్తూనే ముందుకు వెళతామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు కూడా హోదా ఉండదని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ప్రత్యేక హోదాలో ఉండే ప్రయోజనాలను కల్పిస్తోందని అన్నారు. హోదా కింద ఇతర రాష్ట్రాలకు ఇస్తోన్న వాటిని ఏపీకి కూడా ఇవ్వాలని తాము కోరుతున్నట్లు గల్లా జయదేవ్ తెలిపారు. ఇకపై ఎవరికీ ప్రత్యేకహోదా ఉండదని చెప్పిన కేంద్రం, కొన్ని రాష్ట్రాలకు మరోరకంగా సాయం చేస్తున్నారని ఎంపీ గల్లా జయదేవ్ ఆరోపించారు. ఏపీకి జరిగిన అన్యాయంపై జాతీయస్థాయిలో మద్దతు కూడగడతామన్నారు. తమ వ్యూహాలు తమకున్నాయని, ఎప్పుడు ఏం చేస్తామనేది ఇప్పుడే చెప్పలేమని జయదేవ్ అన్నారు.

కేంద్ర మంత్రితో బీజేపీ రాష్ట్ర నేతల కీలక సమావేశం

- తెలంగాణలో పార్టీ బలోపేతంపై చర్చ
- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి నిర్మలా సీతారామన్ సూచన
- రాష్టానికి అందిస్తున్న సాయంపై కూడా ప్రజలకు వివరించాలని నిర్దేశం
- స్వర్గీయ వి.రామారావు ఇంట్లో సమావేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో రాష్ట్ర బీజేపీ నేతలు కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై నిర్మలా సీతారామన్‌తో బీజేపీ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో పాటు ఇతర కీలక నేతలు శుక్రవారం నగరంలోని సర్గీయ వి.రామారావు ఇంట్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలు చర్చించారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీ పట్ల సీఎం కేసీఆర్ ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలు, వాడిన పదజాలాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి..ప్రధాని పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడంపై పలువురు నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, రాష్ట్రంలో పార్టీని ఏ విధంగా పటిష్టం చేయాలన్న దానిపై ఈ సమావేశం చర్చించింది. వ్యవసాయం లాభసాటిగా చేయడానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు చేరవేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. కేంద్రం రాష్టానికి ఇస్తున్న నిధులు, వివిధ అభివృద్ధి పథకాలల్లో తోడ్పాటు..అంశాలపై కేంద్ర మంత్రులు శాఖ వారీగా..సమీక్షలు నిర్వహించేలా చూస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతారామన్ రాష్ట్ర నాయకులకు హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతుందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకుచేరవేయడంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. కేంద్రమంత్రులు తరచుగా తెలంగాణలో పర్యటించి సమీక్షలు, సమావేశాలు నిర్వహించేలా చూస్తామని మంత్రి రాష్ట్ర నేతలకు భరోసా కల్పించారు. ప్రధాని పట్ల కేసీఆర్ అనుచిత వ్యాఖ్యల్ని ముఖ్యమంత్రి వెంటనే ఉపసంహరించుకోవాలని, ఒకవేళ పొరపాటున అలాంటి వ్యాఖ్యలు చేసినట్లయితే దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని పార్టీ సమావేశంలో నిర్ణయించారు. మోదీ ప్రభుత్వ పథకాలు, వివిధ ప్రజా సంక్షేమ పథకాల పట్ల పార్టీ కార్యకర్తలకు విశదీకరించడానికి, వచ్చే పార్లమెంటు సమావేశాల అనంతరం మళ్లీ తెలంగాణకు వస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు సమాచారం.

చంద్రబాబు నిలకడలేని మనిషి : బుగ్గన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలకడలేని మనిషి అని వైసీపీ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేందర్నాథ్ రెడ్డి విమర్శించారు. ఆయన శుక్రవారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ తన స్వార్థం కోసం ప్రతిరోజు మాట మార్చడం చంద్రబాబు నైజం అని ఎద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వం అన్నందుకే సాయం అడిగామని చెప్పడం సిగ్గుచేటు అని బుగ్గన వ్యాఖ్యానించారు. తనది 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబుకు ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేదా అని సూటిగా ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసు, పోలవరం ప్రాజెక్ట్ కమిషన్లు, పట్టిసీమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే హోదాను తాకట్టు పెట్టారని బుగ్గన ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా కోసం రాజీలేని పోరాంట చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని, రాజకీయాలకు అతీతంగా ఉద్యమిద్దామని ఆయన సూచించారు. ప్రత్యేక హోదా వద్దని తాము ఎక్కడా,ఎప్పుడూ అనలేదని, హోదాకు అడ్డంకులు ఉన్నాయని అన్నందువల్లే ప్రత్యేక సాయానికి అంగీకరించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ పార్లమెంటరీ సమావేశంలో వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.


ప్రజాసంకల్పయాత్ర 102వ రోజు షెడ్యూల్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 102వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. ఈమేరకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పాదయాత్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు. శనివారం ఉదయం చీమకుర్తి మండలం గడపత్రివారిపాలెం శివారు నుంచి వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి దర్శి మండలంలోకి ప్రవేశిస్తారు. శివరాంపురం చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. ఉదయం 10 గంటలకు విరామం తీసుకుంటారు. అనంతరం 2.45 గంటలకు వైఎస్ జగన్ తిరిగి పాదయాత్ర ప్రారంభిస్తారు. కొర్రపాటి వారి పాలెం క్రాస్ మీదుగా తాళ్లూరు చేరుకొని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆతరువాత సాయంత్రం 5.30 గంటలకు పాదయాత్రను ముగించి రాత్రికి అక్కడే బస చేస్తారు.

విజయవాడలో కాంగ్రెస్ నేతల ఆందోళన

- రహదార్ల దిగ్బంధానికి యత్నం
- ఎన్.రఘువీరారెడ్డి అరెస్ట్
- అరెస్టులు పోరాటాన్ని ఆపలేవు-ఏపీ పీసీసీ చీఫ్




(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : ఏపీ విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ రహదారుల దిగ్బందానికి దిగింది. శుక్రవారం విజయవాడలో స్క్రూ బ్రిడ్జి జాతీయ రహదారిపై కాంగ్రెస్ నేతలు బైఠాయించారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రత్యేక హోదా కోరుతూ విజయవాడ జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నాలో ఎన్.రఘువీరారెడ్డి పాల్గొన్నారు. పోలీసులు ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని పేర్కొన్నారు. చంద్రబాబు తన కేసుల కోసమే కేంద్రానికి ప్రత్యేక హోదా తాకట్టు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబుకు సిగ్గుంటే ముందు తన కేంద్ర మంత్రులు, ఎంపీలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఏపీ హక్కులపై ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తాడో పేడో తేల్చుకుంటామని, 5 నుంచి 9 వరకు పార్లమెంట్ వెలుపల, లోపల పోరాటం చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీని వాయిదా వేసి, ఢిల్లీలో పోరాడాలని రఘువీరా డిమాండ్ చేశారు. ఏపీ విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ రహదారుల దిగ్బందానికి పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం విజయవాడలో స్క్రూ బ్రిడ్జి జాతీయ రహదారిపై కాంగ్రెస్ నేతలు బైఠాయించారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రత్యేక హోదా ఏపీ హక్కని, హోదా సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.

హైవేపై ఆగిన ట్రాఫిక్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కడప-తిరుపతి జాతీయ రహదారిని కాంగ్రెస్ నాయకులు దిగ్బంధించారు. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తీసుకెళ్లారు.

పెద్దమనిషి తరహాలో ప్యాకేజీకి ఒప్పుకున్నారు



అమరావతి,సూర్యబ్యూరో: ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పన్నిన ఉచ్చులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చిక్కుకున్నారని, దాన్నుంచి ఆయన బయట పడలేకపోతున్నారని తెలుగుదేశం ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం చంద్రబాబు పెద్దమనిషి తరహాలో హోదా బదులు ప్యాకేజీ ఇస్తానంటే ఒప్పుకున్నారని, అది కూడా ఇవ్వకుంటే చూస్తూ ఊరుకోబోయేది లేదని అన్నారు. టీడీపీ ఎంపీలు రాజీనామాలు చేసినా కేంద్రం దిగి వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేసిన ఆయన, అమిత్ షాతో ఎంపీలు చర్చలు జరిపినా ఏమీ సాధించలేమని అన్నారు. ఇక ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనన్నదే తమ ప్రధాన డిమాండని తేల్చి చెప్పారు. ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తలచుకుంటే ఏ పనైనా జరుగుతుందని అభిప్రాయపడ్డ రాష్ట్రానికి రావాల్సిన హామీల అమలుకు పోరాటం చేస్తామని తెలిపారు.



శ్రీవారి సేవా టికెట్లు 56,424 విడుదల

- తిరుమలకు ఎవరు వెళ్లినా మూడు గంటల్లోనే దర్శనం
- జూన్ నెల కోటా విడుదల
- టీటీడీ ఈఓ అనిల్ సింఘాల్

తిరుమల,సూర్యబ్యూరో: జూన్ నెల తిరుమల శ్రీవేంకటేశ్వరుని ఆర్జిత సేవా టికెట్ల కోటా శుక్రవారం 10 గంటలకు విడుదలైంది. మొత్తం 56,424 టికెట్లను ఆన్ లైన్లో డ్రా, రెగ్యులర్ బుకింగ్ విధానంలో అందుబాటులోకి తెచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ అనిల్ సింఘాల్ వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ సుప్రభాతం, అర్చన, తోమాల సేవ, నిజపాదదర్శనం కోరుకునే వారు నేటి నుంచి నాలుగు రోజుల్లోగా టీటీడీ వెబ్ సైట్ లో పేర్లను నమోదు చేసుకోవాలని, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు డ్రా తీసి సేవా టికెట్లు పొందిన వారి వివరాలను ప్రకటిస్తామని ఆయన అన్నారు. నిత్యమూ జరిగే కల్యాణోత్సవం, విశేష పూజ, వసంతోత్సవం, సహస్ర దీపాలంకార సేవ తదితరాలకు ఆన్ లైన్ విధానంలో ఎప్పటి మాదిరిగానే టికెట్లను విడుదల చేశామని అన్నారు. శ్రీవారి ఆలయంలో భక్తులు ధ్వజస్తంభాన్ని కూడా దర్శనం చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నామని సింఘాల్ వెల్లడించారు. శ్రీవారి సర్వదర్శనం భక్తులకు మూడు గంటల్లోనే ఇకపై దర్శనం చేయించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ఇందుకోసం తిరుమల, తిరుపతిలోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో 120 టైమ్ స్లాట్ కేటాయింపు కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని, నెలాఖరులోగా ఈ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలులోకి తెస్తామని తెలిపారు.రెండు నెలల క్రితం టైమ్ స్లాట్ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి విజయం సాధించామని గుర్తు చేసిన ఆయన, ఈ విధానంలో భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన అవసరం రాదని పేర్కొన్నారు. ఒంటిమిట్ట ఆలయంలో ఈ నెల 24 నుంచి ఏప్రిల్ 3 వరకూ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. కన్యాకుమారి, కురుక్షేత్రంలో రూ. 59 కోట్ల అంచనా వ్యయంతో శ్రీవారి ఆలయాల నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయని వెల్లడించారు.

ఏపీలో కూటములు రెండా మూడా?

- ఏపీ హోదా హక్కులపై వైసీపీ సొంత అజెండా
- హస్తం సైతం అదే బాటలో
- బీజేపీకి దూరమవుతున్న టీడీపీ
- ఇప్పటికే రంగంలోకి దిగిన పవన్
- పవన్ దోస్తీ వైసీపీతోనా లేక టీడీపీతోనా?
- వామపక్షాల ఉద్యమాలను బలపరుస్తున్న కాంగ్రెస్?
- బీజేపీతో వైసీపీ టీడీపీ దూరం?
- ఎవరు ఎవరితో కలుస్తారు కూటములు రెండా లేక మూడా?
- జనసేన రూటు తేలితే మూడో కూటమిపై మరింత స్పష్టత
- అనూహ్యంగా మారుతున్న రాజకీయ పరిణామాలు?
- వచ్చే సాధారణ ఎన్నికల్లో కలిసొచ్చేది ఎవరికి?



(ఏపీ–పొలిటికల్‌బ్యూరో): వచ్చే సాధారణ ఎన్నికల నాటికి ఏపీలో ప్రతిపక్షాలన్నీ ఏక దాటిపైకి వస్తాయా లేక పలు కూటములుగా పోటీచేస్తాయా...? ఒక వేళ ఏపీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న సైద్ధాంతిక విభేదాలా వల్ల రెండు లేక మూడు కూటములు ఏర్పాటయ్యే అవకాశముందా...? అంటే కాదని మాత్రం చెప్పలేమని, ఎన్నికలు సమీపించే కొద్ది దీనిపై ఓ స్పష్టత వస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన బిల్లులోని హామీల అమలు అంశాలు సెంటిమెంటుగా మారుతున్న తరుణంలో ఏపీలో వేడెక్కుతున్న రాజకీయా పరిణామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడే పలు కూటములకు సంకేతాలిస్తున్నాయి. బీజేపీతో టీడీపీ దూరమవుతుండటం, ప్రత్యేక హోదాపేరు సెంటిమెంటు కారణంగా వైసీపీ కూడా కమలంతో దూరంగా ఉండాల్సిన పరిస్థితులు ఉత్పన్నంకావడం, జనసేనాని ప్రత్యేకబాట పట్టడంతో ఆయన ఎవరితో కలుస్తారు అన్నది స్పష్టత లేకపోవడతో వచ్చే సాధారణ ఎన్నికల నాటికి ఏపీలో ఎన్ని కూటములు ఏర్పడుతాయోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలా కాకుండా ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్రవిభజన బిల్లు అమలు విషయంలో ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొన్నా చివరకు అన్నీ ఏకమై నడుస్తాయా అన్నది కూడా రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. ఏ పార్టీ అయినా ఉనికి కోసం పోరాడుతుందని అందులో భాగంగానే ప్రస్తుతమున్న ప్రతిపక్షాల మధ్య విమర్శలు నెలకొని ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మరోవైపు మొన్నటి వరకు ఏపీలో రెండే కూటములు అన్న దిశగా చర్చలు సాగినా జనసేన పార్టీ తెరపైకి రావడంతో ఈ కూటముల అంశం చర్చాంశనీయంగా మారింది. ఏపీకి ప్రత్యేక హోదా అంశం తెరపైకి రావడంతో బీజేపీతో టీడీపీ సైతం మానసికంగా దూరమవుతున్నట్లు ఇటీవల తెలుగుదేశం నేతల వ్యాఖ్యలతో స్పష్టమవుతోంది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఎదురు దాడిచేస్తూ టీడీపీకి తాము దూరమన్న సంకేతాలు పంపిస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్రవిభజన బిల్లులోని హామీలను కేంద్రంలోని బీజేపీ సర్కార్ అమలు చేయకపోవడంతో ఏపీలోని ప్రజానికంలో ఆగ్రహం కట్టలు తెంచుకొంటోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో కమలం పార్టీకి దూరమవ్వడమే మంచిదని టీడీపీలో అభిప్రాయం వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కమలం పార్టీతో ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ కూడా జతకట్టలేని పరిస్థితి. బీజేపీతో టీడీపీ దూరమైతే ఇప్పటికే రంగంలోకి దిగిన జనసేన పార్టీ ఎటు వెళ్తుంది అన్నది ఆసక్తిగా మారింది. టీడీపీతో జతకడుతుందా లేక వైసీపీతో ఆ పార్టీ జతకడుతుందా అన్నది జనసేన పార్టీపై ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇదిలావుంటే పొత్తు విషయంలో జనసేన, వైసీపీ నేతల మధ్య ఇప్పటికే చర్చలు సాగినట్లు సమాచారం. మెజార్టీ సీట్లు, పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎం అన్న షరత్తు వైసీపీ ముందు జనసేన పార్టీ ప్రతినిధులు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో పొత్తు అంశంపై వైసీపీ, జనసేన మధ్య పూర్తి అవగాహన ఇంకా కుదరలేదని సమాచారం. మరోవైపు బీజేపీతో దూరమవుతున్న టీడీపీతో జనసేన పార్టీ వెళ్లితే మాత్రం ఏపీలో రెండు కూటములు మాత్రమే మిగిలే అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. టీడీపీ, జనసేన కలసి రంగంలోకి దిగితే వైసీపీ నేతృత్వంలో అన్ని ప్రతిపక్షాలు ఏకమై రెండు కూటములు మాత్రమే బరిలో ఉండే అవకాశముంది. అలా కాకుండా జనసేన పార్టీ వైసీపీతో జతకట్టినా మిగితా ప్రతిపక్షాలన్నీ ఆ కూటమిలో చేరి అధికార టీడీపీని ఎదుర్కొనేందుకు ప్రతి పక్షాలన్నీ ఒక కూటమీగా ఏర్పడే అవకాశాలున్నాయి. బీజేపీ ఒంటరిగా వెళ్లినా ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న ప్రభావం తక్కువ కాబట్టి ప్రత్యేక కూటమిగా ఆ పార్టీని పేర్కొనలేని పరిస్థితి. ఇదిలావుంటే జనసేన పార్టీ ఆలోచన విధానం తమ పార్టీ ఆలోచన విధానానికి, సిద్ధాంతాలకు దగ్గరగా ఉందని, పవన్ కళ్యాణ్‌తో కలసి పనిచేస్తామని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ పదే పదే చెబుతూ వస్తున్నారు. సీపీఐ నాయకత్వం మాత్రం టీడీపీ, వైసీపీకి దూరంగా ఉండి జనసేనతో కలసి ప్రత్యేక కూటమిగా పోటీచేయాలని యోచిస్తోంది. రాష్ట్రవిభజన అపవాదు కాంగ్రెస్ పార్టీపై మోపుతున్న జనసేన పార్టీ సమీపభవిష్యత్తులో ఆ పార్టీని కలుపుకొనే అవకాశముంటుందా అన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది. అప్పుడే కాంగ్రెస్ పార్టీకి వైసీపీతో వెళ్లడమే మార్గంగా ఉంటుంది. ఇదే జరిగితే ఏపీలో టీడీపీ ఒంటరిగా ఒకవైపు దానికి ఎదుర్కొనేందుకు, వైసీపీ, జనసేన పార్టీ నేతృత్వంలో రెండు కూటములు ఇలా మొత్తంగా మూడు కూటములు ఏర్పడే అవకాశముంది. అలా కాకుండా ఇప్పటికే సాగిన చర్చలు ఫలవంతమై పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎం, మెజార్టీ ఎమ్మెల్యే సీట్లు ఇచ్చేందుకు అంగీకరిస్తే వైసీపీ నేతృత్వంలోనే బలమైన కూటమి ఏర్పడే అవకాశముంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు స్థానం ఉండే అవకాశాలు కూడా ఉన్నాయి. లేనిపక్షంలో కాంగ్రెస్‌కు కూడా ఒంటరి బాట తప్పని పరిస్థితి ఇలా సమీప భవిష్యత్తులో జనసేన పార్టీ వైఖరి తేలితేనే ఏపీలో ఎన్ని కూటములు ఏర్పడుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది.

ఆ పోస్టుమార్టంను వీడియో తీయండి: హైకోర్టు




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర పౌర హక్కుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌ను తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు విచారించింది. మృతదేహాలకు భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలని పోలీసులను ఆదేశించింది. ఇద్దరు సీనియర్ వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం చేయాలని సూచించింది. పోస్టుమార్టం ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని ఆదేశించింది. మృతదేహాలను గుర్తించి వారి బంధువులకు అప్పగించాలని ఆచూకీ లభించని మృతదేహాలను భద్రపరచాలని సూచించింది. తదుపరి విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది. తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఈ రోజు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులతో పాటు గ్రేహౌండ్స్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ మృతిచెందారు.

కేంద్రం స్పందించకుంటే ఏదో ఒక నిర్ణయం
టీడీపీ ఎంపీ తోట నరసింహం



అమరావతి,సూర్యబ్యూరో: విభజన హామీల అమలుపై కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే ఏదో ఒక నిర్ణయం తప్పదని తెలుగుదేశం పార్టీకి చెందిన కాకినాడ పార్లమెంటు సభ్యుడు తోట నరసింహం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మేం అనుకున్న రీతిలో స్పందించడం లేదన్నారు. ప్రత్యేక ప్యాకేజీ, రెవెన్యూలోటు, రైల్వేజోన్‌పై చర్చించేందుకు స్థానిక అధికారులను కేంద్రం పిలిచినట్టు తెలుస్తోందని ఎంపీ నరసింహం అన్నారు.తాము అనుకున్న రీతిలో కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రావటం లేదని టీడీపీ ఎంపీ తోట నరసింహం ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ఎలా అనుసరించాలో సీఎం చంద్రబాబు తమకు సూచనలు చేస్తారని, ఏపీకి రావాల్సిన నిధులు, ఇంతవరకు ఇచ్చింది ఇంకా ఏ మేరకు రావాల్సి ఉందన్న దానిపై ముఖ్యమంత్రి క్లారిటీ ఇస్తారని ఆయన అన్నారు.

ఎంపీల రాజీనామాలతో ఒరిగేది ఏమీ లేదు
టీడీపీ ఎంపీ టీజీ వెంకటేష్



అమరావతి,సూర్యబ్యూరో: ఈనెల 5వ తేదీ నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో, ఏపీ ప్రయోజనాలను సాధించే క్రమంలో పార్లమెంటులో ఎలాంటి వ్యూహాలను అనుసరించాలనే దానిపై టీడీపీ, వైసీపీలు తలమునకలై ఉన్నాయి. మరోవైపు ఎంపీలంతా రాజీనామాలు చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నలువైపుల నుంచి ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో, టీడీపీ ఎంపీ టీజీ వెంకటేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీకి ఇచ్చిన హామీలన్నింటినీ కేంద్రం నెరవేర్చాల్సిందే అని చెప్పిన ఆయన కేవలం ఎంపీల రాజీనామాలతో ఒరిగేది ఏమీ లేదని స్పష్టం చేశారు. ఏపీకి రావాల్సిన వాటిపై పార్లమెంటులో అంచెలంచెలుగా వ్యూహాలను అమలు చేస్తామని టీజీ చెప్పారు. పార్లమెంటు వేదికగా పోరాడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఏపీ ప్రజల మనోభావాలను గౌరవించాలని చెప్పారు.

ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిటిషన్

- ఎదురుకాల్పుల్లో జవాన్ మృతి
- ఎన్‌కౌంటర్‌లే ఉండవన్నారు 30 మందిని చంపారు
- మృతదేహాలను సరైన పద్ధతిలో భద్రపరిచేలా ఆదేశాలు
- ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి: ఎస్పీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌పై తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలైంది. ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని పౌరహక్కుల సంఘం హైకోర్టును ఆశ్రయించింది. దర్యాప్తు పూర్తి అయ్యేవరకు మావోయిస్టుల మృతదేహాలను సరైన పద్ధతిలో భద్రపరిచేలా ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొంది. కుటుంబ సభ్యుల సమక్షంలో ఫోరెన్సిక్ నిపుణులతో పోస్టుమార్టం జరపాలని కోరింది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలంది. కాగా సరిహద్దులోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం తడపలగుట్ట– ఛత్తీస్‌గ డ్‌లోని పూజారికాంకేడు సరిహద్దుల్లో శుక్రవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 10మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత హరిభూషణ్‌తో పాటు మరో నేత మరణించినట్టు పోలీసులు ధృవీకరించారు. తెలంగాణ ఏర్పడితే ఎన్‌కౌంటర్‌లే ఉండవన్న కేసీఆర్ : తాను గద్దెనెక్కాక 30మందిని కాల్చి చంపారని పౌరహక్కుల సంఘం నేతలు లక్ష్మణ్, నారాయణరావు పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో ఎన్‌కౌంటర్ బూటకమన్నారు. మావోయిస్టుల మృతదేహాలు హైదరాబాద్ తరలించి భద్రపరచాలని, నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్లతో పోస్టుమార్టం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌పై పూర్తిస్థాయి విచారణ జరపాలని హైకోర్టులో పిటిషన్ వేశామని వారు తెలిపారు.

ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి ఎస్పీ :తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉదయం ఎన్‌కౌంటర్ జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ అంబర్ కిషోర్ ఝా వివరించారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసులు జాయిట్ ఆపరేషన్ నిర్వహించారు. పూజారికాంకేడ్ ప్రాంతంలో కొంతకాలంగా మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న జవాన్లకు – మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది మావోయిస్టులు చనిపోయారు. చనిపోయిన మావోయిస్టుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. పూజారికాంకేడ్ ప్రాంతంలో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. మృఎతుల్లో హరిభూషన్ ఉన్నాడా లేదా అనేది మాకు ఇంకా నిర్ధారణ కాలేదు. మృఎతుల ఆచూకీ గుర్తించి మృఎతదేహాలను వారి బంధువులకు అప్పగిస్తాం. మూడు నెలలుగా మావోయిస్టుల చర్యలు ఎక్కువయ్యాయి. ఎదురుకాల్పుల్లో ఒక జవాను కూడా మృతి చెందినట్లు తెలిపారు.

సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ లక్ష్యం
మంత్రి నక్కా ఆనందబాబు




కొవ్వూరు,మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికీ సొంతింటికల నెరవేర్చడమే టీడీపీ లక్ష్యమని మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం కొవ్వూరులో ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి మంత్రులు ఆనందబాబు, జవహర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నక్కా మాట్లాడుతూ 2019 మార్చి నాటికి 16లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అవినీతి లేకుండా, పారదర్శకంగా ఎన్టీఆర్ గృహాల నిర్మాణం ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నామని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు.

నీట్‌గా నిర్వహించండి
పీజీ సీట్ల అడ్మిషన్లపై సమీక్షించిన మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తొలిసారి నేషనల్ పూల్‌లో మన రాష్ట్రం చేరినందుకు మరింత జాగ్రత్తగా పీజీ అడ్మిషన్లు నిర్వహించాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో నిర్వహించనున్న నీట్ పీజీ అడ్మిషన్లపై మంత్రి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎండి, ఎమ్మెస్, పీజీ డిప్లొమా కోర్సుల్లో అడ్మిషన్లు ఈ సారి నీట్ పద్ధతుల్లో జరుగనున్నాయని చెప్పారు. మొదటిసారిగా నేషనల్ పూల్‌లో చేరినందుకు 50శాతం సీట్లను నేషనల్ పూల్‌కి వదలాల్సి ఉందన్నారు. అలాగే మన రాష్ట్ర విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లోనూ అడ్మిషన్లు పొందడానికి ఆస్కారం ఏర్పడుతుందని చెప్పారు. ఇలా 8వేల మందికి అవకాశాలు లభించవచ్చన్నారు. తాజా పరిస్థితులను బట్టి అడ్మిషన్ల ప్రక్రియను రూపొందించుకోవాలని, సజావుగా జరిగే విధంగా చూసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ వైద్య సేవలు, మౌళిక వసతుల కల్పనా సంస్థ ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతి కుమారి, అడిషనల్ సెక్రటరీ సోని బాలదేవి, జాయింట్ సెక్రటరీ రాజారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ సునితాదేవి, హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ కరుణాకర్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, డిఎంఇ డాక్టర్ రమేశ్ రెడ్డి, డిహెచ్ డాక్టర్ లలిత కుమారి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అదే హామీని ఇప్పుడు అమలు చేయాలి



అమరావతి, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదాతో సమానమైన ప్యాకేజీ ఇస్తామని గతంలో కేంద్రమే చెప్పిందని ఎంపీ బుట్టా రేణుక అన్నారు. అదే హామీని ఇప్పుడు అమలు చేయాలని కోరుతున్నామని, రాష్ట్ర హక్కుల సాధన విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని ఆమె స్పష్టం చేశారు. మార్చి 5 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో శుక్రవారం టీడీపీ పార్లమెంట్ పార్టీ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి రేణుక హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత పార్లమెంట్ సమావేశాల్లో ఏపీకి సంబంధించి ఖచ్చితమైన హామీలను ప్రకటంచలేదని, ఇప్పుడు కేంద్రం ఏపీకి మేలు జరిగే ఏ విధమైన ప్రకటన చేయబోతున్నారన్నదానిపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్, బీజేపీల అంతమే ఎంఐఎం లక్ష్యం

- తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తాం
- ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాటం చేస్తాం
- మజ్లిస్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలలో పార్టీ అధినేత అసదుద్దీన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పాతబస్తీ కేంద్రంగా ఏర్పడి ఓ వర్గం వారికి బలమైన మద్దతుగా ఉంటూ వారికోసమే గళం విప్పే అఖిల భారత మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ 60 ఏళ్లు పూర్తిచేసుకుంది. దివంగత సలావుద్దీన్ ఓవైసీ ప్రారంభించిన ఈ పార్టీ ప్రస్తుతం ఆయన తనయుడైన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో నడుస్తోంది. మజ్లిస్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను శుక్రవారం నిర్వహించిన సందర్భంగా ఆ పార్టీ అధినేత ఓవైసీ పార్టీ ప్రధాన కార్యాలమైన దారుస్సలాంలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పార్టీని బలోపేతం చేస్తామని తమ ప్రత్యర్థి పార్టీలు అయిన బీజేపీ కాంగ్రెస్‌లను ఫినిష్ చేస్తామని ప్రకటించారు. దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ పునరుజ్జీవన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తమ పార్టీని తెలంగాణలో పటిష్టం చేస్తామన్నారు. ఎమ్మెల్యేల సంఖ్యను పెంచుకుంటామని ఓవైసీ తెలిపారు. ప్రజల పక్షాన తమ పార్టీ పోరాడుతుందని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో బీజేపీ – కాంగ్రెస్ పార్టీలను అంతం చేయడమే ఎంఐఎం లక్ష్యమని ఓవైసీ స్పష్టం చేశారు. పార్టీని విస్తరించేందుకు ఇక నుంచి ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తానని ఓవైసీ వెల్లడించారు. కాగా ఓవైసీ తన ప్రకటనలో పార్టీ బలోపేతం గురించి చెప్తూనే తెలంగాణలో అధికారపక్షమైన టీఆర్ ఎస్ పార్టీకి మినహాయింపు ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. జాతీయ పార్టీలు అయిన బీజేపీ – కాంగ్రెస్ లను అంతం చేయడమే తన లక్ష్యమని ప్రకటించిన ఓవైసీ అధికార టీఆర్ ఎస్ పార్టీ పేరును మాత్రం ప్రస్తావించలేదు. గులాబీ దళపతి కేసీఆర్ కు మినహాయింపు ఇవ్వడం పట్ల ఇప్పటికే ఉన్న అప్రకటిత దోస్తీ కారణమని అంటున్నారు.

జగన్ 100 రోజులు పాద యాత్రపై
సూర్య దిన పత్రిక ప్రత్యేక పుస్తకం ప్రచురణ




ప్రకాశం జిల్లా పాదయాత్రలో జగన్‌కు అందజేత



సూర్య ప్రధాన ప్రతినిధి, అమరావతి : వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సూర్య తెలుగు దిన పత్రిక నూరు రోజుల పాటు ప్రచురించిన ప్రత్యేక కథనాల సమాహారాన్ని అక్షర నౌవేధ్యం పేరుతో వైస్ జగన్‌కు శుక్రవారం సూర్య దిన పత్రిక డైరెక్టర్ కూనిరెడ్డి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా బడుగుల అభ్యున్నతి కోసం సూర్య దిన పత్రిక చేపట్టిన ఉద్యమ వివరాలను పాద యాత్రలో జగన్మోహన్‌రెడ్డికి వివరించారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, క్రిమిలేయర్ తొలగింపు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాల గురించి జగన్‌తో చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

టీడీపీ నేత ఆనం వివేకానందరెడ్డికి అస్వస్థత
ఆసుపత్రిలో చికిత్స పరామర్శించిన లోకేష్



హైదరాబాద్, సూర్యబ్యూరో: నెల్లూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత ఆనం వివేకానందరెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఆయన హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు ఆసుపత్రిలో ఉన్న వివేకాను శుక్రవారం ఏపీ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబసభ్యులతో మాట్లాడారు.

సంస్కారం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరం: మంత్రి జగదీష్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మంత్రి కేటీఆర్ పార్లమెంటరీ పద్ధతిలోనే మాట్లాడారని, సంస్కారం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. జానారెడ్డికి కాంగ్రెస్ నేతలు ఇవ్వని గౌరవాన్ని కేసీఆర్ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మోదీపై కేసీఆర్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. కాగా కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని ఉద్దేశించి మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు. దీనిపై కౌంటర్ ఇచ్చిన మంత్రి జగదీష్ రెడ్డి సంస్కారం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రధాని మోదీపై ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఎలాంటి పరుష వ్యాఖ్యలు చేయలేదని అన్నారు. బీజేపీ నేతలు ఈ అంశంపై లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు.

జడ్చర్లలో రూ.20కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో రూ. 20కోట్ల వ్యయంతో 100 పడకల ఆసుపత్రిని నిర్మించనున్నట్లు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు వైద్యశాల నిర్మాణ నమూనాలను ఆయన తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూ త్వరలో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అలాగే నిర్మాణం చేపట్టిన ఏడాదిలోగా భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని కూడా మంత్రి ఆదేశించారు. కాగా..జడ్చర్లలో చాలా కాలంగా 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం పని చేస్తుంది. కాల క్రమేణా గ్రామంగా ఉన్న బాదేపల్లి, జడ్చర్లలు కలిసిపోయి విస్తరించాయి.

“ఆఫ్ఘనిస్తాన్ నేతలకు సుదీర్ఘ కాలంగా తలనొప్పి కలిగిస్తున్న తాలిబన్ సమస్య ఎట్టకేలకు పరిష్కారం కాబోతున్నదా? ఆ దేశం నుంచి వస్తున్న తాజా సంకేతాలు ఈ విషయమై ఆశలను రేకెత్తిస్తున్నాయి. తాలిబన్‌లతో చర్చలకు ససేమిరా అంటూ వచ్చిన ప్రభుత్వ నేతలు ఇప్పుడు తమ వైఖరిని సవరించుకున్నారు. చర్చిద్దాం రావలసిందిగా తాలిబన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ ప్రతిపాదించారు. 2001లో ఆఫ్ఘనిస్తాన్‌ను అమెరికా నేతృత్వంలో సంకీర్ణ సేనలు ఆక్రమించుకున్నప్పటి నుంచి కాబూల్ నుంచి వచ్చిన అత్యంత సమగ్ర శాంతి ప్రతిపాదనగా దీనిని పరిగణించవచ్చు. ఇటీవల 'కాబూల్ ప్రాసెస్' సదస్సులో అష్రఫ్ ఘనీ ప్రసంగిస్తూ, తాలిబన్‌ను ఒక రాజకీయ పార్టీగా గుర్తిస్తామని వాగ్దానం చేశారు. విశ్వాసాన్ని పాదుకొల్పే చర్యలకు ఆయన పిలుపు ఇస్తూ కాబూల్ ప్రభుత్వాన్ని, రాజ్యాంగాన్ని గుర్తించాలని తాలిబన్‌లను కోరారు. కాబూల్ నగరంలో రెండు రోజుల పాటు జరిగిన భద్రత సదస్సు అది. భారత్‌తో సహా ఇరవైకి పైగా దేశాల ప్రతినిధులు ఆ సదస్సుకు హాజరయ్యారు. కాబూల్‌లో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని తాలిబన్‌ను కోరిన ఆఫ్ఘన్ అధ్యక్షుడు ప్రభుత్వంతో సంప్రదింపులలో పాల్గొనేవారికి పాస్‌పోర్ట్‌లు సమకూరుస్తామని, ప్రయాణ స్వేచ్ఛను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాల్పులు విరమిస్తామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తామని కూడా ఆఫ్ఘన్ అధ్యక్షుడు ప్రకటించారు. శాంతియుతమైన, సుస్థిరమైన భవిష్యత్తు అందించగలమనే దృఢవిశ్వాసం మనకు లేనట్లయితే ప్రజలపై సాగుతున్న ఇటువంటి హింసాత్మక కార్యకలాపాలను అరికట్టడంలో ముందుకు వెళ్లలేమని ఘనీ అన్నారు. తాలిబన్‌తో నిజమైన, చిరకాలం నిలిచే శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని తమ ప్రభుత్వం కోరుకుంటున్నదని ఘనీ తెలిపారు.”

ఆఫ్ఘన్ చర్చల ప్రతిపాదన ముదావహం

ఆఫ్ఘనిస్తాన్ నేతలకు సుదీర్ఘ కాలంగా తలనొప్పి కలిగిస్తున్న తాలిబన్ సమస్య ఎట్టకేలకు పరిష్కారం కాబోతున్నదా? ఆ దేశం నుంచి వస్తున్న తాజా సంకేతాలు ఈ విషయమై ఆశలను రేకెత్తిస్తున్నాయి. తాలిబన్‌లతో చర్చలకు ససేమిరా అంటూ వచ్చిన ప్రభుత్వ నేతలు ఇప్పుడు తమ వైఖరిని సవరించుకున్నారు. చర్చిద్దాం రావలసిందిగా తాలిబన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ ప్రతిపాదించారు. 2001లో ఆఫ్ఘనిస్తాన్‌ను అమెరికా నేతృత్వంలో సంకీర్ణ సేనలు ఆక్రమించుకున్నప్పటి నుంచి కాబూల్ నుంచి వచ్చిన అత్యంత సమగ్ర శాంతి ప్రతిపాదనగా దీనిని పరిగణించవచ్చు. ఇటీవల 'కాబూల్ ప్రాసెస్' సదస్సులో అష్రఫ్ ఘనీ ప్రసంగిస్తూ, తాలిబన్‌ను ఒక రాజకీయ పార్టీగా గుర్తిస్తామని వాగ్దానం చేశారు. విశ్వాసాన్ని పాదుకొల్పే చర్యలకు ఆయన పిలుపు ఇస్తూ కాబూల్ ప్రభుత్వాన్ని, రాజ్యాంగాన్ని గుర్తించాలని తాలిబన్‌లను కోరారు. కాబూల్ నగరంలో రెండు రోజుల పాటు జరిగిన భద్రత సదస్సు అది. భారత్‌తో సహా ఇరవైకి పైగా దేశాల ప్రతినిధులు ఆ సదస్సుకు హాజరయ్యారు. కాబూల్‌లో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని తాలిబన్‌ను కోరిన ఆఫ్ఘన్ అధ్యక్షుడు ప్రభుత్వంతో సంప్రదింపులలో పాల్గొనేవారికి పాస్‌పోర్ట్‌లు సమకూరుస్తామని, ప్రయాణ స్వేచ్ఛను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాల్పులు విరమిస్తామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తామని కూడా ఆఫ్ఘన్ అధ్యక్షుడు ప్రకటించారు. శాంతియుతమైన, సుస్థిరమైన భవిష్యత్తు అందించగలమనే దృఢవిశ్వాసం మనకు లేనట్లయితే ప్రజలపై సాగుతున్న ఇటువంటి హింసాత్మక కార్యకలాపాలను అరికట్టడంలో ముందుకు వెళ్లలేమని ఘనీ అన్నారు. తాలిబన్‌తో నిజమైన, చిరకాలం నిలిచే శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని తమ ప్రభుత్వం కోరుకుంటున్నదని ఘనీ తెలిపారు. అంతర్జాతీయ లేదా ప్రాంతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్న ఏ సాయుధ వర్గం ప్రతిపాదననూ అంగీకరించేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఆఫ్ఘన్ శాంతి లక్ష్యం సాధనకు ప్రాంతీయ భాగస్వాముల, సంబంధిత కీలక సంస్థల దృఢ సంకల్పం అత్యవసరమని ఘనీ అన్నారు. ఈ సందర్భంగా ఘనీ మరొక ప్రకటన కూడా చేశారు. శాంతి ఒప్పందం కుదుర్చుకోవడం కోసం రాజ్యాంగం అధికరణాల ప్రాతిపదికగా రాజ్యాంగానికి సవరణలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఘనీ చెప్పారు. తాలిబన్ ఖైదీలను విడుదల చేయడం, అంతర్జాతీయ ఆంక్షల జాబితాలలో నుంచి తాలిబన్ నేతలు కొందరి పేర్లను తొలగించడం, కాబూల్ లేదా ఆఫ్ఘనిస్తాన్‌లోని ఇతర నగరాలలో తాలిబన్ కార్యాలయం ఏర్పాటు చేయడం వంటి సూచనలు కూడా ఘనీ చేశారు.

కాగా, తాలిబన్‌తో శాంతి నెలకొల్పుకునేందుకు ప్రభుత్వ పరంగా జరిగిన తొలి అధికారిక యత్నం అది. 2015 జూలైలో తాలిబన్, ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధులు పాకిస్తాన్‌లో చర్చలు జరిపారు. కాని ఆ చర్చలు విఫలమయ్యాయి. తాలిబన్ అధినేత ముల్లా ఒమర్ అంతకు రెండు సంవత్సరాల క్రితం మరణించాడన్న వార్త రావడంతో ఆ చర్చలు నిలిచిపోయాయి. అప్పటి నుంచి తాలిబన్ తమ హింసాత్మక కార్యకలాపాలను మరింత పెంచింది. ఫలితంగా వేలాది మంది హతులయ్యారు. తాలిబన్‌తో చర్చలకు ఏడు అంశాల అజెండాతో ఆఫ్ఘన్ ప్రభుత్వం ముందుకు రావడం ఈ దఫా ప్రత్యేకత. ఎటువంటి ముందస్తు షరతులూ లేకుండా చర్చలకు రావలసిందిగా తాలిబన్‌ను ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం ఆహ్వానించింది. యుద్ధం, శాంతి రెండింటిలో ఒకదానిని తాలిబన్ కోరుకోవాలన్నది గతంలో ప్రభుత్వం విధించిన షరతు. ఈ పర్యాయం మరొక విశేషమేమంటే తమ ప్రతిపాదనకు స్పందించేందుకు తాలిబన్‌కు ఎటువంటి కాల వ్యవధినీ ఘనీ నిర్దేశించకపోవడం. తాలిబన్ అభిప్రాయాలను, ప్రతిపాదనలను పరిశీలించగలమని ఆయన తెలిపారు. అంటే ఏ విషయమూ తేల్చే బాధ్యతను తాలిబన్‌పైకి ఘనీ నెట్టారన్న మాట. మరి తాలిబన్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నదే ప్రశ్న.

తాలిబన్‌లతో చర్చల ప్రసక్తే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విస్పష్టం చేసిన నెల రోజుల తరువాత ఆఫ్ఘన్ అధ్యక్షుడు ఘనీ నుంచి ఈ ప్రతిపాదన రావడం గమనార్హం. ఆఫ్ఘనిస్తాన్‌కు మరిన్ని సైనిక దళాలను పంపుతామని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది కూడా. అయితే, తమకు మద్దతు కోసం కాబూల్ అమెరికాపై ఎంతగా ఆధారపడి ఉందో పరిగణనలోకి తీసుకున్నట్లయితే అమెరికా అనుమతి లేకుండా ఘనీ ఎంతో ముఖ్యమైన ఈ ప్రతిపాదనను తాలిబన్‌కు చేసి ఉండే అవకాశం లేదు. గత్యంతరం లేని పరిస్థితులలోనే ఘనీ ప్రభుత్వం ఇటువంటి ప్రతిపాదన చేసి ఉండవచ్చు. తాలిబన్‌లతో పోరు ప్రారంభమై 16 సంవత్సరాలకు పైనే అవుతుండగా, వారు తమ ప్రభావాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తుంటే ఆఫ్ఘన్ ప్రభుత్వం నిస్సహాయంగా చూస్తున్నది. ఇక ఆఫ్ఘన్ తూర్పు ప్రాంతంలో మరొక ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ బలం పెంచుకుంటున్నది. తమ సైనికుల సంఖ్యను పెంచడం తాలిబన్‌పై తమ పలుకుబడిని ఉపయోగించేందుకు పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకురావడం, రహస్యంగా చర్చలను ప్రోత్సహించడం వంటి వ్యూహాలను అమెరికా కొన్ని సంవత్సరాలుగా అనుసరించింది. కాని ఏదీ సత్ఫలితాన్ని ఇవ్వలేదు.

ఆఫ్ఘనిస్తాన్‌లో దాదాపు మూడింట రెండు వంతుల భాగంలో తాలిబన్ పాతుకుపోయింది. అది అదే పనిగా దూకుడుగా కార్యకలాపాలు సాగిస్తోంది. కాబూల్‌లో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న చోట్ల కూడా దాడులు చేయగల సత్తా తమకు ఉందని తాలిబన్ చాటసాగింది. కాని ప్రభుత్వానికి రక్షణగా ఉంటామన్న తమ వాగ్దానానికి అమెరికన్లు నిబద్ధులై ఉన్నంత కాలం కాబూల్ నగరాన్ని తాము హస్తగతం చేసుకోజాలమని తాలిబన్‌లకు తెలుసు. అందువల్ల ప్రతిష్టంభనకు ముగింపు పలికి, ప్రత్యక్ష సంప్రదింపులతో పరిష్కార మార్గానికి ప్రయత్నించడం ఉభయ పక్షాలకు శ్రేయస్కరం. ఘనీ ప్రతిపాదనకు తాలిబన్ సమ్మతించిన పక్షంలో తీవ్రవాదులకు, ప్రభుత్వానికి మధ్య నిర్మాణాత్మక చర్చలకు అది వేదికను సమకూర్చగలదు. యుద్ధ బాధితులైన ఆఫ్ఘన్ ప్రజలకు ఆవిధంగా ఎంతో కొంత ఉపశమనం కలిగించినవారు అవుతారు.

మేఘాలయలో కమలం పాగా?

ఎం. రామ్‌గోపాల్, హైదరాబాద్

- ఓటింగ్‌లో ఎదురైన క్రైస్తవ వ్యతిరేకతలు
- బిజెపి అతివాద హిందూ పార్టీ అని పెరిగిన భావనలు
- బీఫ్ వివాదం పరిస్థితిని పూర్తిగా మార్చేసింది
- నష్ట నివారణకు ప్రధాని మోడీ తీసుకున్న చర్యలు
- తగిన ఫలితం దక్కనుందని పలు సర్వేలు వెల్లడి



దేశంలోని 21 రాష్ట్రాలలో అధికారం అందిపుచ్చుకున్న బిజెపి తాజా గా ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాలనూ కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు వేసింది. అయితే మేఘాలయలో ఆ పార్టీ అధికారానికి చేరువయ్యేందుకు ఆపార్టీ నినాదాలలో ముఖ్యమైన హిందుత్వ నినాదమే ఇక్కడి క్రైస్తవ వ్యతిరేత చాటి చెప్పిందని, దీంతో అది తమని లాభించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సంతోషపడింది. ఒంటరిగా పోరు చేస్తున్న తాము ఖచ్చితంగా అధికారం అందుకుంటామని ఆశాభావంతో ఉంది. అయితే కాంగ్రెస్ ముక్త భారత్ దిశగా మరో రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీని గద్దె దించేందుకు బిజెపి గట్టిగా పావులు కదుపుతోంది. బిజెపి తరవున ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఇంఛార్జ్‌గా ఉన్న రాం మాధవ్ అన్ని పార్టీల నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ సారి ఎలాగైనా మేఘాలయలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ఆయన ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, నేతలను పెద్ద ఎత్తున స్వాగతిస్తూ బిజెపిని బలోపేతం చేయటం బాగా కలసి వచ్చింది. బిజెపి మేఘాలయలో అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేయటం ప్రారంభించడం కాంగ్రెస్‌లో ఆందోళన రేకెత్తించింది.

ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మేఘాలయ శాసనసభ ఎన్నికల పోలింగ్ మంగళవారం జరిగాయి. నాగాలాండ్, మేఘాలయాల్లో 60 అసెంబ్లీ స్థానాలు వంతున ఉంటే, రెండు చోట్లా ఒక్కో స్థానంలో ఎన్నిక జరగడం లేదు. దీంతో 59 నియోజకవర్గాల్లో మాత్రమే పోలింగ్ నిర్వహించారు. మేఘాలయ విషయానికి వస్తే, ఈ రాష్ట్రంలోని విలియమ్‌నగర్ ఎన్‌సీపీ అభ్యర్థి హత్యతో అక్కడ ఎన్నిక వాయిదా పడింది. ఎలాగైనా అధికారంలోకి రావాలని భావించిన భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్‌లు ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీతో పొత్తుపెట్టుకున్న బీజేపీ 47 స్థానాల్లో పోటీచేయగా, కాంగ్రెస్ మాత్రం ఒంటరిగానే 59 స్థానాల్లో తన అభ్యర్థులను నిలిపింది. మేఘాలయలో 74.62 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది. మేఘాలయలో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ముందుగా ఓటు వేసిన మొదటి ఐదుగురికి బహుమతులు ప్రకటించడం ఈ సారి ఓటింగ్ పెరగడానికి దోహదపడిందని అధికారులు చెబుతున్నారు.

మేఘాలయలో పాగా వేయాలని భావించిన ప్రధాని మోడీ, హిందుత్వం కారణం గా క్రైస్తవ ఓట్లు పోగొట్టుకుని కాంగ్రెస్‌కి అవకాశం ఇవ్వడమంటే చిన్నతనమే నని భావించారు. స్థానిక బీజేపీ నేతలను పిలిపించుకుని ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేకంగా మాట్లాడి తీసుకున్న నిర్ణయాలతో బిజెపి వ్యతిరేకతని మటుమాయం చేసారన్నది ఆ పార్టీ నేతలు చెపుతారు. ఉగ్రవాదుల నుంచి వెస్ట్‌ఆసియాలో మిష నరీ ల్లో పని చేస్తున్న నర్సులను రక్షించడానికి ప్రధాని నరేంద్రమోదీ చర్యలు చేపట్టారు. దీంతో చాలా మంది కమలం వైపు చూడటం ప్రారంభించారని వారే ఓట్లు కుంభ వృష్టిలా కురించారని చెపుతున్నారు.

అంతేకాదు తాము అధికారంలోకి వస్తే క్రైస్తవులను ఉచితంగా జెరూసలేం యాత్రకు తీసుకెళ్తామని వాగ్దానం చేసింది. దీనిపై కూడా పెను దుమారమే రేగింది. ముస్లింల హజ్ యాత్రకు రాయితీని ఎత్తేస్తున్న ప్రకటించిన ఎన్డీఏ సర్కారు, మేఘాలయ, నాగాలాండ్‌లోని క్రైస్తవులను ఫ్రీగా జెరూసలేం తీసుకెళ్తామని ప్రకటించడమేంటని లౌకికవాదులు మండిపడుతున్నా లెక్క చేయలేదు. తీంతో బీజేపీ అంటే విభజన ఎజెండాతో పని చేసే అతివాద హిందూ పార్టీ అన్న ముద్ర తొలగించుకునేందుకు ఇన్నాళ్లు అష్టకష్టాల పాలు అయిన కమలనాథులు కొంత ఈజీగానే గట్టును చేరారు.

గతేడాది దేశ వ్యాప్తంగా వచ్చిన 'బీఫ్' వివాదంతో ఉత్తర భారతంపై మిషనరీలు, చర్చిలపై దాడులతో అట్టుడికింది. నిజానికి మేఘాలయ జనాభాలో 75 శాతం మంది క్రైస్తవులు వీరిలో దాదాపు అంతా బీఫ్ తింటారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఫ్ తినే వారు దేశ వ్యతిరేకులు, దేశం నుంచి వెళ్లిపోవాలని సంఘ్ పరివార్ అనుబంధ సంస్థలన్నీ హోరెత్తిస్తున్న సంగతి తెలిసిందే. దీనిని అనుకూలంగా మలచు కునేం దుకు బీజేపీ వెనకుండి ఇవన్నీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరు ప్రారంభించింది. ఒకవేళ మేఘాలయలో బీజేపీ అధికారంలోకి వస్తే క్రైస్తవులపై హిందుత్వ'ను బలవంతంగా రుద్దుతారని దాదాపు వారిని సందిగ్ధంలోకి నెట్టే పని చేసింది.

దీనికి తోడుగా గత నెలలో జరిగిన గ్యారీ హిల్స్ చర్చి 150వ వార్షికోత్సవ వేడుకకు హాజరయ్యేందుకు జొహెన్‌బర్గ్ కేంద్రంగా పని చేస్తున్న ప్రపంచ బాప్తిస్టు కూటమి అధ్యక్షుడు నావెల్డా పాల్ మిజాకు భారత ప్రభుత్వం వీసా నిరాకరించడంతో ఇది క్రైస్తవ వ్యతిరేక శక్తులుపనే అంటు కేంద్ర ప్రభుత్వం పైనా, బీజేపీపైనా కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడిని కాంగ్రెస్ పార్టీ కొన సాగిస్తూ వచ్చింది. ఈ విషయమై మేఘాలయ సీఎం ముకుల్ ఎం సంగ్మా సైతం పదే పదే బిజెపిపై విరుచుకుడటం ప్రారంభించడం, క్రైస్తవుల సంప్రదాయాలు, సంస్కృతి కి , ఆహారపు అలవాట్లకు బిజెపి వ్యతిరేకమని ఆ పార్టీని ఓడించాలంటూ గ్యారో హిల్స్ చర్చి బహిరంగ సభలో నినదించడంతో మెజార్టీ క్రైస్తవ ఓట్లన్నీ తమవేనన్న కాంగ్రెస్ అధికారంపై ఆశలు పెట్టుకుంది. మిషనరీలన్నింటి ద్వారా బీజేపీ నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు క్రైస్తవులకు వ్యతిరేకంగా హిందూ పురాణాలు చప్పేవారని ప్రచారం చేసింది ఎన్నికలలో.

ఈ క్రమంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కావటంతో ఎగ్జిట్ పోల్స్ తమ సర్వేల నివేదికలు బైటపెట్టాయి. అయితే ఆశ్చర్యకరంగా క్రైస్తవులు ఈ పర్యాయం కమలానికి అధికారం కట్టబెట్టబోతున్నట్లు వెల్లడైంది. మేఘాలయలో హంగ్ ఏర్పడుతుందని, అక్కడ కూడా భాజపా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోబో తోందని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 31 సీట్లు అవసరం కాగా మిత్రులతో కలసి ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి సిద్ధంగా ఉంటుందన్నది సర్వే సంస్థల కథనం. యాక్సిస్ మైఇండియా అండ్ న్యూస్24 నిర్వహించిన సర్వే ప్రకారం వివిధ పార్టీల బలా బలాలు ఇలా ఉన్నాయి. బీజేపీ: 8-12, కాంగ్రెస్: 13-17, ఎన్పీపీ: 23-27. ఎన్నికల సర్వే ఫలితాలు తమని అనుకూలంగా ఉండటం పై బిజెపి సేనలలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణ తుర నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిల్లీకిడ్ ఏ సంగ్మా ఈ విషయంపై స్పందించి బీజేపీ ఒక మతం కాదు. రాజకీ య పార్టీ అని విమర్శలు చేస్తున్నవారు తెలుసుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న ప్రధాన మంత్రి మోదీ క్రైస్తవుల అనుకూల విధానంపై ఫోకస్ పెట్టారని ఆ పార్టీ నేతలు అంగీక రిస్తున్నారు. వెస్ట్ ఆసియాలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల బందీ నుంచి క్రైస్తవ మిషనరీలను విడిపించడానికి చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, వారి లో పలువురు మేఘాలయలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని విడుదలైన వారి కుటుంబాలు హర్షాతిరేకాలతో బిజెపికి ఓటు వేసినట్టు చెప్పారు సంగ్మా. మైనింగ్ కార్యకలాపాలపై నిషేధం విధించడంతో పాటు రాష్ట్రాన్ని ఆర్థిక పునర్జీవనం కలిగించే అంశంపై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవటంతో బిజెపి ముందుంటుందని మేఘాలయ ప్రజలు నమ్మారు కనుకనే ఎన్నికలలో గెలిపిం చేందుకు సిద్ధమయ్యారని మేఘాలయ బీజేపీ సోషల్ మీడియా కార్యకర్త హాకా లింగ్డో మీడియాకు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ ఇక్కడి ఎన్నికల ప్రచారంలో వెస్ట్ ఆసియాలో మిషనరీలను రక్షించిన అంశాలపైనే ఎక్కువగా ప్రచారం చయటం బాగా కలసివచ్చిందన్న వాదన బిజెపి వర్గాలలో వినిపిస్తున్నాయి. మరోవైపు ఇక్కడి ఎన్నికలపై ప్రత్యేక బాధ్యతలు తీసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు సైతం గెలుపు ధీమాని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ మైనారిటీల్లో భయాందోళనలు కల్పించేందుకు ప్రయత్నించిందని, అయితే ఇక్కడి ప్రజలు ఎవ్వరూ అమాయకులు కారన్న విషయాన్ని గుర్తెరగాలని అన్నారు కిరెన్ రిజిజు. 10 ఏళ్లకు పైగా పార్టీ ఇన్ చార్జ్‌గా తాను పని చేస్తున్నానని గుర్తు చేసిన ఆయన మేఘా లయలో విజయంపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఎన్నికల ప్రచారం ప్రారంభంలో పలు సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించిన మాట వాస్తవమేనని, అయితే ఈశాన్య భారత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు బీజేపీ పరిష్కార మార్గం చూపుతున్న తీరే తమ పార్టీకి కలసి వస్తోందని, ఇదే విషయాన్ని సర్వే రిపోర్టులు ప్రతిబింబిస్తున్నాయని కిరెన్ రిజిజు అన్నారు.

మరి మార్చి3 జగనున్న ఓట్ల లెక్కింపు పైనే అన్ని పార్టీల దృష్టి నెలకొంది.

గోవిందా! ఇంతకీ పాలక మండలి ఎప్పుడు?

సత్య ఎం.వి.ఎస్ – హైదరాబాద్
833011972

- నేటికి జరగని టిటిడి పాలక మండలి నియామకం
- రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులే కారణమని ఆరోపణలు
- సౌకర్యాలందక భక్తులకు ఎనలేని ఇబ్బందులు
- ఎస్వీబిసి సిఇఒ నియామకంపై హైకోర్టు అక్షింతలు
- విచారణ జరిపి తక్షణ నివేదిక ఇవ్వాలంటూ ఆదేశాలు



తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రపంచ వ్యాప్తంగా ఓ ప్రత్యేక చరిత్ర ఉంది. అయితే ఆలయ చరిత్రలో గతానికి మించి ఇక్కడ రాజకీయాలు చోటు చేసుకొనటం పట్ల భక్తులలో ఆందోళన వ్యక్తమవుతోంది. అందునా పాలక మండలి నిర్దేశిత పదవి కాలం పూర్తయ్యి 10 నెలలుగా నడుస్తున్నా, టిటిడిలో ఆదిశగా ఏర్పాట్లకు ప్రభుత్వం ప్రయత్నించలేక పోవటం ఆశ్చర్యకరం. కేవలం రాజకీయ వచనాలతోనే మండలి నియామకం వెనక్కి జరుగుతున్నట్లు కనిపి స్తోంది. ఇలాంటి పరిస్థితిని టిటిడి ఎదర్కొనటం ఇదే మొదటి సారి. టిటిడి ఏర్పడి దాదావు 86 సంవత్సరాలైంది. ప్రపంచంలోనే అతిపెద్ద హైందవ క్షేత్రంగా భాసిల్లుతున్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పదవులు దక్కడం అంటే ఆషామాషీ కాదు. మంత్రి పదవులు తర్వాత ప్రముఖులందరు చూవు టీటీడీ బోర్డులో చోటుకోసమే. మరి అంతటి ప్రాధాన్యమున్న పాలకమండలిని ఏర్పాటు ఏర్పాటు వెనుక భక్తులకు మరిన్ని సేవలందించేందుకు ఉద్దేశించినదే. అయితే నేటివరకు బోర్డు లేకపోవటంతో అధికారులు ఆడింది ఆటగా తయారై, బోర్డు అసలు లక్ష్యం దెబ్బతీస్తున్నదని అనిపిస్తుంది. తిరుమలకు సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తూండటం, అంతే మొత్తంలో ముడుపులు వస్తుండటం వలన, శ్రీవారి ఆలయ పాలనను ప్రజాస్వామ్యపద్ధతిలో నడిపించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశం టిటిడి బోర్డు ఏర్పాటుకు దారి తీసింది. అయితే తిరుమలలో జరుగుతున్న చిన్న, చిన్న ఘటనలు, ఇబ్బందులను అధిగమించి స్వయం నిర్ణయాలతో సాగుతోంది. నేడు దేశంలో ఏ ఆలయ వ్యవస్థ అయినా టిటిడి నిర్ణయాలు తీసుకునే స్థాయిని పరిగణలోనికి తీసుకుంటారంటే ఆశ్చర్యం కలగకపోవచ్చు. మండలి నిర్ణయాలలో పాలకమండ మండలి సభ్యులు, అధికారులు, ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉంటుంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలక మండలి పదవీ కాలం 2017 ఏప్రిల్ లో ముగిసింది. అయితే, గతంలో బోర్డు సమావేశాలంటే వాడీవేడి చర్చలు జరిగేవి. ప్రధానంగా భక్తుల సమస్యలపై సుదీర్ఘంగా వాదోపవాదాలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. అయితే ప్రస్తుత పాలక మండలి సమావేశాలు మాత్రం ఏదో జరగాయంటే జరిగాయి అన్న చందంగానే నిర్విహించారన్న వాదనలున్నాయి. ఏళ్ల తరబడి ఉన్న సమస్యలపై పెద్దగా చర్చించిన దాఖలాలు అసలే లేవు. గత పాలకమండలి స్వయం ప్రతిపత్తితో సొంత నిర్ణయాలు తీసుకే అధికారం ఉన్నా రెండేళ్ల కాలం పాటూ అచేతనంగానే మిగిలిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను పాటించడం, టీటీడీ అధికారులు తీసుకున్న నిర్ణయా లకు ఆమోదముద్ర వేయడానికే బోర్డు సమావేశాలు నిర్వహించాల్సి రావటం పట్ల భక్తులలో తీవ్ర అసంతృప్తికి కారణమైంది కూడా. రాష్ట్ర ప్రభుత్వం అలాంటి చర్యలు తీసుకోనే పరిస్థితి కనిపించడం లేదు. పాలకమండలిని గాని, అధికారుల కమిటీని గానీ ఏర్పాటు చేయాలని టిటిడి రాజ్యాంగం సెక్షన్ 136 చెవుతున్నా ప్రభుత్వం తగిన కారణం చెప్పకుండా కాలయాపన చేస్తోంది. టిటిడి పాలక మండలిని, చైర్మన్‌ను నియామకం అదిగో, ఇదిగో అంటూ గాలి ప్రచారం తప్ప ఒక్క అడుగుకూడా ముందుకు వేయడం లేదు.

దీనికి తోడు టిటిడి సంబంధిత విభాగాలపై వస్తున్న అవినీతి ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. అందునా శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ వ్యవహారంలో తరుచూ హైకోర్టుతో అక్షింతలు వేయించుకుంటున్న తితిదే అధికారులకు ఎలాంటి ఉత్తర్వులు లేకుండా సీఈవో నరసింహారావును ఎలా కొనసాగిస్తున్న న్యాయస్థానం ప్రశ్నల పరంపరకు డంగైపోయారు. ఉత్తర్వులు లేకుండా ఆతనికి నెలకు రూ. లక్ష జీతం ఎలా ఇస్తారని, ఇందుకు సంబంధించిన కారణాలను లిఖితపూర్వక సమాధానం అందించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేయటంతో ఉరుకులు పరుగులు పెట్టారు. ఈ విషయంపై తమ న్యాయ వాదు ల ద్వారా వాదనల్లో తితిదే అధికారులు వివరణలు ఇప్పించినా కోర్టు సంతృప్తి చెందక పోవటంతో ఉత్తర్వులు లేకుండా ఉన్నతస్థాయి ఉద్యోగంలో కూర్చోపెట్టడం సరికాదని, ఫిబ్రవరి నెల జీతాన్ని చెల్లించరాదని తితిదేకి సూచించింది. పది రోజుల్లోగా ఎస్వీబీసీకు కొత్త సీఈవో నియామకం పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో పాటు నిధుల దుర్వినియోగం తదితరాలపై దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ఎంతమొత్తం సొమ్ము పక్కదారి పట్టిందో పూర్తి వివరాలు వెల్లడించాలని పేర్కొంది. అనంతరం ప్రస్తుతం సీఈవోగా వ్యవహరించిన వ్యక్తి తప్పు ఏమైనా తెలితే ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకునే అధికారాన్ని ఈవోకు కోర్టు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎస్వీబీసీ కీలక సీఈవో పోస్టు కోసం గత నెలలో వచ్చిన దరఖాస్తులను శరవేగంతో అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి చివరకు నలుగురిని అర్హులుగా తేల్చినట్లుసమాచారం. ఈ విషయం తెలిసిన ముగ్గురు అధికారులు ఎస్వీబీసీ సీఈవో పోస్టుకు ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఎవరికి వారే తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించారని, మరోవైపు ప్రస్తుతం ఎస్వీబీసీ లో పని చేస్తున్న ఓ ఉద్యోగి తనకు ఎలాగైనా సిఈఓ పోస్టు రప్పించుకునేలా ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఎస్వీబీసీ అక్రమాలల్లో ఇతడి ప్రాతపై ఫిర్యాదులు రావడంతో ఇటీవలే విజిలెన్స్ అధికారులు ఇతడి నుంచి వివరణ తీసుకున్నారు. మళ్లీ ఈ వ్యక్తే సీఈవో పోస్టు కోసం తన ప్రయత్నాలు ముమ్మరం చేయడం ఉద్యోగుల్లో అసంతృప్తిని రేకేతిస్తోంది. కాగా త్వరలో ఈ నియామకంపై ఏమి చేసింది తదుపరి వాయిదాలో ఇఓ కోర్టుకు చెప్పాలి ఉండటంతో సీఈవో పోస్టు నియామకం విషయంలో ఏమి జరుగుతుందో అని అందరిలో ఉత్కంఠ నెలకొంది. మంత్రవర్గం స్థాయి హోదా ఉన్నటువంటి టిటిడి చైర్మన్ పదవిని నియమించక పోవడానికి ఏదో బలమైన కారణం ఉన్నట్లే ఉంది. ఈ పదవిని ఏర చూపి రాజకీయ ప్రయోజనం నెరవేర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాధినేత ప్రయత్నిస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. చిన్న రాష్ట్రాలతో సమానమైన బడ్జెట్ రూపకల్పన చేయాల్సి ఉన్న ముఖ్యమయిన పవిత్రమయిన వ్యవస్థకు ఇప్పటికి కూడా పాలకమండలిని నియమించక, ఎందుకు జాప్యం చేస్తున్నదో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: editpage@suryaa.com

చరిత్రలో ఈరోజు

మార్చి 3

1847: అలెగ్జాండర్ గ్రహంబెల్, టెలీఫోనును కనిపెట్టిన ప్రముఖ శాస్త్రవేత్త జననం.
1943: శ్రీపాద కామేశ్వరరావు, సుప్రసిద్ధ రంగస్థల నటుడు మరణం.
1993: అమెరికాకు చెందిన ఓరల్ పోలియో వాక్సిన్ సృష్టికర్త అల్బెర్ట్ సాబిన్ మరణం
2002: జి.ఎం.సి.బాలయోగి, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన పార్లమెంట్ సభ్యుడు మరియు తొలి దళిత లోక్‌సభ స్పీకర్ మరణం.
2008: వాహినీ సంస్థ వారి దేవత, సుమంగళి వంటి చిత్రాలలో నటించిన నటీమణి కుమారి మరణం.

గంటి మోహనచంద్ర బాలయోగి



గంటి మోహనచంద్ర బాలయోగి అక్టోబర్ 1, 1945న జన్మించి, మార్చి 3, 2002న మరణించాడు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుడు మరియు తొలి దళిత లోక్‌సభ స్పీకర్. స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా. ఈయన ఆంధ్రా యూనివర్సిటీ నుండి ఎం.ఏ మరియు ఆంధ్ర విశ్వ విద్యాలయం న్యాయ కళాశాల నుండి లా డిగ్రీలతో పట్టభద్రుడయ్యాడు. 1982 ఏప్రిల్ 16న విజయకుమారిని వివాహము చేసుకున్నాడు. ఈయనకు ముగ్గురు కుమార్తెలు మరియు ఒక కుమారుడు. 2002, మార్చి 3న భీమవరము నుండి తిరిగివస్తుండగా సాంకేతిక లోపము వలన హెలికాప్టరు ఒక కొబ్బరి చెట్టుకు తగిలి కృష్ణా జిల్లా కువ్వడలంక గ్రామము సమీపములోని ఒక చేపల చెరువులో కూలిపోయి, ఆ ప్రమాదములో బాలయోగి మరణించాడు.

అలెగ్జాండర్ గ్రాహంబెల్

అలెగ్జాండర్ గ్రాహంబెల్ 3 మార్చి 1847న జన్మించి, 2 ఆగష్టు 1922న మరణించాడు. ఆయన అమెరికాకు ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు, టెలిఫోనును కనిపెట్టాడు. తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావవ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎము కకు దగ్గరగా ఒక రకమైన ఉచ్ఛారణతో మాట్లాడే ప్రయ త్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వ విద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీరశాస్త్రం' (వోకల్ ఫిజియా లజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరి శోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. టెలిఫోన్‌పై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.

మద్దెల నగరాజకుమారి



మద్దెల నగరాజకుమారి అలనాటి ప్రముఖ తెలుగు చలనచిత్ర నటీమణి. 1921లో జన్మించి, 2008 మార్చి 3, విజయవాడలో మరణించారు. ఈవిడ కుమారిగా పేరుతెచ్చుకున్నారు. తెలుగు చలన చిత్రాలలో ఒకే నటుడు రెండు పాత్రలను పోషించే విధానం సతీ సులోచన (1935)తో ప్రారంభమైంది. ఆ చిత్రంలో 'మునిపల్లె సుబ్బయ్య'గా ప్రఖ్యాతి పొందిన వి.వి.సుబ్బారావు రావణుడు, ఇంద్రజిత్ పాత్రలను పోషించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇక నటిమణుల్లో ద్విపాత్రాభినయం చేసిన తొలినటికుమారి. నగరాజకుమారి, రాజకుమారి, కుమారి ఇలా మూడు పేర్లతో గుర్తింపు తెచ్చుకున్న నటి ఆమె. తక్కువ చిత్రాలలో నటించినప్పటికీ తన నటనతో ఎంతో మంది ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి ఆమె. రాజకుమారి నటజీవితాన్ని మలుపు తిప్పిన చిత్రం సుమంగళి. 1940లో విడుదలైన ఈ చిత్రం నుండి ఆమె కుమారిగా గుర్తింపు పొందింది. వాహిని సంస్థలో మూడు చిత్రాలలో నటించడానికి ఆమె ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ప్రకారం 1941లో విడుదలయిన దేవత చిత్రంలో నాయికగా కుమారి నటించింది. ఈ చిత్రంలో ఆమెది అమాయకురాలైన పనిమనిషి వేషం.



ట్రంప్ నిర్ణయంతో తక్షణ ప్రమాదమేమీ లేదు

న్యూఢిల్లీ: స్టీల్ దిగుమతులపై అమెరికా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై భారత ప్రభుత్వం స్పందించింది. తక్షమే తమ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం వుండదని ఉక్కు మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. అమెరికాకు మన ఎగుమతులు కేవలం 2 శాతం మాత్రమేననీ, ప్రస్తుతానికి ఎలాంటి భారం పడదని ఉక్కు శాఖ కార్యదర్శి అరుణ్ శర్మ చెప్పారు. అన్ని దేశాలు అమెరికా పద్ధతిని పాటిస్తే నిస్సందేహంగా అంతర్జాతీయ వాణిజ్య క్రమంలో తీవ్రప్రభావాన్ని చూపిస్తుందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి హువా చున్ యింగ్ శుక్రవారం వ్యాఖ్యానించారు. చైనా ఐరన్ అండ్ స్టీల్ అసోసియేషన్ వైస్-సెక్రటరీ జనరల్ లి జిన్ చాంగ్ మాట్లాడుతూ, చైనాపై ప్రభావం పెద్దగా ఉండదన్నారు. కాగా అమెరికా ప్రభుత్వం స్థానిక ఉత్పత్తిదారుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై భారీగా సుంకం విధించే యోచనలో ఉంది. చైనా, యూరోప్, పొరుగు దేశం కెనడా లాంటి ప్రధాన వాణిజ్య భాగస్వాముల స్టీల్ దిగుమతులపై భారీ సుంకం విధించనున్నామని ట్రంప్ గురువారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రధానంగా చైనాలాంటి దేశాలనుంచి గతకొన్ని దశాబ్దాలుగా అమెరికా స్టీల్ అల్యూమినియం కంపెనీలు అగౌరవానికి గురయ్యారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపడ్డారు. అందుకే దేశరక్షణ కోసం గొప్ప గొప్ప స్టీల్ మేకర్స్, అల్యూమినియం మేకర్స్ తయారు కావాలన్నారు.


నీరవ్ నుంచి అప్పుల వసూలు వద్దు

స్టాక్ హోల్డర్స్‌కు యూఎస్ కోర్టు కీలక ఆదేశం

● అమెరికా కోర్టులో నీరవ్ మోడీకి ఊరట ● గతంలో దివాలా పిటిషన్ దాఖలు చేసిన ఫైర్ స్టార్ డైమండ్ సంస్థ ● రుణ దాతలు నీరవ్ నుంచి ఇప్పుడే వసూళ్లు మొదలు పెట్టవద్దు ● మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన కోర్టు ● ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కూడా చేపట్టవద్దు ● నీరవ్ తమ దేశంలో ఉన్నాడో లేడో తెలియదన్న అమెరికా

వాషింగ్టన్: ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి అమెరికా కోర్టులో ఊరట లభించింది. ఆయనకు చెందిన ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ అమెరికాలోని కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం దీనికి సంబంధించిన విచారణను న్యాయస్థానం చేపట్టింది. రుణదాతలు నీరవ్ దగ్గర నుంచి రుణాలను ఇప్పుడే వసూలు చేయొద్దని.. అతడి మీద ఎటువంటి ఒత్తిడి తీసుకురావద్దని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెండు పేజీల నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం నీరవ్‌కు రుణాలు ఇచ్చిన రుణదాతలు ఆయన దగ్గర నుంచి డబ్బులు తిరిగి తీసుకోవడం కుదరదు. ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం వంటివి చేయకూడదు. నీరవ్‌పై రుణదాతలు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకునే పిటిషన్లు దాఖలు చేయకూడదు. రుణం చెల్లించాల్సిందిగా రుణగ్రహీతకు ఫోన్, మెయిల్ చేసి డిమాండ్ చేయకూడదు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి ఎవరైనా నీరవ్ ఫైర్‌స్టార్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తే.. రుణదాతలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కోర్టు హెచ్చరించింది. దీనికి సంబంధించిన నివేదికను నీరవ్‌కు రుణాలు ఇచ్చిన స్టాక్ హోల్డర్స్‌కు పంపించింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.12వేల కోట్ల కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీకి చెందిన ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ ఈనెల 26న అమెరికాలోని కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేసింది. పునర్వ్యవస్థీకరణకు వీలు కల్పించే ఛాప్టర్11(అమెరికా) నిబంధనల ప్రకారం ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ దీన్ని నమోదు చేసింది. వ్యాపారాన్ని సజీవంగా నిలువుకోవడంతో పాటు రుణదాతలకు అప్పులు తిరిగి చెల్లించే వెసులుబాటు కోసం ఓ ప్రణాళికను ప్రతిపాదిస్తూ ఈ తరహా పిటిషన్‌ను దాఖలు చేస్తారు. మరోవైపు ఈ కంపెనీని కొనుగోలు చేసేందుకు అమెరికాలో పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది.



అసలు నీరవ్ మోదీ ఎక్కడున్నట్టు?: డైమాండ్ కింగ్ నీరవ్ మోదీ అసలు ఎక్కడున్నట్టు? పంజాబ్ నేషనల్ బ్యాంకులో దాదావు రూ.12,676 కోట్ల కుంభకోణానికి పాల్పడి విదేశాలకు చెక్కేసిన ఆయన ఎక్కడ తలదాచుకున్నట్టు? న్యూయార్క్ ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఉన్నాడని, అక్కడ జల్సా లైఫ్ జీవిస్తున్నాడని రిపోర్టులు వచ్చాయి. ఆయన కుటుంబ సభ్యులు బెల్జియం పారిపోయినట్టు తెలిసింది. అయితే ఇండియా మోస్ట్ వాంటెడ్ నీరవ్ మోదీ తమ దేశంలో ఉన్నాడో లేడో చెప్పలేమని అమెరికా ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ మధ్యే మీడియాలో నీరవ్ మోదీ అమెరికాలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. కానీ వాటిని ధృవీకరించలేం అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. మరి అతన్ని పట్టుకోవడానికి మీరు భారత ప్రభుత్వానికి సాయం చేస్తున్నారా అని ప్రశ్నించగా.. ఆ పని న్యాయశాఖ చూసుకుంటుందని చెప్పారు. ఈ విషయంపై స్పందించడానికి న్యాయశాఖ నిరాకరించింది.

మోదీ, అతని అసోసియేట్స్ కలిసి పీఎన్‌బీలో లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ ద్వారా రూ.12,767 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లు కలిసి ఈ కేసులో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశాయి. పీఎన్‌బీ నుంచి సీబీఐ ఫిర్యాదు అందుకోక ముందే నీరవ్ మోదీ, అతని కుటుంబ సభ్యులు, గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ మెహుల్ చౌక్సి దేశం విడిచి పారిపోయారు. ఈ కుంభకోణ కేసులో విచారణకు హాజరుకావాలని సీబీఐ ఆదేశించినా.. నీరవ్ మోదీ తాను విచారణకు హాజరుకాలేనంటూ తేల్చిచెప్పేశాడు. మోదీ, చౌక్సిలకు వ్యతిరేకండా లుక్ అవుట్ నోటీసు(బ్లూ కార్నర్ నోటీసు) జారీ అయింది.

సంపన్న భారత్

● కుబేరుల జాబితాలో అమెరికా తరువాతి స్థానం ఇండియాదే
● భారత్ లో 131కు చేరుకున్న బిలియనీర్ల సంఖ్య
● ప్రవాస భారతీయులతో కలుపుకుంటే 170 మంది బిలియనీర్లు
● తొలి మూడు స్థానాల్లో చైనా, అమెరికా, భారత్



న్యూఢిల్లీ: భారత్ లో సంపన్నుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, అమెరికాల తర్వాత అత్యధిక సంఖ్యలో సంపన్నులు ఉన్నది ఇండియాలోనే. ఈ వివరాలను 'హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ - 2018' వెల్లడించింది. 100 కోట్ల డాలర్ల కంటే ఎక్కువ సంపద ఉన్న బిలియనీర్ల సంఖ్య మన దేశంలో 131కు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే ఈ జాబితాలో మరో 31 మంది చేరారు. రిచ్ లిస్ట్ లో 819 మంది బిలియనీర్లతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో 571 బిలియనీర్లతో అమెరికా రెండో స్థానానికి పరిమితమైంది. 123 బిలియన్ డాలర్ల ఆస్తులతో అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్ ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా నిలిచారు. ఆ తర్వాత స్థానాల్లో 102 బిలియన్ డాలర్ల ఆస్తులతో వారెన్ బఫెట్, 90 బిలియన్ డాలర్లతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, 79 బిలియన్ డాలర్లతో ఫేస్ బుక్ అధినేత మార్క్ జుకర్ బర్గ్ నిలిచారు. భారత్ విషయానికి వస్తే... 45 బిలియన్ డాలర్ల సంపదతో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తొలి స్థానంలో నిలిచారు. 14 బిలియన్ డాలర్ల సంపదతో గౌతమ్ అదానీ రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో ముఖేష్ అంబానీ 19వ స్థానాన్ని పొందారు. ప్రవాస భారతీయులను కూడా కలువుకుంటే భారత బిలియనీర్ల సంఖ్య 170కి చేరుతుండటం గమనార్హం.

గేటెడ్ కమ్యూనిటీలకు మైగేట్ భద్రత



హైదరాబాద్: గేటెడ్ ప్రాంగణాలకు మొబైల్ ఆధారిత సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ అందిస్తున్న మైగేట్ సంస్థ హైదరాబాద్ మార్కెట్‌లో ప్రవేశించినట్లు వెల్లడించింది. మొదటి 50 రోజుల్లో ఇప్పటికే మైగేట్, 28కు పైగా గేటెడ్ కమ్యూనిటీలకు భద్రత కల్పించింది. ప్రతివారం మరెన్నో గేటెడ్ కమ్యూనిటీలను జోడించుకుంటుంది. మై గేట్‌కు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్ హైదరాబాద్. ఈ సెక్యూరిటీ సొల్యూషన్ ఇప్పుడు 15వేలకు పైగా ఫ్లాట్స్/విల్లాలలో పలు ప్రాచుర్యం పొందిన గేటెడ్ కమ్యూనిటీలలో అందుబాటులో ఉన్నాయి. కాగా మైగేట్ అనేది మొబైల్ ఆధారిత వ్యవస్థ. ఇది అతి సరళమైనప్పటికీ, పూర్తి స్థాయి పరిష్కారాలను గేటెడ్ కమ్యూనిటీలకు అందించడంతో పాటుగా ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్దనే అన్ని కార్యకలాపాలూ చేసేందుకు వీలు కల్పిస్తుంది.

చిదంబరం మెడకు ఐఎన్ఎక్స్ ఉచ్చు?

● విచారణకు సిబీఐ నోటీసులు ● చిదంబరాన్ని ప్రశ్నించాలని సీబీఐ నిర్ణయం ● నోటీసుల జారీకి రంగం సిద్ధం ● రాజకీయ కక్షసాధింపంటున్న చిదంబరం

న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా వ్యవహారంలో కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం మెడకు ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరాన్ని అరెస్ట్ చేసిన సీబీఐ, ఇప్పుడు చిదంబరాన్ని ప్రశ్నించాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన్ను విచారణకు రావాల్సిందిగా ఆదేశిస్తూ, నోటీసులను జారీ చేయనున్నట్టు సమాచారం. యూపీఏ హయాంలో ఐఎన్ఎక్స్ మీడియాకు లబ్ది కలిగేలా కార్తీ చిదంబరం కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని, అప్పటి ఆర్థికమంత్రిగా చిదంబరం తన కుమారుడికి సహకరించారని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే తన కుటుంబాన్ని నరేంద్ర మోదీ సర్కారు ఇబ్బందులు పెడుతోందని చిదంబరం ఆరోపిస్తున్నా, సీబీఐ మాత్రం తన పని తాను చేసుకుపోతోంది. కాగా, నిన్న కార్తీని ఐదు రోజుల కస్టడీకి తీసుకున్న సీబీఐ, నేడు కూడా ఆయన్ను ప్రశ్నిస్తోంది.



వంకర బుద్ధిని మరోసారి చూపించిన పాకిస్తాన్

భారత రాయబారికి అవమానం

● అజయ్ బిసారియాకు క్లబ్ సభ్యత్వం ఇవ్వని పాక్ ● దరఖాస్తు చేసుకుని రెండు నెలలు దాటినా నో క్లియరెన్స్ ● దారుణంగా ప్రవర్తిస్తున్న పాకిస్థాన్


ఇస్లామాబాద్: పాకిస్థాన్ లో భారత రాయబారి అజయ్ బిసారియాను ఉద్దేశపూర్వకంగా అవమానించడం ద్వారా దాయాది మరోసారి వంకర బుద్ధిని చూపించింది. మరిన్ని వివరాల్లోకి వెళితే, ఇస్లామాబాద్ లో ఉన్నతాధికారులు మెంబర్లుగా ఉండే క్లబ్ లో బిసారియాకు స్థానం లేకుండా చేసింది. సాధారణంగా క్లబ్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్న రెండు నెలల్లోగా ముగిసే ప్రక్రియను పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చిన పాక్ అధికారులు, ఆయన కార్యకలాపాలపైనా ఆంక్షలు విధించారు. సరిహద్దు సమస్యలు, ఉగ్రవాదం తదితరాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్యా ఉన్న సత్సంబంధాలు ఇప్పటికే అంతంతమాత్రం కాగా, గతంలో ఎన్నడూ లేనట్టు పాక్ దారుణంగా ప్రవర్తిస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. విలాసవంతమైన ఇస్లామాబాద్ క్లబ్



వాస్తవానికి ఇస్లామాబాద్ లోని అన్ని దేశాల రాయబార కార్యాలయాలకూ అత్యంత సమీపంలో దాదావు 350 ఎకరాల్లో గోల్ఫ్, స్విమ్మింగ్ పూల్ వంటి సకల సదుపాయాలతో ఉండే క్లబ్ లో కొత్త రాయబారి ఎవరైనా వస్తే, గంటల వ్యవధిలో మెంబర్ షిప్ లభిస్తుంది. గత సంవత్సరం డిసెంబర్ లో బిసారియా పాక్ కు వెళ్లగా, ఇంతవరకూ ఆయనకు క్లబ్ సభ్యత్వాన్ని పాక్ ఇవ్వలేదు. ఇండియాలో గత సంవత్సరం మేలో పాక్ రాయబారిగా అబ్దుల్ బాసిత్ నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించిన సొహైల్ మొహమ్మద్ ను ఢిల్లీ శివారు ప్రాంతాలైన నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాలకు వెళ్లేందుకు అధికారులు అనుమతించని నేపథ్యంలోనే పాక్ ఇలా పగ తీర్చుకుంటోందని తెలుస్తోంది.

డీజిల్ కార్ల నిషేధాన్ని సమర్థించిన జర్మనీ కోర్టు

● కంగు తిన్న ఆటోమొబైల్ కంపెనీలు ● నగర, మునిసిపాలిటీల అధికారులకు కోర్టు గ్రీన్ సిగ్నల్




ఫ్రాంక్‌ఫర్ట్: వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు డీజిల్ కార్లపై నగరాలు నిషేధం విధించవచ్చని జర్మనీలోని ఓ అత్యున్నత కోర్టు తీర్పును వెలువరించింది. గాలి స్వచ్ఛతను కాపాడటం కోసం పాత, సరైన కండిషన్ లో లేని వాహనాలను స్థానిక అధికారులు బ్యాన్ చేయవచ్చని లీప్ జిగ్ లోని ఫెడరల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు తెలిపింది. కోర్టు నిర్ణయంతో ఇన్నర్ సిటీలలోని వాహనాల యజమానులతో పాటు, ఆటో ఇండస్ట్రీపై తీవ్ర ప్రభావం పడనుంది. డీజిల్ కార్లపై తనంతట తాను కోర్టు నిషేధం విధించనప్పటికీ, నిషేధం విధించే అధికారం స్థానిక నగర, మునిసిపల్ అధికారులకు ఉంటుందని స్పష్టం చేసింది. కొన్ని మినహాయింపులతో బ్యాన్ ను అమలు చేయవచ్చని... క్రమంగా ఆటంకాలన్నింటినీ తొలగించుకోవాలని సూచించింది. కోర్టు తీర్పుతో ఆటోమొబైల్ కంపెనీలు షాక్ తిన్నాయి. తమ వాహనాలకు విలువ లేకుండా పోతుందని డీజిల్ వాహనాల ఓనర్లు లబోదిబోమంటున్నారు. కోర్టు తీర్పుపై జర్మనీ ఛాన్సెల్లర్ ఏంజెలా మెర్కెల్ కూడా స్పందించారు. తీర్పు మొత్తం దేశానికి వర్తించదని... ఏ నగరమైనా లేదా మున్సిపాలిటీ అయినా దేనికది నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు. కోర్టు తీర్పు పట్ల పర్యావరణ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్‌లో 'మణిపాల్' పదిలం

● భారత్ నుంచి కేవలం ఆరు యూనివర్సిటీలే ● ర్యాంకును పెంచుకున్న మణిపాల్ వర్శిటీ ● ఫార్మసీ, ఫార్మకాలజీ సబ్జెక్టుల్లో మెరుగుపడ్డ ర్యాంకు ● 172వ స్థానంలో ఐఐటీ ఢిల్లీ ● మద్రాస్ ఐఐటీకి 264వ ర్యాంకు

బెంగళూరు: దేశంలోని అగ్రగామి హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌గా పేరొందిన మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ తాజాగా సబ్జెక్టుల వారీ వరల్డ్ యూనివర్శిటీ ర్యాకింగ్-2018లో తన స్థానాన్ని పదిలపరుచుకున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతమున్న ర్యాంకుకు మించి మరింత మంచి ర్యాంకునకు మణిపాల్ చేరుకున్నట్లు ప్రకటించింది. ఫార్మసీ, ఫార్మాకాలజీ సబ్జెక్టులో 251-300 మధ్య ర్యాంకును దక్కించుకున్నట్లు వెల్లడించింది. గతంలో మహే భారత్ లోని అగ్రగామి ప్రైవేటు హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌గా నమోదవగా, ఈసారి ర్యాంకింగ్ లిస్టులో పేరు నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా మణిపాల్ అకాడమీ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ వినోద్ భాట్ మాట్లాడుతూ మణిపాల్ అంతర్జాతీయ యూనివర్శిటీల స్థాయిలో సబ్జెక్టుల పరంగా ర్యాంకు సంపాదించుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.

గ్లోబల్ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో మన యూనివర్సిటీలు చాలా తక్కువగా చోటు దక్కించుకున్నాయి. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీస్ ర్యాంకింగ్స్ 2018లో టాప్-400లో కేవలం భారత్ నుంచి కేవలం ఆరు యూనివర్సిటీలు మాత్రమే ఉన్నాయి.



వీటిలో ఐదు ఐఐటీలే. కేవలం ఒక్క యూనివర్సిటీ మాత్రమే నాన్-ఐఐటీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. అది కూడా బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ). ర్యాంకింగ్స్‌లో టాప్ భారత యూనివర్సిటీగా ఉన్న ఐఐటీ-ఢిల్లీ, 172 స్థానాన్ని దక్కించుకుంది. గతేడాది దీని ర్యాంక్ 185. జాబితాలో ఉన్న ఇతర యూనివర్సిటీలు ఐఐటీ-బొంబై 179వ ర్యాంకును, ఐఐఎస్‌సీ 190వ ర్యాంకును, ఐఐటీ-మద్రాసు 264 ర్యాంకును, ఐఐటీ-కాన్పూర్ 293 ర్యాంకును, ఐఐటీ ఖరగ్‌పూర్ 308 ర్యాంకును సొంతం చేసుకున్నాయి. ఐఐటీ-బొంబై ర్యాంకింగ్ గతేడాది కంటే దాదావు 40 స్థానాలు పైకి ఎగబాకింది. అయితే రెండేళ్ల పాటు పైకి ఎగిసిన ఐఐటీ-మద్రాసు ర్యాంకింగ్ 2018లో 15 స్థానాలు పడిపోయింది. గతేడాది ఐఐటీ-మద్రాసు ర్యాంకింగ్ 249.

క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ప్రతేడాది విడుదల అవుతాయి. మొత్తంగా ఈ ర్యాంకింగ్స్‌లో టాప్-3 బెస్ట్ వర్సిటీలుగా మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ యూనివర్సిటీలు చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ నుంచి ఇంజనీరింగ్, టెక్నాలజీ యూనివర్సిటీలు మంచి ప్రదర్శన కనబర్చినట్టు తెలిసింది.

బిజినెస్

అకాడమీ అవార్డులలో కీర్తిలాల్, పిఎంజెలకు స్థానం



హైదరాబాద్: ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే అంతర్జాతీయ స్థాయి 90వ అకాడమీ అవార్డు(ఆస్కార్)లలో నగరానికి చెదిన ప్రముఖ కీర్తిలాల్ జ్యూలయరీస్, పీఎంజే జ్యూలయరీస్‌కు భాగస్వామ్యం దక్కింది. లాస్‌ఏంజిల్స్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ఎంపికచేసిన డైజైన్‌తో కూడిన డైమండ్ నగలను మోడల్స్ ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఫరెవర్ మార్క్ డైమండ్స్ ప్రసిడెంట్ సచిన్ జైన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత డైమండ్ డిజైన్లకు ఇప్పుడు గొప్ప గుర్తింపు లభించింది. మా భాగస్వాముల సహకారంతో అద్భుతమైన డిజైన్లతో కూడిన నగలను రూపొందిస్తున్నాం. రాబోయే 90వ ఆకాడమీ అవార్డులలో మేము రూపొందిస్తున్న నగలకు మరిం ఘనత చేకూరనుందన్నారు.

మానసిక సమస్యలకు నిఖిల్ చాంద్వానీ పరిష్కారం



హైదరాబాద్: ప్రముఖ రచయిత, మానసినశాస్త్రవేత్త నిఖిల్ చాంద్వానీ తానొక్కడే 93 వేలకు మించిన యువత, వృద్ధుల ఆత్మహత్యలు, మానసిక వత్తిడి లాంటి సమస్యలను చక్కని పరిష్కారం చూపారు. నిఖిల్ చాంద్వానీ ఫౌండేషన్ తరపున పలువురు రచయితల సహకారంతో యువత మానసిక సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నారు. చాలామంది యువత జీవితంలో ఫెయిల్ అయ్యామని భావిస్తూ ఆత్మహత్యలకు పాల్పడటం లాంటివి చేస్తుంటారని వీరిని ఇలాంటి ఆలోచనల నుంచి తప్పించేందుకు ఈ ఫౌండేషన్ కృషి చేస్తుంది. సానుకూల దృక్పథం కలిగివుండటం ద్వారా జీవితంలో అనేక సమస్యలను అధిగమించవచ్చిన నిఖిల్ సూచిస్తున్నారు.

మెన్స్ ప్రీమియం రేంజ్ ప్రవేశపెట్టిన బాటా



హైదరాబాద్: ప్రముఖ బాటా సంస్థ తాజాగా మెన్స్ ప్రీమియం రేంజ్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. పురుషులు మరింత హుందాక కనిపించేందుకు ఇవి దోహదపడతాయని సంస్థ పేర్కొంది. తాజాగా విడుదల చేసిన యూరోపియన్ కలెక్షన్స్ పురుషులను మరింత ఆకట్టుకుంటాయని సంస్థ తెలిపింది. ముఖ్యంగా పార్టీలుక్ కోసం వీటిని ఉపయోగించేలా రూపొందించినట్లు తెలిపింది. వీటిలో అంబాసిడర్ శ్రేణి బ్లాక్, బ్రౌన్, నావీ, బర్గండీ రంగుల్లో లభిస్తుందని, అలాగే క్యాజువల్స్ బ్లూ, బ్రౌన్ రంగుల్లో లభ్యమవుతాయని పేర్కొంది. అలాగే ఈ శ్రేణిలో ఆఫీస్‌వేర్ కూడా ఉన్నాయని ఇవికూడా వినియోగదారులకు అందుబాటు ధరల్లో నే ఉన్నాయని సంస్థ తెలిపింది.

11న క్యాన్స్‌పై అవగాహనకు పింక్‌థాన్



హైదరాబాద్: ప్రముఖ బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో కలర్స్ పింక్ థాన్ నిర్వహిస్తున్నట్లు కలర్స్ సంస్థ తెలియజేసింది. మార్చి 11న ఫక్రుద్దీన్‌గుట్టలో క్యాన్స్ షెరోట్రెక్ పేరిట ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని లాంక్ హిల్స్ వరకూ ఇది కొనసాగుతుందని పేర్కొంది. అలాగే దేవనార్ బ్లయిండ్ స్కూలు విద్యార్థినులకు క్యాన్స్‌పై అవగాహనకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమంలో క్యాన్సతో బాధపడుతున్న 50కి మించిన బాధితులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పింక్‌థాన్ వ్యవస్థాపకులు మోడల్ మిలింద్ సోమన్ మాట్లాడుతూ ఈ సారి వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, తొలిసారిగా అంధులకు క్యాన్సర్‌పై అవగాహనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సెల్ సేవల కోసం విమాన ప్రయాణికుల డిమాండ్

న్యూఢిల్లీ: దేశంలోని విమాన ప్రయాణికులు తమ విమాన ప్రయాణాల్లో మొబైల్ వినియోగాన్ని విస్తృతంగా వినియోగించాలని కోరుకుంటున్నారని ఐటీ సంస్థ ఎస్‌టీటీఎ వెల్లడించింది. ఎయిర్‌పోర్ట్ వరల్డ్ భాగస్వామ్యంతో నిర్వహించిన 2017 ఎస్ఐటీఎ పాసింజర్ ఐటీ ట్రెండ్స్ విడుదల చేసిన గ్లోబల్ సమీక్షలో దీనికి సంబంధించిన పలు విషయాలు వెల్లడయ్యాయి. కాగా భారతదేశంలోని విమానయాన ప్రయాణికుల సాంకేతికత వినియోగం చెక్ ఇన్ లో 87శాతం, బుకింగ్‌లో 52శాతం వృద్ధి చెందిదని తేలింది. విమిన ప్రయాణికులు నూతన మొబైల్ సేవలను కోరుకుంటుండగా, 83శాతం మంది వారు మొబైల్స్‌లో ఫ్లయిట్ అప్‌డేట్‌లను తెలుసుకోవాలని కోరుకుంటున్నారని ఈ సర్వేలో వెల్లడైంది.

ఆ మూడు రాష్ట్రాల్లో గెలుపెవరిదో?

నేడు నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మేఘాలయా, త్రిపురలలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఆమూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మార్చి 3న అంటే శనివారం వెలువడనున్నాయి. మరి ఇక్కడ కమలం వికసిస్తుందా? వామపక్షం నెగ్గుతుందా? లేదా హస్తం నిలబడుతుందా? అనేది తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే. త్రిపురలో ఫిబ్రవరి 18న, మేఘాలయా, నాగాలాండ్‌లలో ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగింది. మూడు రాష్ట్రాల్లోనూ 60 చొప్పున అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అయితే వేర్వేరు కారణాలతో మూడింటిలోనూ 59 స్థానాలకే పోలింగ్ జరిగింది. నేడు ఉదయం 8 గంటల నుంచి వోట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఫలితాల నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మేఘాలయాలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ సారి కూడా అధికారంలోకి వస్తే ముచ్చటగా మూడోసారి మేఘాలయా పీఠాన్ని దక్కించుకోనుంది. దీంతో ఈ ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది హస్తం పార్టీ. అటు నాగాలాండ్‌లో 2003 నుంచి నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌ఎఫ్‌పీ) పార్టీనే అధికారంలో ఉంది. 2008లో ఇక్కడ రాజకీయ సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో మూడు నెలల పాటు రాష్ట్రపతి పాలన విధించారు. అయినప్పటికీ ఆ తరువాత కూడా ఎన్‌ఎఫ్‌పీనే అధికారంలోకి వచ్చింది. మరి నాలుగోసారి ఆ పీఠాన్ని దక్కించుకుంటుందో లేదో చూడాలి. ఇక మూడో రాష్ట్రమైన త్రిపురలో లెఫ్ట్ ఫ్రంట్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఇక్కడ గత 25 ఏళ్లుగా సీపీఎం నేతృత్వంలోని వామపక్ష కూటమే అధికారంలో ఉంది. పాతికేళ్ల సామ్రాజ్యాన్ని నిలుపుకునేందుకు వామపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. వరుసగా ఆరోసారి గెలిచి రికార్డు సాధించాలని ఉవ్విళ్లూరుతున్నాయి.

బిజెపి వైపే ఎగ్జిట్ పోల్స్: ఇది ఇలా ఉండగా, ఎగ్జిట్ పోల్స్ మాత్రం భారతీయ జనతా పార్టీ వైపే మొగ్గు చూపుతున్నాయి. త్రిపులో వామపక్షాలను గద్దె దించి బిజెపి అధికారంలోకి వస్తుందని చెబుతున్నాయి. ఇక నాగాలాండ్‌లో బిజెపి- ఎన్‌డీపీపీ కూటమి గెలిచే అవకాశాలు ఉన్నాయని సూచించాయి. మేఘాలయాలో హంగ్ ఏర్పడుతుందని, అయితే అక్కడ కూడా బిజెపి తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోబోతున్నదని సూచించాయి. ఇప్పటికే అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో అడుగు పెట్టి చరిత్ర సృష్టించిన బిజెపి ఆ మూడు రాష్ట్రాలతో ఈశాన్యంలోనూ విస్తరించాలని చూస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యూహాలు కూడా రచించి ఆచరణలో పెట్టింది. మరి ఈ పోటీలో ఎవరు నిలుస్తారో శనివారం వరకు దాగా ఆగాల్సిందే.

టాలీవుడ్‌లో ముదురుతున్న వివాదం

- నిలిచిన సినిమాల ప్రదర్శన
- ఆగిన ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్
- దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నడూ లేని స్థితి
- ప్రాంతీయ భాషా చిత్ర పరిశ్రమకు గడ్డు కాలం
- వీపీఎఫ్ తగ్గించేందుకు ససేమిరా అన్న డిజిటల్ సంస్థలు
- చిత్రాల ప్రదర్శననే నిలిపివేసిన నిర్మాతలు
- నిలచిన అడ్వాన్స్ బుకింగ్స్



హైదరాబాద్ : చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. వీపీఎఫ్ ఫీజులు రద్దు చేయాలనే డిమాండ్‌తో శుక్రవారం నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో థియేటర్ల బంద్‌కు పిలుపు ఇచ్చిన నిర్మాతలు తెలుగు రాష్ట్రాల్లో వారం రోజుల పాటు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లైన క్యూబ్, యూఎఫ్‌వో, పీఎక్స్‌డీ సంస్థలకు కంటెంట్ నిలిపివేశారు. దీంతో సాధారణ థియేటర్లతో పాటు మల్టీప్లెక్స్‌ల్లోను శుక్రవారం సినిమాల ప్రదర్శన నిలచిపోయింది. తెలుగు రాష్ట్రాల్లోని 1700 థియేటర్లతో పాటు హైదరాబాద్‌లోని 250కి పైగా థియేటర్ల యాజమానులు నిర్మాతల డిమాండ్లకు మద్దతు ప్రకటిస్తూ బంద్ పాటించారు. థియేటర్ల ముందు పోస్టర్లు అంటించి ప్రేక్షకులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనితో థియేటర్లన్నీ వెలవెల బోయాయి. వర్చువల్ ఫీజు రద్దు చేయడంతో పాటు ప్రకటనల నిడివి తగ్గించడం, ప్రతి ఆటకు రెండు కొత్త సినిమాల ప్రచార చిత్రాలను ఉచితంగా ప్రదర్శించాలనే డిమాండ్లతో నిర్మాతలు బంద్‌కు పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు దిగిరాకపోవడంతో నిరవధికంగా థియేటర్లు బంద్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. ఈ మేరకు థియేటర్ల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం సినిమాల ప్రదర్శన నిలిపివేత కారణంగా ఒక్కో థియేటర్ కనిష్ఠంగా రూ. 50 వేల వరకు నష్టపోవాల్సి వచ్చిందని ఎగ్జిబిటర్లు వాపోతున్నారు. నిర్మాతలు, డిజిటల్ సర్వీసుల మధ్య నెలకొన్న సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎగ్జిబిటర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. మరో వైపు తమిళనాడు, కర్నాటక, కేరళలో థియేటర్ల బంద్ పాక్షికంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నిర్మాతల డిమాండ్లపై డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయకపోవడం గమనార్హం.

నిలిచిన సినిమాల ప్రదర్శన... ఆగిన ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్... దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నడూ లేని స్థితి!


దక్షిణాది రాష్ట్రాల్లో తెలుగు చిత్ర పరిశ్రమ ఎన్నడూ లేనంత గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరుకు నిరసనగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ చిత్రాల ప్రదర్శన శుక్రవారం ఉదయం నుంచి నిలచిపోయింది. వీపీఎఫ్ (వర్చువల్ ప్రింట్ ఫీజ్)ను తగ్గించాలని డిమాండ్ చేస్తున్న నిర్మాతలు క్యూబ్, యూఎఫ్‌ఓ వంటి డిజిటల్ సేవా సంస్థలు దిగిరాకపోవడంతో సినిమాలనే నిలిపివేయాలన్న సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆంగ్ల చిత్రాలకు ఎటువంటి వీపీఎఫ్ వసూలు చేయని సంస్థలు ప్రాంతీయ చిత్రాలపై మాత్రం భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తుండడాన్ని దక్షిణాది నిర్మాతల మండలి తప్పు పట్టుతోంది. ఇక సమ్మె అనివార్యమని తేలడంతో, పలు చిత్రాల ముందస్తు బుకింగ్స్ నిలిచిపోయాయి. బుక్‌మైషో, ఈజీ మూవీస్, టిక్కెట్ అడ్డా వంటి వెబ్‌సైట్లు అడ్వాన్స్ బుకింగ్స్‌ను నిలిపివేశాయి. దీంతో ఇటీవల విడుదలైన 'స్కెచ్', 'అ', 'తొలిప్రేమ', 'ఛలో' వంటి చిత్రాల కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడింది. ఇక తొలుత హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను ప్రదర్శించేందుకు ఓకే చెప్పిన నిర్మాతల మండలి ఇప్పుడు వారితోనూ మాట్లాడగా, ఆ సినిమాలను కూడా ప్రదర్శించరాదని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

టాలీవుడ్ ఒంటరి

చక్కగా సినిమాలు ప్రదర్శిస్తున్న తమిళనాడు, కర్నాటక, కేరళ!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో టాలీవుడ్ ఒంటరైపోయింది. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలైన యూఎఫ్‌ఓ, క్యూబ్ తదితర సంస్థల వసూలు చేస్తున్న ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల మూసివేత నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లోని సినిమా హాల్స్ అన్నింటి ముందూ శుక్రవారం సినిమాల ప్రదర్శన ఉండదని, ముందస్తుగా టిక్కెట్లు తీసుకున్న వారికి డబ్బులు వెనక్కు ఇస్తామన్న బోర్డులు వెలువగా, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల్లో మాత్రం థియేటర్ల యాజమాన్యాలు మామూలుగానే సినిమాలను ప్రదర్శించుకుంటున్నాయి. ఇదే సమయంలో డిజిటల్ కంపెనీలకు వ్యతిరేకంగా తాము నిరసన ప్రదర్శనలు మాత్రం నిర్వహిస్తామని, థియేటర్లు బంద్ చేస్తే, ఎంతో మంది చిన్న నిర్మాతలు తీవ్రంగా నష్టపోతారని కోలీవుడ్, మాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్, విశాఖ, విజయవాడ తదితర నగరాల్లోని మల్టీ ప్లెక్స్‌ల్లో చిత్రాల ప్రదర్శనపై సందిగ్ధత నెలకొంది.

నటిని టచ్ చేద్దామని ఆమె గదిలో మూడు రోజులు...



లాస్ ఏంజెల్స్ : ఇప్పటి వరకు పురుషులు స్త్రీలను వేధించడం చూశాం. అయితే, ఓ మహిళ కూడా మరో మహిళను లైంగికంగా వేధిస్తుందని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ అనుభవం కూడా ఓ ప్రముఖ హాలీవుడ్ నటి ఎదుర్కోవాల్సి వచ్చింది. పమీలా ఆండర్సన్ ప్రముఖ కెనడియన్ అమెరికన్ నటి పైగా మోడల్. ఆమెకు ఓ అతిథి బస గృహం ఉంది. 2001లో ఒకసారి వైద్యం చేయించుకునేందుకు ఆమె తల్లిదండ్రులు వస్తున్నందున వారి కోసం ఆ ఇంటిని శుభ్రం చేసేందుకు వెళ్లింది. అయితే, తన పడక గదిని శుభ్రం చేసేందుకు వెళ్లగా అందులో ఓ మహిళ తనకు ఇష్టమైన, తాను ధరించే బే వాచ్ స్విమ్ సూట్‌ను ధరించి కనిపించింది. దాంతో ఆమె ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అయితే, తనను చూసి భయపడవద్దని, తాను అల్లరి చేసేందుకు రాలేదని, తాను కేవలం ఆమెను స్పృశించేందుకే వచ్చానని చెప్పింది. టచ్ చేసేందుకు వచ్చినంత మాత్రాన తనను లెస్బియన్ అనుకోవద్దని చెప్పింది. దాంతో ఒక్కసారిగా పమీలాకు చెమటలు పట్టాయి. 'నిన్ను ఓసారి టచ్ చేసి వెళ్లేందుకే నేను ఈ ఇంటిలోకి రహస్యంగా చొరబడ్డాను. మీరు ఒక్క రోజైనా రాకపోతారా అని మీరు ధరించే స్విమ్ సూట్‌ను వేసుకొని మూడు రోజులుగా ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్నాను' అని ఆమె చెప్పింది. దాంతో అప్పటికే తన ఇద్దరు బిడ్డలతో వచ్చిన పమీలా ఆ కొత్త మహిళ బహుశా ఓ సైకో అయి ఉంటుందని భయపడి తన సెక్యూరిటీని అలర్ట్ చేసింది. దాంతో వారు ఆమెను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అయితే, పోలీసుల విచారణలో కూడా పమీలాకు హానీ చేయడానికి వచ్చినట్లు రుజువు కాలేదు.

కేవలం వెర్రి అభిమానంతోనే ఆమె ఇంటిలోకి చొరబడినట్లు పోలీసులు గుర్తించారు. అయితే, ఆ సంఘటన మాత్రం తనను భయపెట్టిందని, ఇప్పటికీ గుర్తు వస్తే భయపడుతుంటానని ఓ మీడియాకు ఓ లేఖ ద్వారా ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

హోదా ఇవ్వాల్సిందే



ఒక్కటే చాలదు, దాని తోపాటు చట్టంలో మిగిలిన అన్నీ కూడా చేయా లన్నారు. అప్పుడే ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా నిలదొ క్కుకోగలదన్నారు. రైల్వే జోన్,కడప స్టీల్, ఆర్థికలోటు, రాజధాని వంటివి వదిలేసి హోదా ఒక్కటే అడగడం కరెక్ట్ కాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోయడం,టిడిపి నాయకత్వమార్పిడి,రాష్ట్ర విభజన,ఇప్పుడు ఈ సంక్షోభం ఎదుర్కొంటున్నామన్నారు. బిజెపి రాయలసీమ డిక్లరేషన్ పై ముఖ్యమంత్రి చంద్ర బాబు మండిపడ్డారు. కేంద్రాన్ని నిధులు అడగ కుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు పెడతారా అన్నారు. సంప్రదింపులలో అలక్ష్యం చేయలేదు, నిన్న కూడా సంప్రదింపులు జరిపామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే మనకు ముఖ్యం,ప్రజా ప్రయోజనాలపై రాజీపడే ప్రసక్తే లేదన్నారు. హోదా ఇచ్చి, వాళ్లు ఇంకేమీ ఇవ్వకపోతే రాష్ట్రం నష్టపోతుందన్నారు. ప్రజల మనోభావాలు గౌరవించాలి,వారు అడిగేది ఇవ్వాలి,ఆ బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. నేను పుట్టుకతోనే రాజకీయ నాయకుడిని, నేను పుస్తకాలు రాసుకోవడానికి సిద్ధంగా లేనన్నారు. ఆర్థికలోటు భర్తీకి ఫార్ములా ఇచ్చామన్న కేంద్రం వాదనపై ముఖ్యమంత్రి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఏం ఫార్ములా ఇచ్చారు?వాళ్లిచ్చిన ఫార్ములా ఏమిటి? మేము అడగడం ఏమిటి? ఎంత ఇవ్వాలో అంత ఇవ్వాలిగాని మీరే చెప్పండి అనడం కరెక్ట్ కాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌కు విశ్వసనీయత లేదు,నాటకాలు ఆడుతోందనేది ప్రజల్లోకి వెళ్లిందన్నారు. టిడిపి చిత్తశుద్ధితో పోరాడుతోందనే సానుభూతి ప్రజల్లో ఉందన్నారు. విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలు బలహీన పడ్డాయన్నారు. 42ఎంపీలు ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి లబ్ధి చేకూర్చామన్నారు. ఇప్పుడు జాతీయ పార్టీల తోడ్పాటుతోనే రాష్ట్ర ప్రయోజనాలు సాధించగలిగే పరిస్థితి వచ్చిందన్నారు సీఎం.

ఐరోపాను వణికిస్తున్న 'బీస్ట్ ఫ్రమ్ ద ఈస్ట్'



లండన్ : హిమపాతం ఐరోపా దేశాలను వణికిస్తోంది. సైబీరియా నుంచి తరుముకు వచ్చే అతిశీతల పవనాలు ఐరోపా దేశాలను వణికిస్తున్నాయి. ఈ శీతల గాలులను బ్రిటన్‌లో 'బీస్ట్ ఫ్రమ్ ద ఈస్ట్' అంటారు. వీటినే నెదర్లాండ్స్‌లో' సైబీరియన్ బియర్' అని, స్వీడన్‌లో 'స్నో కేనన్' అని పిలుస్తారు. వీటి ప్రభావంతో ఐర్లాండ్‌లో రికార్డు స్థాయిలో హిమపాతం కురుస్తుందని వాతావరణ సంస్థలు హెచ్చరించాయి. వీటి ధాటికి స్కాట్‌లాండ్‌లోని గ్లాస్గో విమానాశ్రయం మూతపడిందంటే హిమపాతం తీవ్రతను అంచనా వేయవచ్చు. ఈ హిమపాతం ధాటికి గత వారం రోజుల్లో 48 మంది మృతి చెందినట్లు గణాంకాలు చెబుతున్నాయి. హిమపాతం తీవ్రతకు పోలండ్ (18), చెక్ రిపబ్లిక్ (6), లిథుయేనియా (5), ఫ్రాన్స్ (4), స్లొవాకియా (4), ఇటలీ (2), సెర్బియా (2), రొమేనియా (2), స్లొవేనియా (2), స్పెయిన్ (1), బ్రిటన్ (1), నెదర్లాండ్స్ (1)లలో మృతులు పెరుగుతున్నారు. ఈ హిమపాతం మరిన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు తెలిపాయి. దీని ధాటికి ఆరుబయట నిద్రించే గూడు లేని పేదలు గడ్డకట్టి మరణిస్తున్నారని వార్తలు వస్తున్నాయి.

మాట్లానాడుకుందాం

చంద్రబాబుకు అమిత్ షా ఫోన్



విజయవాడ: శుక్రవారం నాడు అమరావతిలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగిన కొద్దిసేపటికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా స్వయంగా ఫోన్ చేసి చంద్రబాబు ఆగ్రహాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. విషయం తెలిసిందే. మరో మూడు రోజుల్లో బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిపి, ఏపీకి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయానికి నిరసనగా పార్లమెంటు సమావేశాల్లో పెద్ద ఎత్తున నిరసన తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి భారతీయ జనతా పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా ఫోన్ చేశారు. విభజన సమస్యలపై చర్చిద్దామని అమిత్ షా అన్నారు. దీంతో ఈ నెల 5న తాము కేంద్ర మంత్రి సుజనా చౌదరి బృందాన్ని చర్చలకు పంపుతామని చంద్రబాబు నాయుడు చెప్పారు. హామీల సాధన విషయంలో తాము రాజీపడబోమని అమిత్ షాకు చంద్రబాబు తెలిపారు. తాము ప్రజల డిమాండ్ కోసమే పోరాడుతున్నామని స్పష్టం చేశారు.

10 మంది మావోల ఎన్‌కౌంటర్



న్యాయవిచారణకు ఆదేశించాలని శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలుచేశారు. ఏం జరిగింది?


పోలీసులు అందించిన సమాచారం ప్రకారం.. చర్ల మండలం తొండపాల్ సమీపంలో మావోయిస్టులు సమావేశం జరుపుతున్నారన్న సమాచారంతో గ్రేహౌండ్స్-ఈవోఎస్ బలగాలు అటుగా కదిలాయి. బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు.. ఒక్కసారిగా కాల్పులు మొదలుపెట్టారు. పోలీసు బలగాలు కూడా ఎదురుకాల్పులు చేశాయి. ఈ క్రమంలో 10 మంది మావోయిస్టులు, గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ మరణించారు. ఘటనా స్థలి నుంచి ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాదీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృాఎతదేహాలను భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మొత్తం 10 మంది మావోయిస్టులు మృతి చెందటంపై గిరిజన గ్రామాలన్నీ ఒక్కసారిగా హులిక్కి పడ్డాయి. ఈ సంఘటనలో ఒక ఎకె47 5 ఇన్‌సాస్ రైఫిల్స్, 1 ఎస్ఎల్ఆర్ 2 సింగిల్‌బోర్ రైఫిల్స్ ఒక పిస్టల్, 3 క్లైమోర్ మైన్స్, 6 రాకెట్ బాంబ్‌లు,2పోలార్ ప్లేట్స్, 41వేల రూపాయాలు, పార్టీ సాహిత్యం, లభ్యమైనట్లు ఎస్పీ తెలిపారు. మృతదేహాలను సంఘటనా స్థలం నుంచి హెలికాప్టర్ ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఇది ఎన్‌కౌంటర్ కాదని పోలీసులు మావోయిస్టులను పట్టు కుని పోయి చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని విరసం నేత వరవరరావు ఆరోపించారు. ఈ ఎన్‌కౌంటర్‌పై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. పోస్టు మార్టంను వరంగల్ యంజియంలో నిర్వహించాలని పీటిషనర్ రఘునాథ్ కోరా రు. అయితే భద్రాచలం ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించటంతో పాటు పోస్టుమార్టం అంతా విడియో రికాడ్డు చేయాలని ఇద్దరు డాక్టర్ల చేత పోస్టు మార్టం చేయించాలని, ఇద్దర పోరెన్సిక్ నిపుణుల కూడా ఉండాలని హైకోర్టు ఆదేశించింది. మృత దేహాలను వారి బంధువులకు అప్పగించాలని వారికి అప్ప గించే వరకు ఆస్పత్రిలో భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది.

పాత్రలో లీనమై ప్రాణాలు కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొన్నాను: కంగన



ముంబయి : 'మణికర్ణిక' సినిమా వల్ల తన ప్రాణాలే కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురైందని ప్రముఖ బాలీవుడ్ నటి కంగనా రనౌత్ తెలిపింది. రాజస్థాన్‌లోని బికనీర్‌లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తుండగా, ఇందులో ఆమె టైటిల్ రోల్ పోషిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా గురించి ఆమె మాట్లాడుతూ, యుద్ధ నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని చెప్పింది. ఈ పాత్ర తనకు సవాల్ వంటిదని తెలిపింది. ఈ సినిమా షూటింగ్ సమయంలో చాలా సార్లు తాను ప్రమాదాలకు గురయ్యానని చెప్పింది. పాత్రలో లీనమై ప్రాణాలు కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొన్నానంటే షూటింగ్ ఎలా సాగుతోందో ఊహించుకోవచ్చని కంగనా రనౌత్ తెలిపింది.

ప్రజలకు న్యాయం చేస్తా



జిల్లాలోకి అక్కడి నుంచి అనంతపురంజిల్లా, అక్కడి నుంచి చిత్తూరుజిల్లా మీదగా అక్కడి నుంచి నెల్లూరుజిల్లాలో పూర్తిచేసుకొని ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఈ పాదయాత్ర కొనసాగుతోంది. రాయలసీమలోని అన్ని జిల్లాలలో పాదయాత్ర పూర్తిచేసుకొన్న విషయం తెలిసిందే. అయితే సీమ జిల్లాలలో వై.ఎస్.జగన్‌కు ఏ విధంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అదే తరహాలో నెల్లూరుజిల్లాలోనూ ప్రస్తుతం యాత్ర కొనసాగుతున్న ప్రకాశంజిల్లాలోనూ యాత్ర ప్రజల నుంచి అదే తరహా స్పందన వస్తోంది. ఇడుపుల పాయ నుంచి ప్రారంభించిన ప్రజా సంకల్పయాత్ర ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో వందో రోజుకు చేరుకోనున్నది. వై.ఎస్.జగన్ పాదయాత్ర బుధవారంనాడు వందో రోజుకు చేరుకోవడంతో వైసీపీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

టీడీపీ పొత్తు టీఆర్‌ఎస్‌తోనా?

అంటున్నారు. టీఆర్ఎస్ అంగీకరిస్తే అన్ని రకాలుగా సాయం అందుతుందని, అప్పుడు కొన్ని సీట్లు గెలుచుకునేందుకు అవకాశం ఉంటుందని ఆశిస్తున్నారు. టీడీపీ తెలంగాణ నేతల్లో అంతర్గతంగా మరో వాదన కూడా వినిపిస్తోంది. టీఆర్ఎస్‌తో పొత్తుకు ఇప్పటికే పునాదులు పడ్డాయని, దీంతో పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలనుకున్న ఇద్దరు, ముగ్గురు నేతలు తమ అభిప్రాయాన్ని విరమించుకున్నారని కూడా అంటున్నారు. ఇదిలా ఉండగా వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో అడ్రస్‌లేని టీడీపీతో పొత్తు ఉండదని, ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తామన్న ధీమాను కొంతమంది టీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేయడం గమనార్హం.

ఏపీలో ఎవరితో....

మరోవైపు ఏపీలో టీడీపీ ఎవరితో పొత్తు ఉంటుందన్న ఆసక్తి నేతలు కనబరుస్తున్నారు. బీజేపీతో దోస్తీ కట్ చేసిన టీడీపీ పవన్‌తో కలిసి పోటీ చేస్తుందని కొంతమంది పేర్కొంటున్నారు. అయితే పవన్‌తో పొత్తు పెట్టుకుంటే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్ని గంపగుత్తగా వైసీపీకి వెళ్లే అవకాశం ఉందని, దీంతో లాభం కన్న నష్టమే ఎక్కువని కొంతమంది ఏపీ నేతలు పెదవి విరుస్తున్నారు.



కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఓటమి ఖాయమనే స్పష్టమైన అంచనాలు వస్తే మాత్రం తమ నాయకుడు కీలక నిర్ణయం తీసుకుంటారని, రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలసి వెళ్లినా ఆశ్చర్యం లేదని కొంతమంది ముఖ్యనేతలు తెలిపారు.

'ఆలస్యంగా నిద్ర లేస్తుంది, వంట సరిగా చేయదు' అంటూ విడాకులు కోరిన భర్త



ముంబయి : ఆలస్యంగా నిద్ర లేస్తుందని, ఇంటి పనులు సక్రమంగా చేయడం లేదని భార్య నుంచి విడాకులు ఇప్పించాలని బొంబాయి హైకోర్ట్‌లో పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తికి న్యాయస్థానం అక్షింతలు వేసింది. ఆ వివరాల్లోకి వెళితే, ముంబయి శాంతాక్రజ్ ప్రాంతంలో భార్య, తల్లిదండ్రులతో నివసిస్తున్న వ్యక్తి తన భార్య నుంచి విడాకులిప్పించాలని బొంబాయి హైకోర్ట్‌లో పిటిషన్ వేశాడు. ఈ పిటిషన్‌లో తన భార్య ఉదయం ఆలస్యంగా నిద్ర లేస్తుందని, తనకు, తన తల్లిదండ్రులకు వండిపెట్టడం లేదని, చేసిన వంట రుచికరంగా ఉండడం లేదని ఆరోపించాడు. సాయంత్రం ఆరు గంటల తరువాత ఆఫీసు నుంచి ఇంటికి వస్తుందని, అలసటగా ఉందని కాసేపు నిద్ర పోతుందని, మళ్లీ రాత్రి 8.30 గంటల వరకు వంట ప్రారంభించదని, వంట చేయదని, తాను ఆఫీసు నుంచి ఆలస్యంగా ఇంటికి వస్తే కనీసం గ్లాసుడు మంచి నీళ్లు కూడా ఇవ్వదని ఆరోపించిన భర్త తన భార్య నుంచి విడాకులు ఇప్పించాలని కోరాడు. ఆయన ఆరోపణలకు ఆయన తండ్రి కూడా వత్తాసు పలకడం విశేషం. దీనితో న్యాయస్థానం ఆమె వివరణ కోరింది. తన భర్త తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని, ఉదయం ఆఫీస్‌కు వెళ్లే ముందే కుటుంబం మొత్తానికి వంట చేస్తానని చెప్పింది. ఎంత బిజీగా ఉన్నప్పటికీ కుటుంబ బాధ్యతలు చక్కగా నెరవేరుస్తున్నానని న్యాయస్థానానికి వివరించింది. ఆమె వాదనతో ఇరుగుపొరుగులు కూడా ఏకీభవించారు. దీనితో భర్తపై న్యాయస్థానం మండిపడింది. ఇంటి పనితో పాటు భార్య ఆఫీస్‌కు వెళుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించింది. ఆమె ఆఫీస్ నుంచి వచ్చేటప్పుడే ఇంటికి కావాల్సిన వస్తువులన్నీ తీసుకువస్తోందని, ఎంత పని ఉన్నా కుటుంబ సభ్యుల కోసం ఉదయం, సాయంత్రం వంట చేస్తోందని, అలాంటి భార్యను మంచి నీళ్లు ఇవ్వలేదని ఆరోపించడం సరి కాదని సూచించింది.

ఏ భర్త అయినా సరే, ప్రతిసారి భార్య నీళ్లు ఇవ్వాలని ఎదురుచూడడం సరి కాదని హితవు పలికింది. ఇలాంటి ఆరోపణలతో విడాకులు కోరడం సబబు కాదని ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

తెలంగాణకు 24, ఏపీకి 9 టిఎంసీలు



నీటిని తరలించుకుపోయేందుకు చేసిన ప్రయత్నాలను తెలంగాణ భగ్నం చేసింది.ఏ.పి.అవసరాలకోసం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను నష్టం కలిగించబోమని టి.ఎస్.స్పష్టం చేసింది.

మార్చి 20 వరకు సాగర్ మట్టం 520 అడుగులు ఉండేలా రెండు రాష్ట్రాలు అంగీకరించాయి.మార్చి చివరికి 515 అడుగుల నీటిమట్టం ఉండేలా ఒప్పందం కుదిరింది. ఇందుకుగాను శ్రీ శైలం నుంచి కృష్ణ జలాలను సాగర్‌కు తరలించేందుకు ఏ.పి.ఒప్పుకుంది.

రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలకు సంబంధించి మళ్లీ ఉత్తర్వులు జారీచేయాలని కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకున్నది. సాగర్ కనీస నీటి మట్టం తగ్గిపోతే గత సంవత్సరం తెలంగాణ ప్రజల తాగునీటి అవసరాలకు నీళ్ళందించలేక ఇబ్బందులు పడిన విషయాన్ని తెలంగాణ గుర్తు చేసింది. ఈ సారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా శ్రీశైలం నీరు విడుదల చేయాలని టి.ఎస్.కోరింది.వచ్చే ఆగస్టు వరకు తెలంగాణకు 46 టి.ఎం.సీల అవసరం ఉన్నట్టు ఈ సమావేశంలో టి.ఎస్.అధికారులు తెలిపారు. ప్రస్తుతం రబీ పంటకు సాగునీటిని అందించవలసి ఉందని కూడా తెలంగాణ వివరించింది. కె.ఆర్.ఎం.బి.సభ్య కార్యదర్శి పరమేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ, ఏ.పి.ఇరిగేషన్ ఈ.ఎన్. సి.లు మురళీధరరావు, వెంకటేశ్వర రావు,నాగార్జున సాగర్ సి.ఈ. ఎస్.సునీల్, కర్నూలు సి.ఈ.నారాయణ రెడ్డి,అంతరాష్ట్ర జలవనరుల సి.ఈ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఒకే రోజు భారీగా కందుల కొనుగోలు



ఇచ్చోడ: తెలంగాణవ్యాప్తంగా కందుల కొనుగోళ్లను నిలిపి వేస్తున్నట్లుగా మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ అధికారులు ప్రకటించారు. ఇచ్చోడలోని మార్కెట్‌యార్డుకు పెద్ద ఎత్తున వచ్చిన కందులను ఒకేరోజులో కొనుగోలు చేయాల్సి ఉండగా రాత్రంతా అధికారులు రైతుల కందులను కొనుగోలు చేశారు. అధికారులతో పాటుగా హమాలీలు, రైతులు తెల్లారే వరకు జాగారం చేయాల్సి వచ్చింది. తమ కందుల వద్ద రైతులు గత మూడు, నాలుగు రోజుల నుంచి కాపలా పడుకుని చలిలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, భోజనాలకు సైతం ఇబ్బందులు కలిగాయని వారు పేర్కొన్నారు. ఎట్టకేలకు తమ కందులను కొనుగోలు చేయడంతో ఊపిరిపీల్చుకున్నట్లుగా ఉందని పలువురు అన్నారు. యార్డులో బుధవారం ఉదయం నుంచి గురువారం తెల్లవారు జాము వరకు కందుల కొనుగోళ్లు జరిగాయి. ఇందులో 390 మంది రైతులకు సంబంధించిన దాదావు 4399 క్వింటాళ్ల కందులను కొనుగోలు జరిపారు. మార్కెట్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు కందుల కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఒకే రోజులో మొత్తం యార్డులో ఉన్న సరుకును కొనుగోలు చేయాల్సి ఉన్నందున రాత్రంతా డీసీఎం ఎస్ వారు కొనుగోళ్లు జరిపారని, ఇందుకు రైతులు సహకరించారని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. రెండు రోజులుగా కొనుగోలు చేయకపో వడంతో కుప్పలుగా పోసిన కందుల వద్దనే రైతులు పడిగావులు కాస్తున్నారు.

సుబాబుల్, జామాయిల్

రైతుల నిలువు దోపిడిపై యుద్ధానికి సన్నద్ధం

- సంఘంగా సంఘటితం : అన్ని పార్టీల రైతులతో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు
- రాజు అంటూనే రైతును దగా చేస్తున్నారు
- దళారుల, కాంట్రాక్టర్ల దోపిడిపై విమర్శలు
- బిపిఎల్ ఉద్యోగుల తీరుపైనా ఆగ్రహం
- ఫారెస్టు అధికారులపై ఘాటు విమర్శలు
- ఇచ్చిన హామీ నెరవేర్చకపోవటంపై గరం గరం
- దళారుల పక్షమా? రైతు పక్షమా? తేల్చుకోవాలి
- న్యాయమైన రేటు వచ్చేవరకు పోరాటం ఆగదు
- అవసరమైతే ఆమరణ దీక్ష



ఖమ్మం, సూర్యప్రతినిధి : సుబాబుల్, జామాయిల్ రైతుల నిలువు దోపిడిపై రైతాంగాం సంఘటితం అవుతుంది. భద్రాచలం పేపర్‌బోర్డు ద్వారా కొనుగొలు చేస్తున్న సుబాబుల్, జామాయిల్ కలపకు రేటు విషయంలో జరుగుతున్న మోసంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. ఒక్కసారిగా రేటు పడిపోవటం వారి ఆగ్రహనికి కారణమైంది. తాము కష్టపడి పండించిన కలప కు రేటు తక్కువగా ఇవ్వటంపై శుక్ర వారం ఖమ్మంలో సమావేశమైన రైతులు చర్చించుకున్నారు. దీనిపై పోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించుకున్నారు. పార్టీలకు అతీతంగా రైతులు కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. ఇందుకోసం రైతుల ఐక్య కార్యా చరణ ఏర్పాటు చేసుకు న్నారు. అన్ని పార్టీలకు చెందిన రైతులు రైతు సంఘాల ప్రతి నిధులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. గత 40 రోజులుగా జరుగుతు నన్న ఆందోళనను మరింత పదును పెట్టేందుకు కార్యా చరణ ప్రణాళిక రూపొం దిస్తున్నారు. రైతే రాజు అని ఊదర గొడుతున్న పాల కులు రైతులకు జరుగు తున్న అన్యాయలపై నోరు మెదపటం లేదని భగ్గు భగ్గు మంటున్నారు. బిపిఎల్ అధికారులు, ఉద్యోగులు, వ్యక్తిగత స్వారం కోసం రైతులను మోసం చేస్తుండ టాన్ని వారు తప్పుపడుతున్నారు. బిపిఎల్ సిబ్బంది తో కుమ్మక్కైన కాంట్రాక్టర్లు ఎలాంటి కష్టం లేకుండానే తమ చేతులకు మట్టి అంటకుండా టన్నుకు 600 రూపాయాలు అప్పనంగా కొట్టివేస్తున్నా చూస్తుండి పోతున్నారనే ఆరోపణలు న్నాయి. ఖమ్మం జిల్లాలో 36 వేల మంది రైతులు లక్షా 20 వేల ఎకరాల్లో సుబా బుల్ సాగు చేస్తుండగా మరో లక్షా 25 వేల ఎకరాల్లో జామాయిల్ సాగు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కటింగ్ చేసిన కలప ను భద్రాచలం పేపర్ బోర్డు కు తీసుకుని పోయి అక్కడ అమ్ముకుంటారు. 40 సంవత్సరాల క్రితం జలగం వెంగళరావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండగా ఇక్కడ బిపిఎల్ ప్రారంభమైంది. తొలుత రైతులు పేపరు బోర్డుకు అవసరమైన కలపను సాగు చేసేందుకు ముందుకు రాలేదు. బోర్డు అధికారులు గ్రామాలకు వచ్చి రైతులకు కలపసాగు అవశ్యకత, దానివలన రైతుకు వచ్చే లాభాలను గురించి వివరించి సాగుచే యించారు. ముందు ఎవరు ముందుకు రానప్పటికి నెమ్మదిగా ఆ వైపు రైతులు అడుగులు వేశారు. సాగవుతున్న పంట కొనుగోలు చేయటం బాగానే ఉన్నా దానిలోకి దళారీ వ్యవస్ద చొరబడింది. కాంట్రాక్టర్లు చేరారు. దీంతో రైతులను నిలువు దోపిడి చేయటం ప్రారంభమైంది. 2012లో టన్ను ధర 5600 రూపా యలు ఉండగా 2016 వచ్చేవరకు 3800 నుంచి 3400 రూపాయాలకు పడిపోయింది. 2018 నాటికి మరింత పడిపోయింది. ఫిబ్రవరి 9 నాటికి 2300 నుంచి 2400 రూపాయలకు మించి రావటంలేదని రైతులు అంటు న్నారు. ఇదేక్కడ న్యాయం, దేశంలో తయారు చేసే ప్రతి వస్తువు కు రేటు నిర్ణయించుకునే అధికారం యాజమానికే ఉందని ఒక్క రైతు మాత్ర ం తాను పండించిన పంటకు ఇతరులు రేటు నిర్ణయించాల్సి రావటం సిగ్గుచేటని రైతన్న లు మండిపడుతున్నారు. ఇదే కాలంలో పెట్రోల్ రేటు 2012లో లీటరు 55 రూపాయలు ఉండగా ఇప్పుడు 80 రూపాయల పైనే అమ్ముతున్నారని, మనం రోజు తినే ఉప్పులు, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటు తున్నాయని కాని తాము పండించిన వాటికి రేటు ఆరోజు కన్నా కిందకు దిగజా రటంపై రైతుల లబోదిబోమంటున్నారు. కమర్షియల్ క్రాఫ్ సాగు వదులుకుని కలప వేస్తే పెట్టుబడులు కూడా రావటంలేదని రైతులు వాపోతు న్నారు. తాము అనేక కష్టాలు, వ్యవప్రయాసలకోర్చి పంట పండిస్తే తాము నష్టాలు మూట కట్టు కుండుగా, ఈ పంటసాగుతో ఏలాంటి సంబంధంలేని దళారులు, కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇదేనా రైతే దేశానికి వెన్ను ఎముక, రైతే రాజు అనే మాటలకు అర్థాలు అంటు బోరుబోరున విలసిస్తున్నారు. దీనిపై స్పందించి చర్యలు తీసుకో వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంతో మీటింగ్ పెట్టి చేతులు దూలుపు కుందని విమర్శిస్తున్నారు. గతంలో సిర్పూర్, కాగజ్‌నగర్, మిల్లులు ఉండగా డిమాండ్ ఉండేదని వాటిని మూసి వేయటంతో ఇదే ఆధునుగా బావించిన బిపి ఎల్ రైతుల కడుపు కొడుతుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం మంత్రులతో మీటింగ్ పెట్టినా ప్రయోజన లేకుండా పోయిందని యాజమాన్యాన్ని పిలిచి ధర విషయంలో హెచ్చరిక చేయ్యాల్సిన ప్రభుత్వం మిన్నకుండి పోయిందని అధికార పార్టీకి చెందిన వారే కాంట్రాక్టర్లుగా ఉండటం ఇందుకు కారణామా? అనే అనుమానాలు వస్తున్నాయని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. మీరు దళారుల, కాంట్రాక్టర్ల పక్షమా? లేక రైతుల పక్షమా? తేల్చుకోవాలని హెచ్చరించింది. పక్కనే ఉన్న మహారాష్ట్రలో రైతులకు ధర నిర్ణయం కోసం ముగ్గరు మంత్రులతో కమిటీ వేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు మేలు చేసేందుకే ఈ ప్రభుత్వం ఉందని అందుకే రైతు సమితులు ఏర్పాటు అని ఊరురా తిరిగి చెబు తున్నా అందుకు తీసుకుంటున్న చర్యలు సూన్యమని వారు పేర్కొంటున్నారు. కంపెనీతో రైతులకు నేరుగా సంబంధం ఉండాలి గాని మధ్యలో ఈ కాంట్రా క్టర్లు ఎందుకు, దళారీలు ఎందుకు అంటు నిలదీస్తున్నారు. ఇక రవాణా చార్జీల వసూల్ చేసే విషయంలోనూ దగానే జరుగుతుందని 70 కి.మీ ఉన్న ఏన్కూరు నుంచి టన్నుకు 600 రూపాయలు వసూలు చేస్తుండగా కృష్ణా జిల్లా వత్స వాయి 140 కి.మీ ఉండగా అక్కడ నుంచి కూడా టన్నుకు 600 రూపాయాలే వసూల్ చేస్తున్నారని ఇది పచ్చిమోసం, దగాకాక మరే మిటని వారు ప్రశ్నిస్తు న్నారు. రాష్ట్రంలో మూత పడిన సిర్పూర్, కాగజ్ నగర్ మిల్లులు తెరిపిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము అష్టకష్టాలు పడి పేపర్ బోర్డు దగ్గరకు తీసుకుని పోయిన కలపను 4 రోజుల నుంచి 6 రోజుల వరకు బయటనే ఉంచటం వలన అది ఆరిపోయి కాటా తక్కువ వస్తుందని దీనివల్ల రైతులు నష్టాలు మూట కట్టు కోవాల్సి వస్తుందని రైతుల వాపోతున్నారు. గత 40 రోజులుగా రైతులు రేటు విషయంలో ఆందోళ నలు చేస్తున్నారు. కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు. గత రెండు రోజులుగా బిపిఎల్‌కు వచ్చే వాహనాలను నిలిపి వేయటం తో దిగి వచ్చిన యాజమాన్యం రైతు ప్రతినిధులతో మాట్లాడేందుకు అంగీకరిం చింది. ఈనెల 8న యాజమాన్య రైతులతో చర్చలు జరుపుతుంది.

దానిలో సానుకుల నిర్ణయం ఉంటే సరే సరి తేడావస్తే తడఖా చూపిస్తాం అని రైతు ప్రతిధిలు అంటు న్నారు. చర్చల్లో మేనేజ్‌మెంట్ దగ్గర సరిగా ఉండాలని, అదే సందర్భంలో దళారీలుగా, కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తు కోట్లాది రూపా యలు జేబులు నింపు కుంటున్న కృష్ణ, వంశీ, మల్లాది వాసులపై చర్యలు తీసుకో వాలని, లేకపోతే ఆమరణ దీక్షకైనా సిద్ధమేనని రైతు ప్రతినిధులు కుండబద్దలు కొడుతున్నారు. ఇప్పటికైనా బిపి యల్ యాజమాన్యం రైతులకు సరైన రేటు ఇవ్వకపోతే రైతులు చేపట్టే ఆందోళనలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సమస్యలు స్పందించకపోతే రైతు వ్యతిరేకతను మూటకట్టుకోవాల్సి వస్తుంది.

ఉద్యమకారులపై ఇప్పటి వరకు 800 పైగా కేసులు ఎత్తివేశాం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఉద్యమకారులపై ఇప్పటి వరకు 800 పైగా కేసులు ఎత్తివేసినట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సిం హ్మారెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం తిమ్మ రెడిపల్లి గ్రామ స్టేజి సమీపంలో టీఆర్‌ఎస్‌వి నాయకులు ఎన్. శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమాకారుడు డి. మహేం దర్ రెడ్డి విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మంత్రి మహేందర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యమ సమ యంలో ఇంకా ఏమైనా కేసులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఎత్తి వేస్తామని ప్రకటించారు. అదే విధంగా స్థానిక నాయకులపై ఇంకా ఉన్న కేసుల వివరాలు స్థానిక డియస్పీ ద్వారా పంపిస్తే ఉన్నతా ధికారు లకు కేసులు ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అదే విధంగా తెలంగాణ ఉద్య మంలో అమరులైన వారికి రూ.10 లక్షలు వారి కుటుంబాలకు ఇచ్చామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా కల్పించ మన్నారు. ఇంకా ఏవరికైన పరిహారం అందకుంటే అందేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన మహేందర్ రెడ్డి కుటుంబానికి కూడా రూ.10లక్షలు అందజేసినట్లు ఆయన తెలిపారు. మహేందర్‌రెడ్డి కుటుం బాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుం టామని అన్నారు. అదే విధంగా ఉద్యమకారుడు బాల్‌రాజ్‌నాయక్‌కు సబ్సిడీ ట్రాక్టర్ వచ్చేలా కృషి చేయాలని ఆయన మంత్రి మహేందర్‌రెడ్డిని ఆదేశిం చారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాకారులకు అన్ని విషయాల్లో ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుం దన్నారు. వికారాబాద్ జిల్లాలో ముగ్గురు ఉద్యమకారులకు నామినే టెడ్ పదవు లు ఇచ్చినట్లు తెలి పారు. ఉద్యమాకారులకు అండగా ఉంటామని ఆయన తెలి పారు. అనంతరం ఉద్యమకారులను, ఉద్యమకారుడు మహేందర్‌రెడ్డి తండ్రి చంద్రరెడ్డిని సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చేవెళ్ల, వికారాబాద్ ఎమ్మెల్యే లు కాలె యాదయ్య, బి. సంజీవరావు, టిఎస్ డబ్ల్యూఐడిసి చైర్మెన్ జి.నాగేందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎస్. కొండల్‌రెడ్డి, తహసీల్దార్ చిన్న అప్పల నాయుడు, ఎంపిపి పాండురంగారెడ్డి, జడ్పీటీసీ పోలీస్ రాంరెడ్డి,బంటారం పిఎసిఎస్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, గ్రామ సర్పంచ్ అనుపమ్మ, వికారాబాద్, మర్పల్లి మార్కెట్ కమీటీ చైర్మెన్లు ఎస్.రాంచంద్రరెడ్డి, నరోత్తంరెడ్డి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు శాంత్‌కుమార్, ఉపాధ్య క్షులు అశోక్, నాయకులు బి.క్రిష్ణయ్య, రాంరెడ్డి, బాల్‌రాజ్‌నాయక్, బైండ్ల విజయ్ కుమార్, కె. వేణు గోపాల్‌రెడ్డి, తిమ్మని శంకర్, ప్రభాకర్ రెడ్డి, ఉద్యమ కారులు జోన్నల రవి శంకర్, చారి, మహేశ్వర్ రెడ్డి, యాదగిరి, స్థానిక నాయ కులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన హోంమంత్రి నాయిని

నవాబుపేట మండలం తిమ్మారెడ్డిపల్లి గేటు వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమాకారుడు డి.మహేందర్‌రెడ్డి విగ్రహావిష్కరణ లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డియస్పీ సిహెచ్. శిరిషా రాఘవేంద్ర, సీఐలు ఉపేందర్, వెంకట రామయ్య, ఎస్ఐ నాగేష్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి బారులు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు భక్త జనం పోటెత్తింది. ప్రధాన ఘట్టమైన శ్రీయోగలక్ష్మీనరసింహస్వామి డోలోత్సవం తిలకించడానికి వచ్చిన అశేష జనంతో వుణ్యక్షేత్రం కిటకిటలాడింది. గోదావరిలో రెండు రోజులుగా నీటి మట్టం భారీగా తగ్గుముఖం పట్టడంతో వుణ్యస్నానాలు ఆచరించడానికి వాగు దాటి సులభంగా అవతలి వైపునకు వెళ్లారు. ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు నదీ తీరంలో గుడారాలు వేసుకొని విడిది చేశారు. గోదావరిలో సత్యవతి గుండం నుంచి వాగు వరకు వేసుకొన్న చిన్నచిన్న గుడారాల్లో భక్తి పారవశ్యంతో గడువుతున్నారు. దేవస్థానంలో ఉదయం 6 గంటలలోపే యోగలక్ష్మీనరసింహస్వామి వారికి వేద పండితులు, అర్చకులు పంచోపనిషత్తు పూర్వకంగా అభిషేకాలను, ప్రత్యేక పూజలను పూర్తి చేశారు. అనంతరం సర్వ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. శ్రీమాన్ కందాలై వురుషోత్తమాచారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలను నిర్వహించారు. కాగా ఉదయం ఒకేసారి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఉదయం 9 గంటల వరకు ఆలయం నుంచి ఇసుకస్తంభం వరకు భక్తులు బారులు తీరారు. పోలీసులు వారిని వరుసలో పంపించేలా చర్యలు తీసుకున్నారు. ఆలయంలో భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఈవో ఎన్.సుప్రియ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ అనంతశర్మ ఆధ్వర్యంలో డీఎస్పీ, ముగ్గురు సీఐలు, 16 మంది ఎస్‌ఐలు, 20 మంది ఏఎస్‌ఐలు, 49 మంది కానిస్టేబుళ్లు, 42 మంది హోంగార్డులు, 10 మహిళా హోంగార్డులు, 16 మంది ప్రత్యేక పోలీసులు బందో బస్తు విధులు నిర్వర్తించారు. గోదావరి నుంచి దేవస్థానం వరకు, దేవస్థానం నుంచి నందికూడలి వరకు భక్తులు కిటకిలాడారు. వాహనాలకు హరిత హోటల్, మంగళిగడ్డ, బ్రాహ్మణ సంఘం భవనంవద్ద ప్రత్యేక పార్కింగ్ వసతి కల్పించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం తితిదే ధర్మశాలలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదావు 10 వేల మందికి పైగా భక్తులకు స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, రైసు మిల్లర్ల వారు, వర్తక, వ్యాపారులు, వివిధ కులసంఘాల ప్రతినిధులు అన్నదానం సేవలందించారు. సర్పంచి సంగి సత్తెమ్మ, ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 90 మంది పంచాయతీ కార్మికులు పలు చోట్ల పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

ఈ నెలలోనే సర్వదర్శనం భక్తులకు టైమ్‌స్లాట్

- శ్రీవారి ఆలయంలో ముడుచుకునే పైకప్పు ఏర్పాటు
- 18న ఉగాది ఆస్థానం
- 24 నుంచి ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు
- అన్యమత ఉద్యోగుల విషయంలో కోర్టు ఆదేశాలు అమలు చేస్తాం
- టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : సర్వదర్శనం భక్తులు కంపార్ట్‌మెంట్లలో ఎక్కువసేపు వేచి ఉండకుండా సులభతరంగా శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఈ నెలాఖరులో టైంస్లాట్ విధానాన్ని అమలుచేస్తాం. తిరుపతిలో 55 కౌంటర్లు, తిరుమలలో 35 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కౌంటర్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో మాట్లాడారు. వృద్ధులు, దివ్యాంగులు, 5 ఏళ్ల లోపు చంటిపిల్లల తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రతినెలా 2 రోజుల పాటు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పిస్తున్నాం. ఇందులో భాగంగా ఈ నెల 6, 20వ తేదీల్లో వృద్ధులు, దివ్యాంగులకు, ఈ నెల 7, 21వ తేదీల్లో 5 ఏళ్ల లోపు చంటిపిల్లలకు, వారి తల్లిదండ్రులకు దర్శనం కల్పిస్తాం. ఈ అవకాశాన్ని వృద్ధులు, దివ్యాంగులు, 5 ఏళ్ల లోపు చంటిపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీవారి ఆలయంలో భక్తులకు ఎండకు, వర్షానికి ఇబ్బందులు లేకుండా చేయడంతోపాటు ఆలయ శిల్ప సౌందర్యాన్ని దర్శించుకునేందుకు వీలుగా ముడుచుకునే పైకప్పును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 18వ తేదీన తిరుమల శ్రీవారి ఆలయంలో విళంబినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించే ఈ సందర్భంగా టిటిడి ఆస్థాన పండితులు ఆస్థానం, పంచాంగశ్రవణంలో దేశకాల, ఋతు పరిస్థితులను, నక్షత్ర, రాశి, వారఫలాలను పండితులు తెలియజేస్తారని చెప్పారు. టిటిడికి అనుబంధంగా ఉన్న పురాతనమైన ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఈనెల 24 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు వార్షిక బ్రహ్మాటత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 30వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగనుంది. భక్తులు విచ్చేసి బ్రహ్మాటత్సవాల వైభవాన్ని తిలకించాలని కోరారు. భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు శ్రీవారి సేవ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం. భక్తులు వ్యక్తిగతంగా నమోదు చేసుకునేందుకు వీలుగా 3 రోజులు, 4 రోజుల స్లాట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామని, యువత, విద్యావంతులు, ఉద్యోగులు, ఎన్ఆర్ఐలు ఈ స్లాట్లను బుక్ చేసుకుని శ్రీవారి సేవకు రావాలని కోరారు. శీ విళంబినామ సంవత్సర పంచాంగాన్ని భక్తులందరూ కొనుగోలు చేసేందుకు వీలుగా ఇప్పటికే తిరుమల,తిరుపతిలోని టిటిడి బుక్‌స్టాళ్లలో అందుబాటులో ఉంచాం. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, చెన్నై, బెంగళూరులోని టిటిడి సమాచార కేంద్రాల్లోనూ పంచాంగం అందుబాటులో ఉంది. రూ.22.50 కోట్లతో తమిళనాడులోని కన్యాకుమారిలో, రూ.34.60 కోట్లతో హర్యానాలోని కురుక్షేత్రలో శ్రీవారి ఆలయాల నిర్మాణపనులు పూర్తికావస్తున్నాయి. చైన్నైలో రూ.7 కోట్లతో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు, ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో రూ.6.70 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. అలిపిరి, శ్రీవారి మెట్టు, తిరుమల రెండు ఘాట్ రోడ్లు, తిరుపతిలోని టిటిడి పరిధిలోని 26 కి.మి. రోడ్లలో మొక్కల పెంపకం, నీటి సరఫరకు టెండర్లు పూర్తయ్యాయి. అలిపిరి, చెర్లోపల్లి రోడ్డు అభివ ధి పనులను చేపట్టాం. శ్రీవారి ఆలయంలో ఎలాంటి రసాయనాలు వాడకుండా నేచురల్ హెర్బల్ పేస్టును అతికించిన అనంతరం శుభ్రం చేయడం వల్ల మరింత కాంతివంతంగా వుంటుంది. అందువల్ల రాతి స్థంభాలు, రాతి కట్టడాలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే శ్రీగోవిందరాజస్వామివారి ఆలయ రాతి కట్టడం శుభ్రం చేసాం. తిరువవకుళమాతా ఆలయాన్ని సకాలంలో పూర్తిచేస్తాం. ఎస్వీబీసీ, తిరుమల హోటల్స్, అన్యమత ఉద్యోగులు విషయంలో కోర్టు ఇచ్చే ఆదేశాలను అమలుచేస్తామని తెలిపారు.

రాష్ట్ర హక్కుల కోసం డైనమిక్ నిర్ణయాలు

ఎంపీ కేశినేని నాని



అమరావతి,సూర్యబ్యూరో: రాష్ట్ర హక్కుల కోసం జాతీయస్థాయిలో పోరాటం చేస్తామని ఎంపీ కేశినేని నాని చెప్పారు. ఏపీ విషయంలో నిర్ణయాలు డైనమిక్‌గా ఉంటాయని, ఈనెల 5 నుంచి పార్లమెంటులో పోరాటం ఉదృతంగా ఉంటుందన్నారు. కేంద్రంతో ఎంపీ రామ్మోహన్ నాయుడు, కుటుంబరావు జరిపిన చర్చలు రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చేలా లేవని, అందుకే పోరాటం ఉదృతం చేయాలని సమావేశంలో నిర్ణయించామని ఆయన వెల్లడించారు. ఏ స్థాయికైనా వెళ్తామని, తాడే పేడో తేల్చుకుంటామని నాని మరోసారి స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా తాము పోరాటం చేస్తామని కేశినేని నాని హెచ్చరించారు.

జిమ్నాస్టిక్ విజేతకు ఘన స్వాగతం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రపంచ జమ్నాస్టిక్ క్రీడా పోటీలలో భారతదేశానికి తొలిబహు మతిని అందించిన అరుణారెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ జమ్నాస్టిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సువర్ణవాని ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా ఎండీ పులి సురేందర్ కుమార్, ఆరె కటిక సేవా సమతి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి ఆమెకు పూలబొకెలను అందింది ఘన స్వాగతం పలికారు. కాగా..ఆస్ట్రేలియా దేశంలోని మెల్బోర్న్‌లో 2018 ప్రపంచ జమ్నాస్టిక్ పోటీలలో అరుణారెడ్డి కాంస్య పథకాన్ని సాధించిన విషయం తెలిసిందే.

ఆ వివరాలు కావాలంటే హరిబాబుకు అందజేస్తాం

రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావు



అమరావతి,సూర్యబ్యూరో: ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కింద రాయితీలు కల్పిస్తూ నీతి ఆయోగ్ జారీ చేసిన ఆదేశాలు తన దగ్గర ఉన్నా యని రాష్ట్ర ప్రణాళికామండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు తనకు వివరాలు తెలియవనడం బాధాకరమన్నారు. ఆ వివరాలు కావాలంటే హరిబాబుకు అందజేస్తామని ఆయన చెప్పారు. కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ రాష్ట్రానికి ఎలాంటి ఫార్ములా ఇవ్వలేదని, ఏం ఫార్ములా ఇచ్చారో జైట్లీ ప్రజలకు చెప్పాలని కుటుంబరావు పేర్కొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చిన్నారి

చేర్యాల: ప్రపంచ తెలుగు మహాసభలలో జరిగిన పద్యపఠన పోటీల్లో 52 పద్యాలు నేర్చుకొని అబ్బురపరిచిన 2వ తరగతి చిన్నారి చేర్యాలకు చెందిన శివగారి శ్రేష్ఠప్రవస్తి మరో రికార్డు సాధించింది. స్థానిక గాయత్రి హైస్కూల్‌లో సిద్దిపేటకు చెందిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కేవలం 18 నిమిషాల్లో అనర్గళంగా 100 వేమన పద్యాలను పఠించి అందరినీ ఆకట్టుకుంది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు సిద్దిపేట ప్రతినిధి ఎం.రామచంద్రమూర్తి మాట్లాడుతూ కేవలం వర్ణమాల, గుణితాలు, సరళ పదాలు పరిచయం అయ్యే రెండో తరగతి చదువుతున్న ఆరున్నరేళ్ల ఈ చిన్నారి 100 పద్యాలను చూడకుండా స్పష్టంగా పఠనం చేయడం తెలుగువారందరికీ గర్వకారణమని అన్నారు. తల్లిదండ్రులు శివగారి కిరణ్‌కుమార్, రజనితో పాటు శ్రేష్ఠను అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. యాదాద్రి విద్యా సంస్థల ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి, గాయత్రి పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయూ) రాష్ట్ర ప్రతినిధి అంబటి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలం గాణ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ సమావే శం శనివారం సాయంత్రం 4గంటలకు ప్రగతి భవన్‌లో పార్టీ అధ్యక్షుడు, సీఎం కె.చంద్ర శేఖ ర్‌రావు అధ్యక్షతన జరగనుంది. ఈ నెల 5వ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావే శాల్లో టీఆర్ఎస్ వ్యవహరించాల్సిన తీరు, అ నుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చిస్తారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి.. ఎంపీలతో చర్చించనున్నారు. పార్లమెంటరీ పార్టీ స మావేశానికి హాజరవ్వాలని లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు ఆహ్వానం పంపారు.

తెలంగాణ భవన్‌కు బాంబు బెదరింపు ఫోన్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణలో అధికార పార్టీ తెరాస ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌కు శుక్రవారం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. హుటాహుటిన తనిఖీలు చేపట్టి బెదిరింపు కాల్‌గా నిర్థారించారు. ఈ కాల్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడు ఆదిలాబాద్ వాసిగా గుర్తించారు.

ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రాంతంలో రాష్ట్ర గ్రేహౌండ్స్ బలగాలకు మవోయిస్టు బలగాలకు మధ్య శుక్ర వారం ఉదయం ఎదురుకాల్పుల్లో మృతి చెందిన గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్‌కుమార్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండంలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ పోలీసులకు మవోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ సుశీల్ కుమార్ మృతి చెందడం చాలా భాదకరమన్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలు గా ఆదుకుంటామన్నారు.

ఎపి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది మోడీ ప్రభుత్వం మాత్రమే

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి హరిబాబు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నగరంలో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా॥ హరిబాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం రాష్ట్ర అభివృద్ధికి ఏ రాజకీయ పార్టీ, ఏ కేంద్ర ప్రభుత్వం ఇవ్వనంత ప్రాధాన్యత ను భారతీయ జనతా పార్టీ మాత్రమే ఇచ్చిందన్నారు. విభజనచట్టంలో పేర్కొన్న అంశాలు, లేనివి అమలు చేయడంతోపాటు పెండింగ్‌లో ఉన్న అంశాలపై కూడా త్వరలో సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి పదేళ్లలో పనులు చేయమంటే మూడున్నరేళ్లలో పనులు చేసినందుకు బందును నిర్వహించారా? అని విపక్షాలను ప్రశ్నించారు? కేవలం 5 అంశాలు మ్రామే పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో ఏర్పాటుచేయడం జరుగుతుం దన్నారు. ఇటీవల బడ్జెట్‌లో 3 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా పొడిగించినట్లు ప్రచా రం జరుగుతుందని అది వాస్తవం కాదన్నారు. ఆ రాష్ట్రాలకు హోదా పొడిగించినట్లు నిరూపిస్తూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా కావాలని తాము కేంద్రాన్ని కోరాతమన్నారు. ఏ రాజకీయ పార్టీ చూపనంత శ్రద్దను రాష్ట్రంపై భారతీయ జనతా పార్టీ చూపిందని పేర్కొన్నారు. పరస్పర సహకారంతోనే ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాభివృద్ధికి బాటలు వేశాయని, ఇక ముందు కూడా ఈ సహకారం ఉండాలని అభిప్రాయపడ్డారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, ప్రాజెక్టులు, ఇచ్చిన నిధులతో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని చూసి కలవరపడిన విపక్షాలు, అక్కసుతో అసత్య ప్రచారం చేస్తు న్నాయని విమర్శించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్, మాజీ మంత్రి, రాష్ట్ర నాయకురాలు ఎర్నేని సీతాదేవి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాల ఛైర్మన్ లక్ష్మీపతి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్‌బాజి, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



అమరావతి రోడ్ల నిర్మాణం పనులలో పురోభివృద్ధి

- రాజధానిలో నిర్మించే రోడ్లన్నింటికీ టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది
- మునిసిపల్ శాఖ మంత్రి పి. నారాయణ

విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధానిలో నిర్మిస్తున్న రోడ్లు వేయటంలో ఏ రోజుకా రోజు జరిగే పనులలో పురోభివృద్ధి సాధిస్తూ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభత్వం ముందుకు వెళ్లటం జరుగుతుందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. అమరావతి రాజధాని దొండపాడు గ్రామం ఎన్4 రోడ్డులో శుక్రవారం రోడ్ల పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పీ. నారాయణ పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 217 చ.కి.మీ.లలో నిర్మిస్తున్న రోడ్ నెట్ వర్క్‌తోపాటు, స్టార్మ్ వాటర్, సివరేజ్ వాటర్, తాగు నీరు, అండర్ గ్రౌండ్గ కేబుల్స్ నెట్ వర్క్ తదితరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అందు లో భాగంగా రాజధానిలో నిర్మించే రోడ్లన్నింటికీ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిం దన్నారు. అన్ని రోడ్లు ఇంటిగ్రేటెడ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూచనలకు అనుగుణంగా పనులు చేపట్టడం జరుగుతుం దన్నారు. అమరావతి డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాజధానిలో 365 కిలోమీటర్ల పొడవు గల వివిధ రకాల రోడ్లను నిర్మించడం జరుగుతుం దన్నా రు. రాజధానిలో నిర్మించే అన్ని రోడ్లు ఒకేసారి పూర్తయ్యేలాగా చర్యలు తీసు కుంటున్నామన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు 13.3 కిలోమీటర్ల పొడవుతో పాటు 60 మీటర్ల వెడల్పుతో, మేజర్ ఆర్టీరియల్ రోడ్డు 52 కిలోమీటర్ల పొడవు 60 మీటర్ల వెడల్పుగా, సబ్‌ఆర్టీరియల్ రోడ్లు 151 కిలోమీటర్ల పొడవు 50 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నామన్నారు. సి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో 270 కిలోమీటర్ల రోడ్డును 20 మీటర్ల తో నిర్మించటం జరుగుతుందన్నారు. వచ్చే డిసెంబర్, జనవరి కల్లా అన్ని రోడ్లు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందు సంబంధిత కాంట్రాక్ట్ సంస్థలు తెలిపాయన్నారు. ఈ రోడ్డుకి సంబంధించి రాబోయే 15 రోజులలోపు టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రాజధాని లోని 29 గ్రామాలలో రైతులకు లేఅవుట్స్‌లలో ప్లాట్స్ వేయడం జరుగు తుందని, అక్కడ కూడా రోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ లే అవుట్స్ లలో సి.సీ రోడ్లు వేయడానికి రాబోయే 3 సంవత్సరాలలోపు పూర్తయ్యే విధంగా చర్య లు చేపడతామన్నారు. సాంకేతిక ఇబ్బందులతో ఈ లేఅవుట్స్‌లలో రోడ్లు వేయ డానికి సమయం ఎక్కువ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ పూలింగ్ రోజున ఇచ్చిన మాట ప్రకారం అమరావతి రాజధానిని వరల్డ్ క్లాస్ క్యాపిటల్‌గా చేయడానికి పనులు వేగంగా చేయడం జరుగుతుందన్నారు.



రాజధాని ప్రాంతంలో గజిటెడ్, నాన్‌గజిటెడ్ ఉద్యోగు లకు, ఎమ్మెల్యేలకు 3,820 క్వార్టర్స్‌ను నిర్మిస్తున్నామని అవి వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తవుతా యన్నారు. రాజధానిలో వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి ఒక లక్ష్యంతో పనిచేస్తూ షేర్‌వాల్ టెక్నాలజీని ఉపయో గిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి రాజధానిలో అనుకున్న సమ యానికి రోడ్లు, క్వార్టర్ల నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాజధానిలో రోడ్ల నిర్మాణాన్ని వచ్చే జూన్ చివరి నాటికి పూర్తిచేస్తామని, అదే విధంగా పేదలకు ఇళ్ల సౌకర్యం అనుకున్న సమయంలో నిర్మించి అందిస్తా మన్నారు. ఇప్పటికే రాజధానిలో వేల ఇళ్ల నిర్మాణానికి పనులు జరుగు తున్నా యని వాని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి లబ్దిదారులకు అందిస్తా మన్నారు. మంత్రి ఉదయం 7 గంటలకు వెంకటపాలెం గ్రామం మీదుగా వెళ్తున్న సీడ్గ యాక్సిస్ రోడ్డులో నుంచి మందడం గ్రామం వరకు జరుగుతున్న రోడ్ల నిర్మాణా లను పరిశీలించారు. అక్కడ నుంచి బయలుదేరి తుళ్ళూరు, రాయపూడి గ్రామాల పరిధిలో జరుగుతున్న సీడ్ యాక్సిస్ రోడ్ల పనులను పరిశీలించడం జరిగింది. చివరిగా ఎన్4 రోడ్డు పనులను పరిశీలించి దొండపాడు గ్రామ పరిసరాలలో ఎన్4 రోడ్డుపై పాత్రికేయుల సమావేశంలో వివిధ రోడ్ల పనితీరు తదితరమైన విషయాలను వివరించడం జరిగింది. మంత్రి పి.నారాయణ రోడ్ల అభివృద్ధిపై పర్యటించిన కార్యక్రమంలో ఎడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నకుమార్, ఈ.ఎన్.సి మోజెస్, ఎడిసి, సి.ఆర్.డి.ఎ అధికారులు మరియు రోడ్డు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

స్పీకర్ కోడెల శివప్రసాదరావు



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అందు బాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చు కోవ డంలో వెనుకబడు తున్నారని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. గుంటూరు రెవిన్యూ కల్యాణ మండలంలో కోర మాండల్ వారి గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యత కింద గ్రామీణ బాలికల విద్యను కొరమాండల్ సంస్థ ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. జనాభాలో సగమున్నా, అవకాశాలు అందుకోవడంలో ఇంకా మహిళలు వెనుకబడే ఉన్నారు. ఇకనైనా ముందడుగు వేయాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళల విద్య కీలకమైనది, కొత్త రాజధానిలో విస్తృత విద్య, ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వారందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే. మరుగుదొడ్లు లేవని బడి మాన్పిస్తున్నారు. ఇలాంటి మౌలిక సమస్యలను అధిగమించాలన్నారు. పిల్లలు చదువుకోకపోతే తల్లిదండ్రులతో పాటు సమాజం నష్టపో తోందన్నారు. మహిళా అభ్యున్నతికి సంబంధించి వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులతో చర్చలు జరిపారు. కార్పొరేట్ సంస్థ లు సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు.

రాజధాని నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

కిలారు నాగ శ్రవణ్



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన కిలారు నాగ శ్రవణ్ 2015- 16 సంవత్సరానికి జాతీయ యూత్ అవార్డు గెలుపొందారు. యూత్ అవార్డు పొంది న వారి కి భారత ప్రభుత్వం రూ. 50,000 నగదు బహుమతి అంద జేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణ కషికి ఆకర్షితుడైన కిలారు నాగ శ్రవణ్ తనకు నగదు బహుమతిగా వచ్చిన 50,000 రూపాయలను రాజధాని నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు.

పోర్ట్ భూముల సేకరణపై దృష్టి పెట్టండి

రాష్ట్ర యువజన, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, సూర్యబ్యూరో : మచిలీపట్నం పోర్ట్ భూముల సేకరణ సమస్యను త్వరితగతిన పరిష్కరించి రాబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వ హామీకి అనుమతి లభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, యువజన, క్రీడల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం మచిలీ పట్నంలోని మంత్రి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మంత్రి సమావేశం అయ్యారు. దీర్ఘకాలంగా అపరిషతంగా ఉన్న పలు సమస్యలపై సమీక్షించిన మంత్రి అధికారులకు ఆదేశాలిచ్చారు. మచిలీపట్నంలో పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పోర్ట్ భూముల సేకరణ కు ఎదురవుతున్న అవాంతరాలను తొలగించి, త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. పోర్ట్ భూముల విషయంలో పలు ప్రతిపాదనలు వచ్చిఁ ప్పటికి భూసేకరణ ద్వారానే భూములు సేకరించాలని నిర్ణయించామని భూ సేకరణకు ప్రభుత్వం హామీ ఇస్తే తగిన ఆర్ధిక సహాయం అందించేందుకు పలు బ్యాంక్ లు ముందుకు వచ్చాయని ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టి ఈ వారంలో జరిగే మంత్రివర్గ సమావేశంలో అనుమతి లభించే అవకాశం ఉందని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మచిలీపట్నం పట్టణాభివ ద్ధి సంస్థ వైస్ ఛైర్మెన్ పార్కుల విషయం ప్రస్తావించగా, పార్కుల కన్నా పోర్ట్ భూముల సమస్యను త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెన్నై వైజాగ్ పారిశ్రామిక కారిడార్‌లో మచిలీ పట్నం అతర్భాగంగా ఉన్నందున ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవస రమైన భూములను గుర్తించాలని, అవసరమైతే భూసేకణకు చర్యలు తీసుకో వాలని మంత్రి సూచించారు. మచిలీపట్న ప్రాంత ప్రజానికం అనేక రకాలుగా వెనుకుబాటుకు గురైయ్యారని ఈప్రాంతంలొ పరిశ్రమలు వస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని అందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. మచిలీపట్నం సమగ్ర అభివృద్ధి కోసం త్వరితగతిన మాస్టర్ ప్లాన్ రూపొందేందుకు చర్యలు తీసు కోవాలని మంత్రి అన్నారు. పట్టణ ప్రజల అవసరాలకు తగిన రీతిలో మాస్టర్ ప్లాన్ రూపొందాలని అన్నారు. ఇందుకు అవసరమైన అంశాలు ఏమేమి ఉండాలో వాటన్నింటిని పొందుపరిచి మచిలీపట్నం అభివృద్ధికి పాటుపడాలని సూచిం చారు. ఇందులో భాగంగా ప్రభుత్వ భూములన్నింటిని గుర్తి0చి శాటిలైట్ మ్యాపింగ్ లో అమర్చి భవిష్యత్ తరాలకు అవసరమైన భూములు ఉ0డేలా చర్యలు తీసుకోవలని మంత్రి కోరారు. కంటైనర్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన భూములను గుర్తించాలని త్వరితగతిన కంటైనర్ కార్పొరేషన్ ఏర్పాటైయ్యేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మచిలీ పట్నం పట్టణాభివద్ధి సంస్థ పరిధిలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలలో పార్కుల ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారి తనాన్ని అలవరుచుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పట్టణ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మెన్ విల్సన్ బాబు, మునిసిపల్ కమీషనర్ జశ్వంత రావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి విడుదలైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను న్యాయ, యువజన, క్రీడలశాఖ మంత్రి లబ్ధిదారులకు అందిం చారు. అనారోగ్యంతో బాధ పడుతూ వైద్యం చేయించుకోనేందుకు అవసర మైన ఆర్ధిక సహాయం కోసం మంత్రిని సంప్రదించిన పలువురికి మంత్రి సిపార్సు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన రూ. 8.5 లక్షల విలువైన యల్‌వోసి లు, రూ.1.1 లక్షల విలువైన చెక్కులను లబ్దిదారు లకు మంత్రి అందించారు. లబ్ధిదారులు బేబీ ఆస్మా తరవున తండి ఇలియాజ్ బాషాకు రూ. 2.0 లక్షలు, కర్రా ప్రసాదబాబుకు రూ. 4.0 లక్షలు, మాజేటి బాబుకు రూ. 2.5 లక్షలు, విలువైన యల్ వో సీలు దవీకరణ పత్రాలను మంత్రి అందజేశారు. కొల్లు నాగమణి రూ. 60 వేలు, పత్రా పెదలింగయ్యకు రూ. 15వేలు విలువైన రీయంబర్స్ మెంటు చెక్కులను మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇచ్చారు.



సినీ థియేటర్ల బంద్‌కు సిపిఐ మద్దతు



విజయవాడ, సూర్య బ్యూరో : సినిమా డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరుకు నిరసనగా ఈ రోజు నుండి చేపట్టిన సినీ థియేటర్ల బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. క్యూబ్, యూఎఫ్ఓ సంస్థలైన డిజి టల్ సర్వీస్ ప్రొవైడర్లు వర్చువల్ ప్రింట్ ఫీజు (వీపీఎఫ్)ను తీసివేయాలని గత కొంత కాలంగా సినీ నిర్మాతల మండలి కోరుతున్నప్పటికీ డిజిల్ సర్వీస్ ప్రొవై డర్లు స్పందించలేదన్నారు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు ఏర్పాటు చేసిన కొన్నాళ్ళ తరువాత వీపీఎఫ్‌ను పూర్తిగా తీసివేయాల్సి ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్, తెలం గాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషా చిత్రాలకు ఈ ఫీజును ఇంకా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. డిజిటల్ ప్రొవైడర్ల తీరుకు నిరసనగా ఈరోజు నుండి దక్షిణాది సినీ నిర్మాతల మండలి 5 రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల బంద్ చేపట్టిందన్నారు. సినీ నిర్మాతల మండలి, థియేటర్ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సిపిఐ మద్దతు తెలియజేస్తు న్నదన్నారు. తక్షణమే ప్రభుత్వాలు ఈ విషయమై జోక్యం చేసు కొని, డిజిటల్ ప్రొవైడర్ల దోపిడీని అరికట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు.

పార్లమెంట్‌లో బిల్లు పెట్టకపోతే ఎంపిలను ప్రజలను క్షమించరు!

సి.పి.ఐ, సి.పి.ఎం డిమాండ్

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉంటే అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలతో అఖిలపక్షం వేసి ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన కోసం కేంద్రం పై పోరాడాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా భిక్ష కాదు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సి.పి.ఐ, సి.పి.ఎం నగర కమిటీలు, ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యాన శుక్రవారం నగరం లో నిరసన కార్యక్రమం జరిగింది. ఎ.పి.హోదా ఇవ్వాల్సిందే, విభజన చట్టం లోని హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామన్న నరేంద్ర మోడీ అధికారంలోకి రాగానే మాటమార్చి ప్రత్యేక ప్యాకేజీ రాగం అందుకున్నారని, సి.ఎం. చంద్రబాబు ప్రత్యేకహోదా సంజీవని కాదని, ప్యాకేజీతో సరిపెట్టుకోవాలని చూశారని విమర్శించారు. మార్చి 5 నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టకపోతే ఎం.పిలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. సి.పి.ఎం. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, చంద్రబాబు ఇద్దరూ ప్రత్యేక హోదా అంశంలో రాష్ట్ర ప్రజలతో దోబూచులాడుతున్నారని విమర్శించారు. హోదా ఇవ్వకపోగా విభజన చట్టం లోని హామీలను సైతం 4 ఏళ్ళు గడిచి పోయినా ఏఒక్కటీ అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజలంతా ఏకమై ఉద్యమానికి సిద్ధపడ్డాక అన్ని రాజకీయ పార్టీలు దిగిరాక తప్పలేదని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించి అన్నిపార్టీలు ఏకతాటి పైకి వచ్చి ఉద్యమించడం హర్షణీయమన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ దొంగాట మాని రాష్ట్రానికి హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ నగర సహాయ కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం సెంట్రల్ కార్యదర్శి డి.విష్ణువర్ధన్, సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి. కాశీనాథ్, మహిళా సమాఖ్య నగర ప్రధానకార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, మహిళా నాయకులు డి.సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.



డయల్ యువర్ ఇఓలో అనిల్‌కుమార్ సింఘాల్



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : శ్రీవారి ఆర్జిత సేవలకు సంబంధించిన జూన్ నెల కోటాలో మొత్తం 56,4247 టికెట్లను శుక్రవారం ఉదయం 10 గంటలకు విడుదల చేసినట్లు టిటిడి ఇఓ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఆన్‌లైన్ డిప్ విధానంలో 11,149 సేవా టికెట్లు విడుదల చేశా మని, ఇందులో సుప్రభాతం 7,854, తోమాల 120, అర్చన 120, అష్టదళపాదపద్మారాధన 180, నిజపాద దర్శనం 2,875 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో జనరల్ కేటగిరిలో 45,275 సేవాటికెట్లు ఉండగా, వీటిలో విశేషపూజ 1,125, కల్యాణం 10,875, ఊంజల్‌సేవ 2,900, ఆర్జితబ్రహ్మోత్సవం 6,235, వసంతోత్సవం 9,890, సహస్ర దీపాలంకారసేవ 14,250 టికెట్లు ఉన్నాయని వివరించారు.

రఘువీరాకు దోనేపూడి శంకర్ పరామర్శ



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేక హోదా సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రామలింగేశ్వర్ నగర్ స్క్రూ బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేస్తున్న పిసిసి చీఫ్ రఘువీరా రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకు లను అక్రమంగా అరెస్టు చేసి పెనమలూరు, కంకిపాడు పోలీస్‌స్టేషన్లకు తరలించిన సందర్భంగా సి.పి.ఐ. నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆయా స్టేషన్లకు వెళ్ళి రఘువీరారెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీహరి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ కుమార్ తదితరులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని టిడిపి ప్రభు త్వం తీరు " అమ్మ పెట్టదూ అడుక్కోనివ్వదూ " అన్న చందంగా ఉందని విమ ర్శించారు. హోదా కోసం పోరాడటంలో ముందు ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కదలకుండా ఉద్యమిస్తున్న విపక్షాలను అణచి వేయాలను కోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు అన్ని రాజకీయ పార్టీలను కలువు కుని రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలను పరామర్శించిన వారిలో సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు లంక దుర్గారావు, సీహెచ్.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తాడిపైడియ్య, అప్పురు బోతు రాము, ఎఐవైఎఫ్ నాయకులు బి.లోకేష్ ఉన్నారు.

ఆనం వివేకానందరెడ్డిని పరామర్శించిన లోకేష్



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : స్టార్ హాస్పిటల్ నందు ఆనం వివేకా నంద రెడ్డిని టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమాత్యులు నారా లోకేష్, కె రవి కుమార్ రెడ్డి, కె రూపక్ రెడ్డి, రితేష్ కుమార్ రెడ్డి, కైవల్య, ఆనం రామ నారాయణ రెడ్డి, ఆనం రంగ మయూర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

3న శ్రీ రామకృష్ణయ్య 92వ జయంతి

విజయవాడ, సూర్య బ్యూరో : డాక్టర్ శ్రీరామకృష్ణయ్య జయంతి రోజైన మార్చి 3న ప్రతి సంవత్సరం ఇరిగేషన్ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వ ర్యంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించటం జరుగుతోంది. ఈ సంవ త్సరం కూడా మార్చి 3 శనివారం ఉద యం పది గంటలకు ఇరిగేషన్ మంత్రి క్యాంపు కార్యాలయ అవరణలోని రైతు శిక్షణా కేంద్రంలో శ్రీ రామకృష్ణయ్య 92 వ జయంతి దినోత్సవాన్ని 16 వ ఇరిగేషన్ దినోత్సవంగా జరపటానికి జల వనరుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరౌతారు. శ్రీరామ కృష్ణయ్య స్ఫూర్తితో రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు కట్టడంలో ముందుచూపుతో వ్యవహ రించిన విధానాన్ని మంత్రి విశదీకరిస్తారు. ఈ వేడుకలలో జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, జలవనరుల శాఖ అధికారులు మరియు రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యులు, నీటి సంఘాల సభ్యులు, పలు జిల్లాల నుంచి జల వనరులశాఖ అధికారులు హాజరవుతారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

చివరి రూపాయి ఇప్పించే వరకూ పోరాటం ఆగదు

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విజయవాడ, సూర్య బ్యూరో : అగ్రిగోల్డ్ బాధితులకు ముందుగా వాగ్దానం చేసిన విధంగా చివరి రూపాయి ఇప్పించే వరకూ పోరాటం ఆగదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్గ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సంస్థ చేసిన మోసానికి ఆత్మహత్యలు, అసహజ మరణాలకు గురైన 100 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 5 కోట్ల విలువైన చెక్కులను గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అందచేసారని తెలిపారు. ఈ సంద ర్భంగా సీఎంకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థకు చెందిన రూ. 8వేల కోట్ల విలువైన ఆస్తులు ప్రభుత్వానికి అటాచ్ చేసి ఉన్నందున వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ములో రూ. 4వేల కోట్లను జమ చేసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం హైకోర్టుకు లేఖ రాయాలని కోరారు. అలాగే బడ్జెట్‌లో రూ. 4వేల కోట్లను కేటాయించి అగ్రి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కాగా అగ్రిగోల్డ్ ఆస్తులను ఎస్సెల్ గ్రూపే కాకుండా వేరెవరు టేకొవర్ చేసినా సరే తమ అసోసియేషన్ తప్పకుండా సహకరిస్తుందన్నారు. అయితే టేకొవర్ చేసిన సంస్థ రూ. 6382 కోట్లలో సగం చెల్లిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు.రూ. 500 కోట్లో, రూ. వెయ్యి కోట్లో అడ్వాన్స్‌గా చెల్లిస్తే సమస్యకు పరిష్కారం లభించదన్నారు. ఇదిలాఉండగా సంస్థ కు చెందిన కీలక ముద్దాయిలు అవ్వా సీతారామ్, అవ్వా శివరామ్, భానోజీావు, కెఎంఆర్ నాయు డులు బయటఉండి టేకొవర్ విషయంలో లిటిగేషన్లు పెట్టడం దారుణమన్నారు. 5న ఎస్సెల్ గ్రూప్ టేకొవర్‌పై హైకోర్టులో వాదనలుంటా యని, ఆ తర్వాత తమ భవిష్య కార్యాచరణ ప్రకటిస్తామని ముప్పాళ్ల పేర్కొ న్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్ర శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంత్రి నాయక్, గుంటూరు, కృష్ణాజిల్లాల ప్రధాన కార్యదర్శులు అగస్టీన్, రాంబాబుతోపాటు నేతలు బలరామిరెడ్డి, వెంకటేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.




శ్రీగోవిందరాజస్వామివారి గర్భాలయ జీర్ణోద్ధరణ పనులు పరిశీలన

టిటిడి ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్

తిరుపతి, మేజర్‌న్యూస్ : తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి గర్భాలయ జీర్ణోద్ధరణ (ఆధునీకరణ) పనులను శుక్రవారం సాయంత్రం టిటిడి ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా ఆలయ ధ్వజస్తంభం పనులను పరిశీలించారు. అనంతరం శ్రీ గోవింద రాజస్వామివారి గర్భాలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అటుతర్వాత శ్రీ పార్థసారధిస్వామి వారిని, శ్రీ ఆండాల్ అమ్మవారిని, శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రాంగణంలోని అద్దాల మండపంలో మరమ్మత్తు పనుల పురోగతిపై ఆలయ అర్చకులు, అధికారులను అడిగితెలుసుకున్నారు.

11 ప్రాంతాల్లో శ్రీనివాస కల్యాణాలు



తిరుపతి, మేజర్‌న్యూస్ : టిటిడి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో విజయ నగరం, ప్రకాశం, చిత్తూరు జిల్లాలతోపాటు కర్ణాటక రాష్ట్రం ముళ బాగల్‌లో మొత్తం 11 ప్రాంతాల్లో శ్రీనివాస కల్యాణాలు జరుగను న్నాయి. మార్చి 3న బొబ్బిలి మండలంలోని రాజాచెరువు వలస ఎస్‌సి కాలనీలో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు. మార్చి 4న గుర్ల మండలంలోని బెదరిపేట ఎస్‌సి కాలనీలో స్వామి కల్యాణం నిర్వహించనున్నారు.

సూర్య
features@
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
శనివారం
3 మార్చి 2018



అగ్రస్థానం అంబానీదే!



కొన్నేళ్లుగా భారత్‌లోని సంపన్నుల జాబితాలో మొదటి స్థానంలో నిలుస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఇటీవల వెలువడిన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2018 మరోమారు ఉన్నత స్థానం దక్కించుకున్నారు. ఈ వివరాల ప్రకారం... 45 బిలియన్ డాలర్ల ఆస్తులతో ముఖేష్ అంబానీ అత్యంత సంపన్నుడిగా నిలిచారు. ప్రపంచ దేశాలలోని కుబేరుల సగటుతో పోల్చుకుంటే ప్రస్తుతం చైనా, అమెరికా తరువాత మన దేశంలోనే ఎక్కువ మంది సంపన్నులున్న దేశంగా భారత్‌కు మూడో స్థానం దక్కగా హురున్ సంపన్నుల జాబితా ప్రకారం... ప్రస్తుతం ముఖేష్ అంబానీ ప్రపంచంలోని అత్యంత సంపన్నుల్లో 19వ స్థానంలో నిలచారు. భారత్‌లో ఫోర్బ్స్ ప్రకటించిన అత్యంత ధనికుల జాబితాలో ముఖేష్ అంబానీ మళ్లీ మొదటి స్థానంలో నిలిచారు. 2.92 లక్షల కోట్ల సంపదతో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నారు. గత పదేళ్లుగా ముకేష్ అంబానీయే టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండటం విశేషం .

ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత మన దేశంలోనే ఎక్కువ మంది సంపన్నులున్నారు. ఇటీవల వెలువడిన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2018 ప్రకారం... ప్రస్తుతం మన దేశంలో [illegible] కోట్ల డాలర్లు (బిలియన్) లేదా అంతకంటే ఎక్కువ ఆస్తు[illegible] వారి సంఖ్య 131. గత ఏడాదితో పోలిస్తే కొత్తగా 31 [illegible] జాబితాలో చేరారు. స్టాక్ మార్కెట్లో కొనసాగిన బూమ్ ఇందుకు బాగా దోహదం చేసింది.

ముకేశ్ అంబానీయే నెంబర్ వన్

గత ఏడాదిలా ఈ సంవత్సరం కూడా 45 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2.92 లక్షల కోట్లు) ఆస్తులతో ముకేశ్ అంబానీ అత్యంత సంపన్నుడిగా నిలిచారు. గౌతమ్ అదానీ 14 బిలియన్ డాలర్ల (సుమారు రూ.91,000 కోట్లు) ఆస్తులతో రెండో స్థానంలో నిలిచారు. గత ఏడాదితో పోలిస్తే అంబానీ ఆస్తుల విలువ 73 శాతం, గౌతమ్ ఆదానీ ఆస్తుల విలువ 109 శాతం పెరిగాయి. హురున్ సంపన్నుల జాబితా ప్రకారం... ప్రస్తుతం ముకేశ్ అంబానీ ప్రపంచంలోని అత్యంత సంపన్నుల్లో 19వ స్థానంలో, అదానీ 98వ స్థానంలో ఉన్నారు. ప్రవాస భారతీయ సంపన్నులను కూడా కలుపుకుంటే జాబితాలోని భారత బిలియనీర్ల సంఖ్య 170కి చేరుతుంది. దాదావు 18 బిలియన్ డాలర్ల ఆస్తులున్న ఉక్కు దిగ్గజం లక్ష్మీ నివాస్ మిట్టల్... ముకేశ్ అంబానీ తర్వాత రెండో అత్యంత సంపన్నుడైన భారతీయుడవుతారు.

ముఖేష్ ఆస్తులెంతంటే..

దేశంలోనే అత్యంత సంపన్నుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఒక్కడికున్న సంపదతో 20 రోజులపాటు భారత ప్రభుత్వాన్నే నడపొచ్చట. బ్లూమ్‌బెర్గ్ సంస్థ తాజాగా విడుదల చేసిన రాబిన్‌హుడ్ ఇండెక్స్-2018 నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలోని అత్యంత సంపన్నులైన వ్యక్తుల సంపదతో ఎన్నిరోజులపాటు ఆయా దేశాల ప్రభుత్వాలను నడిపించవచ్చునే అంశానికి సంబంధించి ఈ సంస్థ కొన్ని ఆసక్తికరమైన లెక్కలు బయటపెట్టింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ నికర ఆస్తి రూ.2.9 లక్షల కోట్లు (445 బిలియన్ డాలర్లు). భారత ప్రభుత్వం రోజువారీ ఖర్చు రూ.12,769 కోట్లు. అంటే అంబానీ ఆస్తితో భారత ప్రభుత్వాన్ని 20 రోజులపాటు నడపవచ్చు.

రంగాల వారీగా ...

రంగాల వారీగా చూస్తే మన దేశంలోని అత్యంత సంపన్నుల్లో 19 మంది ఫార్మా రంగానికి, 14 మంది ఆటోమొబైల్ రంగానికి, 11 మంది కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగానికి చెందిన వ్యక్తులు ఉన్నారు.

ప్రపంచ జిడిపిలో 13.2 శాతం

ప్రపంచంలోని 68 దేశాల్లో 100 కోట్ల డాలర్ల (బిలియన్ డాలర్లు)కంటే ఎక్కువ సంపద ఉన్న వ్యక్తులు 2,694 మంది, కంపెనీలు 2,157 ఉన్నాయి. వీరి సంపద మొత్తం విలువ 10.5 లక్షల కోట్ల డాలర్లు (సుమారు రూ.682.5 లక్షల కోట్లు). ప్రపంచ జిడిపిలో ఇది 13.2 శాతానికి సమానం. గత ఏడాది కాలంలోనే ఈ కుబేరుల సంపద విలువ 31 శాతం పెరిగింది.

అమెరికాను అధిగమించిన చైనా

ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న బిలియనీర్ల [illegible]



సంవత్సరం చైనా ఈ విషయంలో అమెరికాను మించిపోయింది.

అమెజాన్ అధినేత అత్యంత ధనికుడు

ఈ సంవత్సరం 123 బిలియన్ డాలర్ల ఆస్తులతో అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్ ప్రపంచంలో అత్యంత సంపన్నుడిగా నిలిచారు. తర్వాత 102 బిలియన్ డాలర్ల ఆస్తులతో వారెన్ బఫెట్ రెండో స్థానంలో, 90 బిలియన్ డాలర్ల ఆస్తులతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ మూడో స్థానంలో, 79 బిలియన్ డాలర్ల ఆస్తులతో ఫేస్‌బుక్ అధినేత మార్క్ జుకర్‌బర్గ్ నాలుగో స్థానంలో నిలిచారు.

ఉద్యోగిలా బతికే వాడిని...

ఇక దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా కొనసాగుతున్నారు.తాను రిలయన్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టకపోయి ఉంటే ప్రపంచ బ్యాంకులో పనిచేసేవాడినని, లేదా ఏదైనా యూనివర్సిటీలో టీచింగ్ ప్రొఫెషన్ ఉండి ఉండేవాడినని ఇటీవల జరిగిన రిలయన్స్ గ్రూప్ 40 ఏళ్ల ఉత్సవంలో తన కుటుంబానికి [illegible] కొన్ని విషయాలను ముకేశ్ అంబానీయే స్వయంగా [illegible]

ఏపిలో భారీ పెట్టుబడులు

[illegible] ఉన్నారు. అమరావతిని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రిలయన్స్ [illegible]

డ్రైవర్ జీతం ఎంతో తెలుసా?

ప్రపంచ సంపన్నుల్లో ఒకరు, రిలయన్స్ ఇండస్ట్రీ అధినేత ముఖేష్ అంబానీ డ్రైవర్ జీతం ఎంతనుకుంటున్నారు? ఆ..ఆసియాలోనే అత్యధిక సంపన్నుడు అంబానీయే కనుక ఆయన హోదాకు తగ్గట్టుగా 50, 60 వేల రూపాయలో ఉంటుందని అనుకుంటాం. అసలు జీతం ఎంతో తెలిస్తే ముక్కున వేలేసుకోవడమే కాదు. ఉన్న ఉద్యోగాన్ని వదులుకొని ఆయన వద్ద డ్రైవర్ ఉద్యోగానికి వెళితే బాగుండని అనుకుంటాం. ఆయన డ్రైవర్ జీతం అక్షరాల నెలకు రెండు లక్షల రూపాయలు మరి. ఈ రోజుల్లో ఐటీ ఉద్యోగులకు దేశంలో అంతరావడం లేదు.

అయితే ఆయన డ్రైవర్ ఎంపికకు ఐటీ ఉద్యోగి ఎంపికకన్నా ఎక్కువగా ప్రక్రియ ఉంటుందట. అంబానీ తనకు డ్రైవర్ కావాలనుకున్నప్పుడు ఎంపిక చేసే బాధ్యతను ఓ కంపెనీకి కాంట్రాక్ట్ కింద అప్పగిస్తాడట. సదరు కాంట్రాక్ట్ తీసుకున్న కంపెనీ ఎంతోమంది అర్హులను పిలిచి వారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఇద్దరినో ముగ్గురినో ఎంపిక చేస్తుందట.

ఆ ఇద్దరి, ముగ్గురులో తనకు ఎవరు కావాలో, ఎంత మంది కావాలనే అంశమై అంబానీ తుది ఎంపిక చేసుకుంటారట. ఎంపికకు కావాల్సిన ప్రమాణాలను కూడా అంబానీయే సూచిస్తారని తెల్సింది. అంబానీ మొత్తం ఆస్తి విలువ ఎంతో తెలుసుకదా? 2,9, 900 కోట్ల రూపాయలు. ఆయన ఇల్లు కూడా ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ఇప్పుడు అంబానీ డ్రైవర్ జీతానికి సంబంధించిన అంశం ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తోంది.

-సత్యగోపాల్, హైదరాబాద్

ఆసియాలోనే టాప్

ముకేష్ అంబానీ ఘనత ఆసియా మొత్తం విస్తరించింది. ఆసియా ఖండంలోనే అత్యంత ధనవంతమైన కుటుంబంగా ఫోర్బ్స్ ప్రకటించింది. ఆయన కుటుంబ నికర సంపద 44.8 బిలియన్ డాలర్లకి చేరింది. గత ఏడాది కంటే 19 బిలియన్ డాలర్ల సంపద పెరగటం విశేషం. ఆసియా ఖండంలోనే సంపన్న కుటుంబాల్లో టాప్ ఉండే శాంసంగ్ అధినేత లీస్ కుటుంబం ఈసారి.. 40.8 బిలియన్ డాలర్లతో రెండో స్థానానికి పడిపోయింది. ఆసియా ఖండంలో నెంబర్ వన్ రియల్ ఎస్టేట్ బిజినెస్ కంపెనీ సన్ హంగ్ కై ప్రాపర్టీస్ సంస్థ అధినేత హాంగ్ కాంగ్ క్వాంక్ కుటుంబం ఈసారి మూడో స్థానానికి పడిపోయింది. వీరి ఆస్తులు 40.4బిలియన్ డాలర్లు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కుటుంబం ఈసారి ఆసియా ఖండంలోనే అత్యంత ధనవంతమైన కుటుంబంగా అవతరించింది. భారతదేశం నుంచి టాప్ టెన్‌లో కూడా మరెవరూ లేరు. టాప్ 50 మందిలో మాత్రం 18 సంపన్న కుటుంబాలు భారతదేశం నుంచి ఉన్నాయి. విప్రో ప్రేమ్ జీ, హిందూజ, మిట్టల్, మిస్త్రీ, బిర్లా, గోద్రేజ్, బజాజ్, జిందాల్, ఐచర్, బుర్మాన్స్, శ్రీ సిమెంట్ అధినేతల కుటుంబాలు ఉన్నాయి. మరే దేశం నుంచి ఇన్ని సంపన్న కుటుంబాలు లేవు.





దేశంలోనే అత్యంత సంపన్నుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ. ఆతనొక్కడికున్న సంపదతో 20 రోజుల పాటు భారత దేశంలోని కేంద్ర ప్రభుత్వాన్నే నడపొచ్చట. తాజాగా బ్లూమ్‌బెర్గ్ సంస్థ విడుదల చేసిన రాబిన్‌హుడ్ ఇండెక్స్-2018 నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

cinema@suryaa.com

సూర్య సినిమా

సినిమాటోగ్రఫీతో సమ్మోహనం చేసేందుకు..!



ఒక సినిమా అద్భుతంగా రూపొందడంలోనూ, ఘన విజయం సాధించడంలోనూ సినిమాటోగ్రఫి అత్యంత కీలక పాత్ర పోషిస్తుందనే విషయం తెలిసిందే. ఒక సినిమాకు- సాంకేతిక నిపుణులకు సంబంధించి.. దర్శకుడి తర్వాత స్థానం సినిమాటోగ్రాఫర్‌దే అనడంలో సందేహం లేదు. అందుకే మిగతా విషయాల్లో కలగజేసుకున్నా చేసుకోకపోయినా.. తమ సినిమాలకు పని చేసే సినిమాటోగ్రాఫర్స్ విషయంలో అగ్ర హీరోలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటారు.

అందుకే.. 'భరత్ అనే నేను' చిత్రం అనంతరం మహేష్‌బాబు నటించే సినిమా కోసం సినిమాటోగ్రాఫర్‌ని లాక్ చేయడం వార్తగా మారింది. సి.అశ్వినీదత్-దిల్ రాజు సంయుక్తంగా.. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం కోసం ప్రముఖ బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్‌ని ఎంపిక చేశారు.

మోహనన్ బాలీవుడ్ సూపర్ హిట్ ఫిలింస్ 'డాన్, తలాష్, రాయిస్' చిత్రాలకు ఛాయాగ్రహణం అందించారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్‌బాబు సినిమాను తెరకెక్కించే అవకాశం లభించడం పట్ల మోహన్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తనదైన ఛాయాగ్రహణంతో మోహన్ సమ్మోహనం చేస్తాడని మహేష్‌బాబు ఫ్యాన్స్ ఆశలు పెట్టుకోవడం ఖాయం!!

డేర్ డెవిల్ పోలీసాఫీసర్‌గా దేవసేన



విజయశాంతి తర్వాత తెలుగులో లేడీ సూపర్‌స్టార్ అనిపించుకున్న ఘనత అనుష్కకే చెందుతుంది. అందుకే, విజయశాంతి నటించగా ఘన విజయం సాధించిన 'కర్తవ్యం' చిత్రాన్ని అనుష్కతో భారీ స్థాయిలో రీమేక్ చేసేందుకు తెర వెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.

అనుష్కకు కూడా డేర్ డెవిల్ పోలీసాఫీసర్‌గా నటించాలని ఎప్పట్నుంచో కోరిక అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అందుకే ఆలిండియాలో అనుష్కకు ఇప్పుడున్న క్రేజ్‌ని దృష్టిలో ఉంచుకొని.. 'కర్తవ్యం' చిత్రాన్ని రీమేక్ చేయడం కానీ, లేదా ఆ సినిమాను స్ఫూర్తిగా తీసుకొని వేరే కథ తయారు చేయడం కానీ చేయాలని చూస్తున్నారని సమాచారం అందుతోంది.

తమిళంలో జ్యోతిక నటించగా ఇటీవల విడుదలై ఘన విజయం సాధిస్తున్న 'నాచియార్' అనే చిత్రాన్ని తెలుగులో అనుష్కతో రీమేక్ చేస్తే ఎలా ఉంటుందనే దిశగానూ ఆలోచనలు చేస్తున్నారని, అయితే తమిళ చిత్రాన్ని రీమేక్ చేయడం కంటే.. 'కర్తవ్యం' చిత్రాన్ని రీమేక్ చేయడమే బెటరని అనుష్క సన్నిహితులు అభిప్రాయపడుతున్నారనే గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి!!



పాపం ప్రియా ప్రకాష్ వారియర్ చేతులు అలా కట్టేశారంట

సోషల్ మీడియా పుణ్యమా అని ప్రియ ప్రకాష్ వారియర్ పాపులారిటీ రోజురోజుకీ.. మన ఇండియన్ సొసైటీలో పాపం పెరిగినట్లు పెరిగిపోతోంది. అయినా సరే ఆమె మాత్రం కొత్త సినిమాలకు సంతకం చేయలేకపోతోంది. ఎందుకంటే..??

ఈ భాష.. ఆ భాష అని లేదు. ఇండియాలో ఉన్న అన్ని భాషల నుంచి ప్రియ ప్రకాష్ వారియర్‌కు అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెకు ఏర్పడిన క్రేజ్‌ని క్యాష్ చేసుకునేందుకు పలు భాషలకు చెందిన దర్శకులు, నిర్మాతలు ఆమె ఇంటి ముందు క్యూ కడుతున్నారు.

ప్రియ ప్రకాష్‌కి కూడా ఆ ఆఫర్స్ అన్నీ కాకపోయినా.. వాటిలో మంచివి కొన్ని ఎంపిక చేసుకొని సంతకాలు చేయాలని ఉంది. కానీ ఆమె అలా చేయలేకపోతోంది. ఎందుకంటే.. ఆమె చేతులు కట్టేసి ఉండడం అందుకు కారణం! అవును చేతులు కట్టేసి ఉంటే.. ఆమె సంతకం ఎలా పెట్టగలుగుతుంది?

విషయం ఏమిటంటే.. ప్రియ ప్రకాష్ నటిస్తున్న 'ఒరు అదార్ లవ్' అనే చిత్రం విడుదలయ్యేంత వరకు వేరే సినిమా చేయకూడదని సదరు చిత్ర దర్శకనిర్మాతలు ప్రియ ప్రకాస్‌తో గట్టి ఒప్పందం చేసుకుని ఉన్నారు. దాంతో.. ఎంత టెంప్టింగ్ ఆఫర్స్ వస్తున్నా.. ఆమె ఒప్పుకోలేకపోతోంది. తనకు ఇస్తామంటున్న రెమ్యూనరేషన్‌లో షేర్ ఇస్తామన్నా కూడా 'ఒరు అదార్ లవ్' దర్శకనిర్మాతలు అందుకు ఒప్పుకోవడం లేదని మలయాళ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

ఎందుకంటే.. 'ఒరు అదార్ లవ్' సినిమాపైనే వారికి కోట్లాది రూపాయలు లాభంగా వస్తున్నాయి. ఈ చిత్రం తెలుగు డబ్బింగ్ రైట్స్ రెండు కోట్లు పలికాయని, తమిళంలోనూ ఇంచుమించుగా అంతేమొత్తంలో పలికే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. అంతేకాదు.. ఈ మొత్తానికి రెండుమూడు రెట్లు ఎక్కువగా హిందీ డబ్బింగ్ రైట్స్ రూపంలో రానున్నాయని అంచనా వేస్తున్నారు.

అందువల్ల తమ సినిమా విడుదలయ్యేంతవరకు వేరే సినిమాకు సంతకం చేయకూడదని తాము రాయించుకున్న కాంట్రాక్ట్‌ను సడలించేందుకు 'ఒరు అదార్ లవ్' దర్శకనిర్మాతలు ససేమిరా అంటున్నారని సమాచారం!!

కాజల్ కాదనుకున్నది శ్రియ సొంతమైంది!

వెంకీతో ముచ్చటగా మూడోసారి శ్రియ



నేనే రాజు నేనే మంత్రి' చిత్రంతో దర్శకుడిగా ఫామ్‌లోకి వచ్చిన తేజ.. ఆ చిత్రం హిట్టవ్వడంతో తనకు వచ్చిన చిత్రంలోనూ కాజల్‌ని హీరోయిన్‌గా తీసుకోవాలనుకున్నాడు. కాజల్‌ని హీరోయిన్‌గా పరిచయం చేసింది తేజానే అన్న విషయం తెలిసిందే!

కళ్యాణ్‌రామ్‌తో తేజ దర్శకత్వంలో రూపొందిన 'లక్ష్మీకళ్యాణం' చిత్రంతోనే కాజల్ హీరోయిన్‌గా తెరగేట్రం చేసింది. కళ్యాణ్‌రామ్‌తో జత కట్టడం ద్వారా ఎంట్రీ ఇచ్చిన కాజల్.. మళ్లీ ఇప్పుడు కళ్యాణ్‌రామ్‌తో కలిసి 'ఎం.ఎల్.ఎ' చిత్రం చేస్తోంది.

చేతిలో పెద్దగా సినిమాలేవీ లేకపోయినప్పటికీ.. తేజ దర్శకత్వంలో వెంకటేష్ హీరోగా రూపొందుతున్న 'ఆట నాదే.. వేట నాదే' చిత్రంలో నటించేందుకు కాజల్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కాజల్ కోటిన్నర డిమాండ్ చేస్తుండడం నచ్చక.. కాజల్‌ను తీసుకోవడం లేదనే వాదన కూడా ఉంది. తాజా సమాచారం మేరకు కాజల్ స్థానంలో శ్రియను తీసుకుంటున్నారని తెలుస్తోంది.

శ్రియ ఇంతకుముందు వెంకటేష్‌తో 'సుభాష్‌చంద్ర బోస్, గోపాల.. గోపాల' చిత్రాలు చేసింది. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి వెంకీతో జత కడుతోంది. త్వరలోనే తన విదేశీ ప్రియుడ్ని పెళ్లి చేసుకునేందుకు సిద్ధపడుతున్న శ్రియ.. పెళ్లి తర్వాత కూడా నటన కొనసాగించాలని గట్టిగా కోరుకుంటోందని సమాచారం.

ఏది ఏమైనా.. కాజల్ కాదన్న సినిమా శ్రియ సొంతమవ్వడం సహజంగానే చర్చనీయాంశమవుతోంది!

కెరీర్‌కి కిర్రాక్ పుట్టించే చిత్రం



నిఖిల్ హీరోగా యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌గా తెరెకెక్కిన 'కిర్రాక్ పార్టీ' చిత్రాన్ని త్వరలో చేయనున్నారు. షూటింగ్ పూర్తికాగా, శరవేగంగా పోస్ట్-ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఇటీవలే విడుదలైన 'కిర్రాక్ పార్టీ' టీజర్ మరియు పాటలకు విశేష స్పందన వస్తున్నది. కాలేజీ క్యాంపస్ డ్రామాగా వస్తుండడంతో 'కిర్రాక్ పార్టీ' నిఖిల్ కు 'హ్యాపీ డేస్' తరహా మరో భారీ విజయం అవుతుందని అంతా ఆశిస్తున్నారు.

'కిర్రాక్ పార్టీ'తో శరన్ కొప్పిశెట్టి దర్శకునిగా పరిచయమవుతున్నారు. నిఖిల్‌తో 'స్వామి రా రా', 'కార్తికేయ' వంటి హిట్ చిత్రాలు తీసిన దర్శకులు సుధీర్ వర్మ, చందూ మొండేటి ఈ చిత్రానికి స్క్రీన్-ప్లే, మాటలు రాయడం మరో విశేషం.

సంయుక్త హెగ్డే, సిమ్రాన్ పరీన్జ నిఖిల్ సరసన హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర, కిషోర్ గరికిపాటి, అజయ్ సుంకర, అభిషేక్ అగ్రవాల్ నిర్మాతలుగా ఏ.కే.ఎంటర్టైన్మెంట్స్ మరియు ఏటివి బ్యానర్‌లపై నిర్మిస్తున్న 'కిర్రాక్ పార్టీ' నితిన్ కెరీర్‌లో మరో హిట్ అవుతుందేమో చూడాలి!!



రాశి ఖన్నా జత కట్టేది రామ్‌చరణ్‌తో?

రాజమౌళి మల్టీస్టారర్‌లో ఒక హీరోయిన్‌గా రాశిఖన్నాను తీసుకోవడం దాదాపుగా ఖరారైపోయినట్లేనని ప్రచారం జరుగుతుండడం తెలిసిందే. ఎన్టీఆర్‌తో రాశి ఖన్నా జత కట్టనుందంటూ కూడా వార్తలు షికారు చేశాయి. అయితే తాజా సమాచారం ప్రకారం.. రాజమౌళి మల్టీస్టారర్‌లో రాశిఖన్నాను తీసుకోవడం ఖాయమే అయినప్పటికీ.. సినిమాలో రాశి ఖన్నా రొమాన్స్ చేసేది మాత్రం ఎన్టీఆర్‌తో కాదని, రామ్‌చరణ్‌తో అని తెలుస్తోంది. అంటే ఎన్టీఆర్ కోసం హీరోయిన్‌ని వెతికే పనిలో రాజమౌళి బిజీగా ఉంటారన్న మాట. ఈ మల్టీ స్టారర్ ఆగస్టులో ప్రారంభం కానుందని తెలుస్తోంది. ప్రస్తుతం మహేష్‌బాబుతో కొరటాల శివ దర్శకత్వంలో 'భరత్ అనే నేను' చిత్రంతో పాటు బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్‌చరణ్‌తో ఇంకా పేరు పెట్టని చిత్రాన్ని నిర్మిస్తూ అందరి దృష్టినీ అమితంగా ఆకట్టుకొంటున్న ప్రముఖ నిర్మాత డి.వి.వి.దానయ్య ఈ మల్టీ స్టారర్‌ని నిర్మించనున్నారు. ఎన్టీఆర్-రామ్‌చరణ్-రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి బడ్జెట్ ఎంతన్నది ఇంకా తెలియాల్సి ఉంది!!

సప్తగిరిని సరికొత్తగా చూపించే చిత్రం



సప్తగిరి కమీడియన్‌గా చేస్తూనే హీరోగా సినిమాలు చేస్తున్నాడు. తాజాగా 'సప్తగిరి ఎల్ఎల్ బి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ నటుడు తాజాగా హీరోగా మరో సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డితో సప్తగిరి సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈశ్వర్ రెడ్డి గతంలో అల్లరి నరేష్ తో 'సిద్దు ఫ్రమ్ శీకాకుళం' సినిమాకు దర్శకత్వం వహించాడు.

సప్తగిరి, ఈశ్వర్‌రెడ్డి కలయికలో రూపొందే సినిమా న్యూస్ త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ సినిమాకు కథ విక్రమ్ రాజ్ అందించగా మాటలు డైమండ్ రత్నబాబు రాసున్నారు. టీం వర్క్ తో పక్కా స్క్రిప్ట్ తో రూపొందుతున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉండబోతోందని సమాచారం!!

ఇన్‌క్రెడిబుల్ లవ్‌స్టోరీ

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ శిష్యుడు అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఆర్ ఎక్స్ 100'. ఇన్‌క్రెడిబుల్ లవ్‌స్టోరి ట్యాగ్ లైన్.

కార్తికేయ, పాయల్ రాజపుట్ ఇందులో హీరోహీరోయిన్లు. అశోక్ రెడ్డి గుమ్మకొండ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రీలుక్ విడుదల చేశారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. రావురమేష్, సింధూర పువ్వు రాంకీ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. హైలీ ఎమోషనల్ రియలిస్టిక్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక బృందం పని చేస్తోంది. నేషనల్ అవార్డు విన్నర్ ప్రవీణ్. కే.ఎల్ ('కబాలి' ఫేమ్) ఈ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. తెలుగులో ఆయనకు ఇదే తొలి చిత్రం కావడం విశేషం. వేసవిలో సినిమాను విడుదల చేస్తామని దర్శకనిర్మాతలు చెబుతున్నారు!!



ప్రధాని మోడీకి చెప్పు చూపించాడని...

చెన్నై : ప్రధాని నరేంద్ర మోడీకి చెప్పు చూపించాడనే కారణంతో 46 ఏళ్ల వ్యక్తి ఒకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నైలో ఓ ప్రభుత్వం పథకం ఆవిష్కరణకు 2017 డిసెంబర్ 21న అక్కడికి వెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీకి పాల్లిని అనే వ్యక్తి చెప్పు చూపిస్తూ అవమానపరిచాడు. ఈ ఘటనపై సుమోటో ఫిర్యాదు దాఖలైంది. దీంతో ఆ ఘటనకు పాల్పడిన పాల్లినిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. అతన్ని అరెస్ట్ చేసి, ఎగ్మూర్ కోర్టులో హాజరు పరిచారు. ప్రస్తుతం అతనిపై 15 రోజుల రిమాండ్ విధించారు. అయితే, రాజకీయ నాయకులపై లేదా పార్టీ నేతలపై ప్రజలు అసహనం చూపించడం ఇదే తొలిసారి కాదు. తమ నేతలపై ఉన్న అసహనాన్ని ప్రజలు, లీడర్ల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, కూరగాయలు ముఖంపై విసిరేసి, ఇంకు, షూస్‌లు వారిపైకి విసురుతూ తమ నిరసనను వ్యక్తం చేస్తారు. గతంలో కూడా ఇలాంటి కేసులు చాలానే నమోద య్యాయి. సెక్యూరిటీ సర్కిళ్లను వెనక్కి నెట్టేసి మరీ ఈ ఘటలను పాల్పడుతుంటారు. అంతకుముందు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌పై ఓ మహిళ కోడిగుడ్లను విసిరేసి తన నిరసన వ్యక్తం చేసింది. ఒడిశా బాలసోర్‌లో ప్రజా ర్యాలీ జరుపుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. పట్నాయక్‌పై గుడ్లను విసురుతున్న ఘటనను గుర్తించిన ఆయన సెక్యూరిటీలు ఆ మహిళను అడ్డుకున్నారు. ఇలా ప్రజలు తమ రాజకీయ నేతలపై తమ అసహనాన్ని వ్యక్తపరుస్తుంటారు.

జమిలి దిశగా కేంద్రం అడుగులు

- ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందకు కేంద్రం ఆసక్తి • ఈ ప్రతిపాదనను లా కమిషన్‌కు నివేదించేందుకు కసరత్తు • తద్వారా వివిధ స్థాయిల్లో చర్చ జరుగుతుందని యోచన • ఏకాభిప్రాయం వ్యక్తమైతే ఈ ప్రతిపాదన ఫలవంతం • లోక్‌సభ ఎన్నికలతో పాటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ • చట్టాల్లో ఏయే సవరణలు తీసుకురావాలనే అంశంపై ప్రభుత్వం చర్చ • మరో వైపు ఉమ్మడి పౌర స్మృతిపై లా కమిషన్ కసరత్తు • జమిలి ఎన్నికలతో భారీ వ్యయ ప్రయాసలకు కళ్లెం • ఢిల్లీలో జరిగిన 13 రాష్ట్రాల పార్టీ ముఖ్యమంత్రులు సమావేశంలో చర్చ • సత్వరం దీనిపై ఏకాభిప్రాయం సాధించాలని మోడీ సూచన



న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల దిశగా దేశమంతటా విస్తృత చర్చ జరిగేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించే ప్రతిపాదనను లా కమిషన్‌కు నివేదించే అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిశీలిస్తోంది. లా కమిషన్‌కు ఈ అంశాన్ని నివేదిస్తే వివిధ స్థాయిల్లో జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతుందని ప్రభుత్వం యోచిస్తున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపాదించిన జమిలి ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని సీనియర్ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. అయితే, ఏకకాల ఎన్నికల అంశాన్ని లా కమిషన్‌కు నివేదించడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని మరికొందరు అధికారులు తెలియజేశారు. జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం వ్యక్తమైతే ఈ ప్రతిపాదన ఫలవంతమవుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చట్టాల్లో ఏయే సవరణలు తీసుకురావాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు సాగిస్తోందని పేర్కొన్నాయి. మరో వైపుఉమ్మడి పౌర స్మృతిపై లా కమిషన్ ప్రస్తుతం కసరత్తు సాగిస్తున్న క్రమంలో జమిలి ఎన్నికల ప్రతిపాదననూ కమిషన్‌కు నివేదిస్తారని భావిస్తున్నారు. ప్రధాని మోడీ ప్రతిపాదించిన జమిలి ఎన్నికలపై గత కొన్ని సంవత్సరాలుగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. పదే పదే ఎన్నికలు వస్తుండడంతో ప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించలేకపోతున్నాయని, జమిలి ఎన్నికలతో ఈ ఇబ్బందులు అధిగమించడంతో పాటు భారీ వ్యయ ప్రయాసలకు కళ్లెం వేయవచ్చని కేంద్రం వాదిస్తోంది. ఈ ప్రతిపాదనపై ఇప్పటికే బీజేపీ చీఫ్ అమిత్ షా ఆ పార్టీ సీఎంలు, డిప్యూటీ సీఎంలతో చర్చించారు. ఈసీ సైతం జమిలి ఎన్నికలకు సానుకూలంగా ఉన్నా ఇది ఆచరణకు నోచుకోవాలంటే పలు రాజ్యాంగ సవరణలు అవసరమని ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లాలని సూచిస్తోంది. ఇటీవల భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరితో ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో 13 రాష్ట్రాల పార్టీ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. వారికందరికీ రాబోయే సార్వత్రిక ఎన్నికలను భాజపాకు అనుకూల ఫలితాలు వచ్చేలా ఎదుర్కొనడానికి ఎలాంటి వ్యూహరచన చేయాలో సమావేశంలో నిర్ణయించారు. పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనను ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సత్వరం దీనిపై ఏకాభిప్రాయం సాధించాలని అంటున్నారు. 2018-19 లోగా ఏకాభిప్రాయం రాకపోతే గనుక.. కనీసం 2022 లోగా సాధించాలని పార్టీ నాయకులు మార్గనిర్దేశం చేయడం గమనార్హం. భాజపా చెబుతున్నట్లుగా ఇప్పటికిప్పుడు అన్ని రాష్ట్రాల నుంచి ఏకాభిప్రాయాన్ని సాధించడం అంత సులువైన సంగతి కాదు. ఎటూ వాళ్లే గడువు విషయంలో రాజీపడి 2022 లోగా అంటున్నారు గనుక.. అప్పటిదాకా ఏకాభిప్రాయం పనిలోనే ఉంటారని.. 2019 ఎన్నికలు షెడ్యూలు ప్రకారమే జరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబునాయుడు కూడా ముందస్తు ఎన్నికలు వస్తాయనే ఉద్దేశంతోనే సన్నద్ధం అవుతున్నట్లుగా కొన్ని సంకేతాలు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి కూడా ముందస్తు ఎన్నికలు వచ్చినా రావచ్చుననే ఉద్దేశంతోనే.. దానికి తగినంత సమయం ఉండేలాగా పాదయాత్రను ప్రారంభించారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఇటీవల ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి రమణ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ మోడీ సూచిస్తున్న జమిలి ఎన్నికల మీద చర్చించామని తెలిపారు. తరచు దేశంలో ఎన్నికల వల్ల నష్టాల గురించి వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి ఉంటుందని నిర్ణయించామన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదన లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే పరిశీలనలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ఆరోగ్య బీమా పథకంతో దేశంలోని 10 కోట్ల కుటుంబాల్లోని 50 కోట్ల మంది పేదలకు రూ. 5 లక్షల చొప్పున ఆరోగ్య బీమా అమలువుతుందని, దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు.

కలకలం రేపుతున్న ఉగ్రవాది వీడియో



జమ్మూ : కొత్తగా బయటకు వచ్చిన కరడుగట్టిన ఉగ్రవాది వీడియో ఇప్పుడు తీవ్ర చర్చనీయంగా మారింది. గత నెలలో శ్రీనగర్ ఆసుపత్రి నుంచి తప్పించుకుపోయిన పాకిస్తాన్ ఉగ్రవాది నవీద్ జట్ తాజాగా ఆ వీడియోలో కనిపించాడు. అది కూడా జమ్మూ కాశ్మీర్‌లో ప్రభావం ఉన్న ఉగ్రవాద సంస్థ హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ సమీర్ టైగర్ మరో ఐదుగురితో కలసి ఉంది. దీని ప్రకారం పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో హిజ్బుల్ ముజాహిదీన్ కలసి పని చేస్తున్నదని మరోసారి స్పష్టమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దక్షిణ కాశ్మీర్‌లోని ఏదో ఒక ప్రాంతంలో ఆ వీడియో తీసి ఉంటారు. నవీద్ తప్పించుకున్న ఘటనపై పోలీసులు విచారించగా అతడిని తప్పించేందుకు నాలుగు నెలల క్రితమే ప్రణాళికలు సిద్ధం చేసి ఉగ్రవాదులు అమలు చేసినట్లు, దానికి హిజ్బుల్ ముజా హిదీన్ సాయం చేసినట్లు గుర్తించారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియో లో మొత్తం ఐదుగురు నుంచి ఆరుగురు ఉన్నారు. వారందరి చేతుల్లో కూడా ఆయుధాలు ఉన్నాయి. నవీద్ లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాది.

'నెరవేరిన హర్మన్ ప్రీత్ కౌర్ చిరకాల వాంఛ'



చండీగఢ్ : భారత మహిళా టీ20 క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కల నెరవేరింది. సమస్యలన్నీ పరిష్కారం కావడంతో ఎట్టకేలకు తనకు ఇష్టమైన పోలీసు ఉద్యోగంలో చేరింది. పంజాబ్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్మన్ ప్రీత్ కౌర్ యూనిఫామ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, డీజీపీ సురేశ్ అరోరా నక్షత్రాల సింబల్స్‌ను అమర్చారు. ఈ సందర్భంగా అమరీందర్ సింగ్ మాట్లాడుతూ, దేశానికి గర్వకారణంగా నిలిచిన హర్మన్ ప్రీత్ తన బాధ్యతలు మరింత నిబద్ధతతో చేపడతారని ఆశిస్తున్నానని అన్నారు. వృత్తిలో ఆమె మరిన్ని ఘనతలు సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కాగా, ఇండియ న్ రైల్వేస్‌లో ఉద్యోగం చేస్తున్న హర్మన్ ప్రీత్‌కు ఒప్పంద కాలం పూర్తి కాకపోవ డంతో సమస్యలు ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో పంజాబ్ ముఖ్య మంత్రి కలుగజేసుకుని ఆమె డీఎస్పీ ఉద్యోగం స్వీకరించేందుకు సహాయం చేసిన సంగతి తెలిసిందే.

పుట్టెడు దుఃఖంలోనూ విధులకే ప్రాధాన్యం ఇచ్చిన కానిస్టేబుల్

- పోలీస్ వ్యవస్థకే వన్నె తెచ్చిన భూపేంద్ర • కుమార్తె చనిపోయినట్టు తెలిసినా విధి నిర్వహణకే ప్రాధాన్యం • కత్తిపోట్లకు గురై చావు బతుకుల మధ్య ఉన్న వ్యక్తిని కాపాడిన వైనం • అభినందిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు



లక్నో : ఉత్తర ప్రదేశ్‌లోని ఓ కానిస్టేబుల్‌పై సర్వత్ర ప్రశంసల వర్షం కురుస్తోంది. పుట్టెడు దుఃఖంలోనూ విధులకే ప్రాధాన్యం ఇచ్చిన అతడిని చూసి మొత్తం పోలీస్ వ్యవస్థే గర్వపడుతోంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు... అది ఫిబ్రవరి 23. ఉదయం 9 గంటలవుతోంది. షహరాన్‌పూర్‌లో 100 పోలీసు వాహనంపై హెడ్ కానిస్టేబుల్ భూపేంద్ర తోమర్ (57), అతడి బృందం అప్రమత్తంగా ఉంది. అదే సమయంలో బడాగావ్ ప్రాంతంలో రోడ్డుపై ఓ వ్యక్తి కత్తిపోట్లతో పడి ఉన్నాడని సమాచారం అందింది. క్షణం కూడా ఆలస్యం చేయకుండా భూపేంద్ర తన బృందంతో ఆ ప్రాంతానికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఉండగానే భూపేంద్రకు మరో ఫోన్ కాల్ వచ్చింది. తన కుమార్తె జ్యోతి (27) అకస్మాత్తుగా మృతి చెందిందనేది ఆ ఫోన్ కాల్ సారాంశం. నర్స్‌గా పని చేస్తున్న జ్యోతికి గత ఏడాదే వివాహం అయింది. వార్త విన్న వెంటనే భూపేంద్ర గుండెలు పగిలిపోయినంత పనైంది. షాక్‌కు గురయ్యారు. ఇంకొకరైతే వెంటనే ఇంటికి వెళ్లేవారే. కానీ భూపేంద్రకు తాను విధుల్లో ఉన్నానన్న విషయం గుర్తుకు వచ్చింది. అంతటి దుఃఖంలోనూ విధులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అనుకున్నారు. నిజానికి తన బృందాన్ని కాల్ వచ్చిన ప్రదేశానికి పంపించి ఆయన ఇంటికి వెళ్లవచ్చు. కానీ ఆయన ఆ పని చేయలేదు. ఉబికివస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ ఫోన్ కాల్ వచ్చిన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ రోడ్డుపై కత్తిపోట్లతో పడి ఉన్న వ్యక్తిని రక్షించి ఆసుపత్రికి తరలించి అతడి ప్రాణాలు కాపాడారు. 'చావు బతుకుల్లో ఉన్న ఓ వ్యక్తిని కాపాడడమే నా కర్తవ్యమని భావించా. అది నా విధి మాత్రమే. అంతే కానీ నేనేదో గొప్ప పని చేశానని అనుకోవడం లేదు' అని భూపేంద్ర చెప్పడం ఆయన గొప్పతనానికి నిదర్శనం. విషయం తెలిసిన షహరాన్‌పూర్ డీఐజీ శరద్ సచిన్, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పీ) బబ్లూ కుమార్‌లు భూపేంద్రను లక్నోలో సత్కరించనున్నారు.

మరో పెళ్లి చేసుకుంటాను... విడాకులిప్పించండి



న్యూఢిల్లీ : తన భార్య పాయల్‌తో వివాహ బంధం తిరిగి కోలుకోలేనంతగా దెబ్బ తింది కనుక, మరో వివాహం చేసుకునేందుకు ఆమెతో విడాకులు ఇప్పించాలని జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. 1994 సెప్టెంబర్ 1న పాయల్‌తో ఒమర్ అబ్దుల్లాకు వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే 2007లో ఒమర్, పాయల్ మధ్య తలెత్తిన మనస్పర్థలు తీవ్రరూపం దాల్చడంతో 2009 నుంచి వీరు విడిగా ఉంటున్నారు. దీంతో 2016 ఆగస్టు 30న తనకు పాయల్ నుంచి విడాకులు మంజూరు చేయాలని కోరుతూ ఒమర్ ట్రయల్ కోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో తమ మధ్య బంధం తిరిగి కోలుకోలేనంతగా దెబ్బ తిందని చెబుతూ ఒమర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఒమర్ వాదనలు విన్న జస్టిస్ సిద్ధార్థ మ్రిదుల్, జస్టిస్ దీపా శర్మ ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 23కి వాయిదా వేసింది. ఆలోగా పాయల్ స్పందన తెలియజేయాలని న్యాయవాదిని ఆదేశించింది.

డుమ్మా మాస్టర్!

- 29 రోజులు మాత్రమే రాజ్యసభకు హాజరైన సచిన్ టెండూల్కర్ • ఈ నెలాఖరుతో ముగియనున్న సచిన్ రాజ్యసభ పదవీ కాలం • సమావేశాల్లో హాజరు శాతం 7.3 మాత్రమే • సీనియర్ నటి రేఖ పరిస్థితి మరీ ఘోరం • 397 రోజుల సభలో హాజరు 18 రోజులే



న్యూఢిల్లీ : భారత క్రికెట్‌లో మాస్టర్ బ్లాస్టర్‌గా ఎదిగి కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న భారత రత్న సచిన్ టెండూల్కర్ రాజ్యసభ విషయంలో మాత్రం డుమ్మా మాస్టర్‌గా చరిత్రలో నిలచిపోయారు. 2012లో రాజ్యసభకు నామినేట్ అయిన ఆయన అప్పటి నుంచి ఆరు సంవత్సరాల పాటు ఎంపీగా పదవిలో ఉండి ఈ నెలాఖరులో పదవీ కాలాన్ని ముగించుకోనున్న సంగతి తెలిసిందే. ఈ ఆరు సంవత్సరాల కాలంలో మొత్తం 397 రోజులు రాజ్యసభ జరగగా, సచిన్ కేవలం 29 రోజులు సభకు హాజరు కావడం గమనార్హం. ఇందుకుగాను జీత భత్యాల రూపంలో ఆయన పొందిన మొత్తం రూ. 86,23,266. సచిన్ మొత్తం 22 ప్రశ్నలను రాజ్యసభ వేదికగా సంధించాడు. ఆయన హాజరు శాతం 7.3 మాత్రమే. సచిన్ రాజ్యసభలో ఒక్క బిల్లును కూడా ప్రవేశపెట్టలేదు. ఇక సచిన్‌తో పాటే రాజ్యసభలో అడుగు పెట్టిన బాలీవుడ్ సీనియర్ నటి రేఖ పని తీరు మరీ అధ్వానం. 397 రోజులకు గాను రేఖ కేవలం 18 రోజులు సభకు హాజరయ్యారు. ఆమె అందుకున్న జీత భత్యాల మొత్తం రూ. 99,59,178. ఒక్క ప్రశ్న కూడా ఆమె అడగలేదని రాజ్యసభ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీనితో వివిధ రంగాల్లో పేరు తెచ్చుకున్నారు కదా అని ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేయడం వల్ల దేశానికి, ప్రజలకు ఒరిగిన ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

ఆస్ట్రేలియాలో గన్ ఆమ్నెస్టీ

- ప్రభుత్వానికి సుమారు 57 వేల తుపాకులను అప్పగించిన ప్రజలు • ఆస్ట్రేలియాలో 2,50,000 లైసెన్స్ లేని తుపాకులు



కాన్‌బెర్రా : గన్ ఆమ్నెస్టీలో భాగంగా 57 వేల పై చిలుకు తుపాకులను ఆస్ట్రేలియన్లు ప్రభుత్వానికి అప్పగించారని ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. గన్ ఆమ్నెస్టీ అంటే ప్రజలు స్వచ్ఛందంగా తుపాకులను ప్రభుత్వానికి అప్పగించాలి, అలా అప్పగించిన వారికి ఎలాంటి శిక్షా ఉండదు. ఆస్ట్రేలియాలో 1996 నుంచి కఠిన చట్టాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రకటించిన మొదటి ఆమ్నెస్టీ పీరియడ్‌కు విశేష స్పందన వచ్చింది. గత మూడు నెలల కాలంలో 57,324 తుపాకులు, ఆయుధాలకు సంబంధించిన 2,432 విడి భాగాలు ప్రభుత్వానికి స్వాధీనం చేశారని ఆస్ట్రేలియా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రపంచంలోకెల్లా కఠిన చట్టాలు ఆస్ట్రేలియాలోనే ఉన్నప్పటికీ, ఆ దేశంలో 2,50,000 లైసెన్స్ లేని తుపాకులు ఉన్నట్లు అంచనా. ఉగ్రవాద దాడుల్లో వీటినే ఎక్కువగా వాడుతున్నట్లు అక్కడి పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆమ్నెస్టీ పిరియడ్ ముగిసిన తరువాత ఆస్ట్రేలియాలో ఎవరైనా లైసెన్స్ లేని తుపాకులతో కనిపిస్తే అమలులో ఉన్న చట్టం ప్రకారం 2,12,500 అమెరికన్ డాలర్ల జరిమానాతో పాటు 14 సంవత్సరాల జైలు శిక్ష ఎదుర్కోవాల్సి ఉంటుంది.

మాజీ మంత్రిపై రేప్ కేసు ఆరోపణలను

వెనక్కి తీసుకున్న మహిళా కానిస్టేబుల్

- సంవత్సరాల తరబడి మాజీ మంత్రి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారన్న మహిళ • సీడీ కూడా సమర్పించిన బాధితురాలు • తాజాగా కేసును వెనక్కి తీసుకుంటున్నట్టు కోర్టుకు చెప్పిన మహిళ • పోలీసుల బలవంతంతోనే అలా చెప్పాల్సి వచ్చిందని ఆరోపణ



చండీగఢ్ : పంజాబ్ మాజీ మంత్రి సచ్చా సింగ్‌పై లైంగిక ఆరోపణలు చేసిన మహిళా కానిస్టేబుల్ వాటిని వెనక్కి తీసుకున్నారు. శిరోమణి అకాలీ దళ్ నేత సచ్చా సింగ్ తనపై ఏళ్లుగా లైంగిక దాడికి పాల్పడ్డారన్న ఆమె ఆరోపణలు ఇటీవల పెను దుమారం సృష్టించాయి. ఈ కేసులో తొలుత చూపించిన వీడియోలో ఉన్నది తాను కానని, దానిని మార్ఫింగ్ చేశారని కోర్టుకు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసులే తనతో బలవంతంగా ఆరోపణలు చేయించారని పేర్కొన్నారు. రేప్ కేసు ఆరోపణలపై సచ్చా సింగ్‌ను గత ఏడాది సెప్టెంబర్ 29న అరెస్ట్ చేశారు. గురుదాస్‌పూర్ లోక్‌సభ ఉప ఎన్నికకు సరిగ్గా 11 రోజుల ముందు మహిళ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం. బాధిత మహిళ గతంలో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సచ్చాసింగ్ తనపై 2009 నుంచి లైంగిక దాడికి పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. ఇందుకు ఆధారంగా 20 నిమిషాల నిడివి ఉన్న ఓ సీడీని సమర్పించారు. అందులో మాజీ మంత్రి ఆమెతో సన్నిహితంగా ఉన్నట్టు ఉంది. రాజకీయంగా ఒత్తిడి తెచ్చి తన ఆస్తులను కూడా ఆయన అమ్ముకున్నారని ఆరోపించారు. కేసు విచారణలో భాగంగా కోర్టుకు హాజరైన బాధిత మహిళ సచ్చా సింగ్‌పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకున్నారు. కోర్టుకు సమర్పించిన సీడీలో ఉన్నది తాను కాదని, అది మార్ఫింగ్ సీడీ అని గురుదాస్‌పూర్ సెషన్స్ జడ్జికి తెలియజేశారు. పోలీసుల ఒత్తిడితోనే సచ్చా సింగ్‌పై ఆరోపణలు చేశానని, ఇప్పుడు వాటిని వెనక్కి తీసుకుంటున్నానని తెలి పారు. పోలీసులు తనతో తెల్ల కాగితంపై సంతకం తీసుకుని తరువాత వారికి ఇష్టం వచ్చినట్టుగా రాయించుకున్నారని ఆరోపించారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఈ నెల 12కు వాయిదా వేసింది. కాగా, బెయిలు కోసం సచ్చా సింగ్ పంజాబ్- హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

'చైనా ఖైదీలతో 'సీపెక్' ప్రాజక్టు పనులు చేయిస్తున్నారు'



ఇస్లామాబాద్ : చైనా- పాకిస్తాన్ ఎకనమిక్ కారిడార్ (సీపెక్) పేరుతో 60 బిలియన్ డాలర్లతో పాక్ భూభాగంలో చైనా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందు కోసం చైనా జైళ్ల నుంచి కొంత మంది ఖైదీలను తీసుకువచ్చి, సీపెక్ రోడ్డు నిర్మాణ పనులు చేయిస్తున్నారని వెల్లడైంది. ఈ విషయాన్ని పాకిస్తాన్ పార్లమెంటు సభ్యుడు నవాబ్ మహ్మద్ యూసఫ్ తల్పూర్ బయటపెట్టారు. అలాంటి ఖైదీలు ఇక్కడ కూడా నేరాలు చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అంటూ, అందువల్ల సీపెక్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాల్సి ఉందని సలహా ఇచ్చారు. దీనిపై పాక్ హోమ్ శాఖను సంప్రదించినప్పటికీ ఎలాంటి స్పందనా కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఖైదీలను ఉపయోగించుకోవడం సాధారణమే అయినప్పటికీ, చైనా నుంచి ఖైదీలను పాక్‌కు తీసుకురావడం ఆశ్చర్యకరమని ఆయన పేర్కొన్నారు. ఒక దేశం నుంచి మరో దేశానికి ఖైదీలను తీసుకురావడం అంటే సాధారణ విషయం కాదని, దీని గురించి రెండు దేశాల మధ్య రహస్య ఒప్పందం జరిగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, సీపెక్‌లో పని చేస్తున్న చైనా దేశీయులకు ప్రత్యేక భద్రత కల్పించామని పాక్ ప్రత్యేక సెక్రటరీ (ఇంటీరియర్) రిజ్వాన్ మాలిన్ తెలిపారని డాన్ పత్రిక కథనం ప్రచురించింది.

కేరళ మేగజైన్‌పై 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్' ప్రచారం

- పెనుదుమారం సృష్టించిన నటి గిలు జోసెఫ్ ఫోటో, కేసు నమోదు • కేరళ మేగజైన్ 'గృహలక్ష్మి' ప్రత్యేక సంచిక
- పెళ్లికాని గిలు జోసెఫ్‌తో ఫోటో షూట్
- బిడ్డకు పాలిస్తున్నట్లు కనిపించిన గిలు
- విమర్శల వెల్లువతో కేసు నమోదు



తిరువనంతపురం : కన్నబిడ్డ ఆకలి తీర్చడం తప్పా? నలుగురి ముందూ బిడ్డకు స్తన్యమివ్వాల్సి వస్తే సిగ్గుపడాలా? బిడ్డ కడుపు నింపే పనిని లైంగిక కోణం నుంచే చూడాలా? మారుతున్న కాలంలో మారుతున్న ప్రజలు ఈ ప్రశ్నలకు 'కాదు' అనే సమాధానం ఇస్తారు. అయితే, ఇదే భావాన్ని బహిరంగంగా వ్యక్తపరిస్తే భారత సమాజం హర్షించదు. కేరళ నటి గిలు జోసెఫ్ ఇప్పుడు అదే తరహా విమర్శలు చవి చూస్తోంది. ప్రముఖ మలయాళ మేగజైన్ 'గృహలక్ష్మి' తన ప్రత్యేక సంచికలో 'బహిరంగంగా స్తన్యమివ్వడం'పై ప్రచారం తెస్తున్నామంటూ గిలు జోసఫ్ చిత్రాన్ని ప్రచురించింది. బిడ్డకు స్తన్యమిస్తూ, కెమెరా వైపు గర్వంగా చూస్తున్నట్టు ఈ కవర్ పేజీపై గిలు కనిపిస్తుండగా, అసలు పెళ్లి కూడా కాని గిలుతో ఈ ఫోటో షూట్‌లు, అసభ్యకర చిత్రాలు ఏమిటని విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో మేగజైన్ ప్రచురణకర్తలతో పాటు గిలు జోసెఫ్ పైనా పోలీసు కేసు నమోదైంది. ఇండియా సహా చాలా దేశాల్లో బహిరంగంగా బిడ్డకు పాలివ్వడాన్ని వివాదాస్పద అంశంగానే చూస్తున్నారన్న సంగతి తెలిసిందే. షూ

పక్కింటి బాత్ రూమ్‌లో రహస్య కెమెరా అమర్చిన యువకుడు : అరెస్ట్

బెంగళూరు : సభ్య సమాజం తల దించుకునేలా వికృత చేష్టలకు పాల్పడిన ఓ యువకుడు కటకటాలపాలయ్యాడు. వివరాల్లోకి వెళితే, బెంగళూరు బనశంకరి ప్రాంతంలోని మైకో లే ఔట్ సార్వభౌమనగర్‌లో ఉంటున్న జీవన్ అనే యువకుడు ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల తన పక్కింటిలో ఉన్న బాత్ రూమ్‌లో రహస్య కెమెరాను అమర్చాడు. ఈ నేపథ్యంలో, బాత్ రూమ్‌కు వెళ్లిన సదరు పక్కింటి మహిళ అక్కడ కెమెరా ఉన్నట్టు గుర్తించింది. వెంటనే ఆ విషయాన్ని భర్తకు చెప్పింది. దీంతో, ఆయన పోలీసులకు ఈ విషయం గురించి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు ఈ పనికి పాల్పడింది జీవన్ అని గుర్తించి కటకటాల వెనక్కి పంపారు.

ఎస్ఎస్‌సీ స్కామ్‌పై విచారణకు డిమాండ్


న్యూఢిల్లీ : ప్రభుత్వ ఉద్యోగాల కోసం స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) నిర్వహించిన పరీక్షలో కుంభకోణం జరిగిందన్న ఆరోపణలపై సీబీఐచే విచారణ జరిపించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌సీ ఎగ్జామ్ కుంభకోణంపై సీబీఐ విచారణను పలువురు అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని, ఇది వారి భవిష్యత్‌కు సంబంధించిన అంశమని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఉద్యోగార్థుల డిమాండ్‌కు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని సీఎం ట్వీట్ చేశారు. కాగా, ఫిబ్రవరిలో నిర్వహించిన ఎస్ఎస్‌సీ ఎగ్జామ్‌లో ప్రశ్న పత్రం ముందుగానే లీకైందని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించిన ఆధారాలతో వారు సెలక్షన్ కమిటీ సభ్యులను కలిసి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

100 మిలియన్ల వ్యూస్ సాధించిన 'సాహొరే బాహుబలి' పాట



హైదరాబాద్ : 'బాహుబలి'కి బలమైన కథ కథనాలు... రాజమౌళి దర్శక ప్రతిభ... నేపథ్య సంగీతం ... ముఖ్య పాత్రధారులందరూ పాత్రల్లో ఇమిడిపోయిన తీరు... ఫోటోగ్రఫీ ప్రధానమైన ఆకర్షణలుగా నిలిచాయి. ఇక 'సాహోరే బాహుబలి' అంటూ సాగే టైటిల్ సాంగ్‌ను కూడా వీటి సరసన చేర్చవచ్చు. సంగీతం... సాహిత్యం... చిత్రీకరణ పరంగా ఈ పాట ప్రేక్షకులను కథలోకి, పాత్రల మధ్యలోకి తీసుకువెళ్లింది. ఒక్క మాటలో చెప్పాలంటే మనసు మనసును ఈ పాట మంత్రించి వేసింది. అలాంటి ఈ వీడియో పాట యూట్యూబ్‌లో 100 మిలియన్ల వ్యూస్‌ను దక్కించుకుంది. 'లహరి' మ్యూజిక్ యూట్యూబ్ చానల్ ద్వారా ఈ పాటను 86 మిలియన్ల మంది వీక్షించగా, దిల్ రాజు యూట్యూబ్ చానల్ ద్వారా 18 మిలియన్ల మంది చూశారు. మొత్తానికి 'బాహుబలి' మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుందన్న మాట.

అనుష్క శర్మ సినిమాను బ్యాన్ చేసిన పాక్



ఇస్లామాబాద్ : బాలీవుడ్ నటి అనుష్క శర్మ నటించిన 'పరి' సినిమా శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, పాకిస్తాన్ మాత్రం ఈ చిత్రంపై బ్యాన్ విధించింది. పాక్ సెన్సార్ బోర్డు సినిమాను నిషేధించిందని, ఇందులోని కొన్ని సన్నివేశాలు ముస్లిం మనోభావాలను కించపరిచేలా ఉన్నాయనే భావనతో నిషేధం విధించారని 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఛైర్మన్ చౌధురి ఇజాజ్ కర్మా మాట్లాడుతూ, పాక్ సంస్కృతికి, ఇస్లామిక్ చరిత్రకు వ్యతిరేకంగా ఉన్న సినిమాలు ఇక్కడ తిరస్కరింపబడతాయని చెప్పారు. అడ్వాన్స్ బుకింగ్స్ చేసుకున్న టిక్కెట్లకు సంబంధించిన డబ్బులను తిరిగి ఇచ్చేస్తామని థియేటర్ల నిర్వాహకులు తెలిపారు. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన 'ప్యాడ్‌మన్' సినిమాను కూడా పాక్ నిషేధించిన సంగతి తెలిసిందే.

కోహ్లీ దూకుడు.. ధోనీ ప్రశాంతత సూపర్ జోడీ : కపిల్‌దేవ్

న్యూఢిల్లీ : క్రికెట్ మైదానంలో విరాట్ కోహ్లీ ఎంత దూకుడుగా కనిపిస్తాడో.. మహేంద్ర సింగ్ ధోనీ అంత ప్రశాంతంగా కనిపిస్తాడు. కోహ్లీ దూకుడు.. మహేంద్ర సింగ్ ధోనీ ప్రశాంతత ఈ రెండు అంశాలు టీమిండియా 2019 ప్రపంచకప్ అందుకునేందుకు ఎంతో దోహదపడతాయని అంటున్నాడు భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్. భారత్‌కు తొలి ప్రపంచకప్ అందించిన సారథి కపిల్‌దేవ్. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తదుపరి ప్రపంచకప్‌లో భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ దూకుడు.. మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ప్రశాంతత భారత్ మరోసారి ప్రపంచకప్ అందుకునేందుకు దోహదపడతాయి. ఇలాంటి కాంబినేషన్లు ఉండటంలో ఎలాంటి తప్పులేదు. జట్టుకు ఇది చాలా అవసరం. ఎలాగంటే మైదానంలో ఎవరైతే ప్రశాంతంగా ఉంటారో వారు ఆటను బాగా అర్థం చేసుకోగలరు. అలాగే మరోపక్క దూకుడు ప్రదర్శించే ఆటగాళ్లు ఉండాలి అని కపిల్‌దేవ్ వివరించాడు. జట్టులో అందరూ దూకుడు ప్రదర్శించే ఆటగాళ్లు ఉన్నా ప్రమాదమే. అలాగని అందరూ ప్రశాంతంగా ఉన్నా కష్టమే. అందుకే ఈ రెండు కలిసి ఉండాలి. ఇది జట్టుకు ఎంతో ఉపయోగపడుతుంది అని కపిల్ వివరించాడు.



మెగా టోర్నీ కోసమేనా
రైనా రీ ఎంట్రీ?



న్యూఢిల్లీ : భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్ సురేశ్ రైనాకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. బ్యాట్‌తో మెరువులు మెరిపించే సత్తాతో పాటు అవసరసమైన సందర్భాల్లో పార్ట్ టైమ్ స్పిన్నర్‌గా అవతారమెత్తి వికెట్లను సాధించే ఆటగాడు రైనా. దాంతో పాటు చురుకైన ఫీల్డర్ కూడా. మెరువు ఫీల్డింగ్‌తో అనేక అద్భుతమైన క్యాచ్‌లను అందుకుని మ్యాచ్ ను టర్న్ చేసిన ఘనతలు ఎన్నో. మరొకవైపు రెండు వన్డే ప్రపంచకప్‌లు ఆడిన అను భవం ఉన్న ఆటగాడు సురేశ్ రైనా. దశాబ్ధ కాలంలో ఎన్నో అవార్డులు, మరెన్నో మైలు రాళ్లను రైనా సాధించాడు. కొన్నాళ్లుగా జట్టుకు దూరంగా ఉన్న రైనా.. ఇటీవల దక్షిణా ఫ్రికాతో జరిగిన ట్వంటీ 20 సిరీస్‌లో రాణించి మిగతా యువ క్రికెటర్లకు సవాల్ విసిరాడు. టీమిండియా క్రికెట్‌లో ఒకప్పుడు వెలుగు వెలిగిన ఆల్‌రౌండర్ సురేశ్ రైనా, ప్రస్తుతం జట్టులో స్థానం కోసం పోరాటం చేస్తున్నాడు. ఇతని దృష్టి మొత్తం 2019 ప్రపంచ కప్‌పైనే ఉంది అప్పటికి భారత వన్డే జట్టులో చోటు దక్కించుకోవాల నేది అతని లక్ష్యం. ఆ క్రమంలోనే సఫారీలతో టీ20 సిరీస్‌లో రైనా తన మార్కు ఆటను చూపెట్టాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 15, 31, 43 స్కోర్లు సాధించాడు. అంతేకాదు భారత జట్టు టీ 20 సిరీస్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇ ప్పుడు శ్రీలంకలో జరిగే ముక్కోణపు సిరీస్‌లో రాణించి తన స్థానాన్ని మరింత సుస్థి రం చేసుకునే పనిలో పడ్డాడు. ఆ సిరీస్‌లో రైనా కొన్ని భారీ ఇన్నింగ్స్‌లు ఆడితే అతని స్థానానికి ఢోకా ఉండకపోవచ్చు.

రైనా సమ్‌థింగ్ స్పెషల్

రైనా కచ్చితంగా ఒక స్పెషలిస్టు బ్యాట్స్‌మన్ అనడంలో సందేహం లేదు. అంతే కాదు అతడు జట్టులో సమ్‌థింగ్ స్పెషల్ అని కూడా అనాలి. టీ 20ల్లో సెంచరీ చేసిన మూడో బ్యాట్స్‌మన్ రైనా కాగా, టీ 20 వరల్డ్ కప్‌లో శతకం సాధించిన మొదటి క్రికెటర్ కూడా. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన మొదటి భారత ఆటగాడు కూడా రైనానే. ఇక వన్డే, టీ20 ప్రపంచకప్‌లలో సెంచరీలు చేసిన తొలి టీమిండియా క్రికెటర్ ఘనత రైనా సొంతం. ఇవన్నీ రైనా తిరిగి జట్టులో చోటు దక్కించుకోవడానికి ఉపయోగపడ్డాయనే చెప్పాలి.

ప్రపంచ కప్ కోసమే పునరాగమమా?

భారత జట్టులో రిజర్వ్ బెంచ్ సత్తా బలంగా ఉన్నప్పటికీ రైనాకు మరో అవకాశం ఇవ్వ డానికి కారణం మాత్రం వచ్చే వరల్డ్ కప్‌కు ముందుగా చేసిన ప్రయోగంగానే కనబడు తోంది. సఫారీలతో సిరీస్‌లో రైనా మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అయితే రైనా రీ ఎంట్రీకి ముందు కోహ్లినే ఈ స్థానంలో బరిలోకి దిగేవాడు. అయితే రైనాను మూడో స్థానంలో బరిలోకి దింపి, కోహ్లి నాల్గో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తే మన బ్యాటింగ్ విభాగం మరింత బలపేతమవుతుందనేది టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన. గత కొంతకాలంగా నాల్గో స్థానంలో టీమిండియా కొన్ని సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రధానంగా ఈ స్థానంలో అజింక్యా రహానే, మనీష్ పాండేలతో పాటు పలువురు ఆట గాళ్లను పరీక్షించినా పెద్దగా ఫలితం కనిపించలేదు. ఆ క్రమంలోనే రైనా పునరాగమనం ఈజీ అయ్యింది. మూడో స్థానంలో రైనా బ్యాటింగ్‌కు వస్తే, నాల్గో స్థానంలో పరుగుల మెషీన్ కోహ్లి ఉండనే ఉన్నాడు. ఈ రెండు స్థానాలను పటిష్టం చేస్తే ఏడో స్థానం వరకూ మన బ్యాటింగ్‌కు ఢోకా ఉండదు. ఇక ఐదో స్థానంలో కూడా రైనా బ్యాటింగ్ అతికినట్లు సరిపోతుంది. ఇక్కడ కూడా భారత బ్యాటింగ్‌లో కొద్దిపాటి వైఫల్యం కనబడుతోంది. ఆ నేపథ్యంలో వరల్డ్ కప్ నాటికి రైనాను ప్రయోగిద్దామనే కారణంతో అతనికి జాతీయ జట్టులో మరొకసారి చోటు కల్పించారనేది కాదనలేని వాస్తవం. మరి ఈ ప్రయోగంలో రైనా సక్సెస్ అవుతాడా..లేదా అనేది మరికొన్ని మ్యాచ్‌ల్లో స్పష్టత వస్తుంది. ఈ క్రమం లోనే శ్రీలంకలో జరిగే ముక్కోణపు టీ 20 సిరీస్ రైనా ఒక సవాల్. ఇక్కడ రాణిస్తే వన్డే జట్టులోకి రావాలన్న రైనా ఆకాంక్ష నెరవేరడమూ ఖాయమే. ఆల్ ది బెస్ట్ టూ రైనా.



అరుణరెడ్డికి ఘనస్వాగతం

హైదరాబాద్ : ప్రపంచ కప్ జిమ్నాస్టిక్స్‌లో పతకం సాధించి చరిత్ర సృష్టించిన తెలంగాణ ఆడబిడ్డ బుద్దా అరుణ రెడ్డి శుక్రవారం నాడు స్వస్థలానికి చేరుకుంది. ఆమెకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. ప్రపంచకప్‌లో పతకాన్ని సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా గుర్తింపు పొందిన అరుణను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం శంషాబాద్ నుంచి హైదర్‌గూడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ప్రపంచ్ కప్ జిమ్నాస్టిక్స్‌లో కాంస్య పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కుటుంబ సభ్యుల సహకారం, ప్రభుత్వ సహాకారంతో ఈ మెడల్ సాధించినట్టు ఆమె పేర్కొన్నారు. జిమ్నాస్టిక్స్‌లో బంగారు పతకం సాధించడమే తన లక్ష్యమని అరుణ రెడ్డి తెలిపారు. అంతకు ముందు ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (ఓఏటీ) అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. రంగారావు, తెలంగాణ జిమ్నాస్టిక్స్ సంఘం కార్యదర్శి కె.మహేశ్వర్ న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఆమెను కలిసి సత్కరించారు. ప్రపంచకప్‌లో పతకాన్ని సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా గుర్తింపు పొందిన అరుణను చూసి దేశం ఎంతో గర్విస్తోందని రంగారావు అన్నారు. భవిష్యత్తులో అరుణబుద్దారెడ్డి మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

ఆ అనుభవం చాలా విలువైనది : కోచ్ రవిశాస్త్రి



న్యూఢిల్లీ : భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనికి ప్రధాన కోచ్ రవిశాస్త్రి మరొకసారి మద్దతుగా నిలిచాడు. ఒక ఆటగాడిగా, ఒక కెప్టెన్‌గా, ఒక వికెట్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉన్న ధోనిలో ఇంకా ఎంతో అసాధారణ ప్రతిభ దాగి వుందని రవిశాస్త్రి కితాబిచ్చాడు. ఈ క్రమంలోనే ధోని అనుభవం మార్కెట్‌లో దొరికే వస్తువు కాదంటూ తనదైన శైలిలో బదులిచ్చాడు. 'క్రికెట్ వరల్డ్‌కు దొరికిన ఒక గ్రేటెస్ట్ వన్డే ఆటగాడు ధోని. అంతేకాదు.. అరుదైన ఆటగాడు కూడా. ప్రస్తుతం ధోనిని ఫిట్‌నెస్ పరంగా చూస్తే ఎంతో ముందంజలో ఉన్నాడు. ఫైనల్ ఓవర్లలో మ్యాచ్‌ను ముగించి మంచి మ్యాచ్ ఫినిషర్‌గా ధోని గుర్తింపు తెచ్చుకున్నాడు. ధోనిలా మ్యాచ్‌ను ఫినిష్ చేసే ఆటగాళ్లు క్రికెట్ చరిత్రలో చాలా తక్కువనే చెప్పాలి. సాధారణంగా 5,6,7 స్థానాల్లో బ్యాటింగ్ దిగే ధోని ఆ స్థానాల్లో తన మార్కును ఆటను చూపెడుతునే ఉన్నాడు. అతని అనుభవానికి సబ్‌స్టిట్యూట్ లేదు. అతని అనుభవం భారత జట్టుకు చాలా విలువైనది. అది మార్కెట్‌లో దొరికే వస్తువు ఎంత మాత్రం కాదు' అని రవిశాస్త్రి తెలిపాడు.

మహిళల ముక్కోణపు టోర్నీ షెడ్యూల్‌లో మార్పు!

ముంబయి : భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్ల మధ్య ఈ నెలలో జరగనున్న ముక్కోణపు టోర్నీ షెడ్యూల్‌లో మార్పు లు చోటు చేసుకోనున్నట్లు సమాచారం. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 22 నుంచి ఏప్రిల్ 3 వరకు భారత్ – ఇంగ్లాండ్ – ఆస్ట్రేలియా మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ జరగాల్సి ఉంది. ఐతే ఈ నెల 31తో మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేసే స్టార్ స్పోర్ట్స్‌తో బీసీసీఐ ఒప్పందం ముగియనుంది. దీంతో ఈ ముక్కోణపు టోర్నీని కాస్త ముందుకు జరపాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ సిరీస్ కంటే ముందు భారత్–ఆస్ట్రేలియా మధ్య మార్చి 12 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ముక్కోణపు సిరీస్ అనంతరం భారత్–ఇంగ్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఇప్పుడు ఏ సిరీస్ షెడ్యూల్‌లో మార్పులు చేస్తారో తెలియాలంటే మాత్రం వేచి ఉండాల్సిందే. ఫిబ్రవరిలో భారత్–దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయలేదు. దీంతో పలువురు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో ఇక నుంచి మహిళల మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయాలన్న యోచనలో ఉంది బీసీసీఐ. అందుకే ఈ మార్పులు. 2018 ఏప్రిల్ 1 నుంచి ఐదేళ్లకు అంటే 2013 మార్చి 31 వరకు ప్రసార హక్కుల కోసం ఇప్పటికే బీసీసీఐ టెండర్లు పిలిచింది.

23 ఏళ్లకే అకాడమీని ప్రారంభించిన శాంసన్



తిరువనంతపురం : భారత యువ క్రికెటర్ సంజు శాంసన్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే అకాడమీని ప్రారంభించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో 23 ఏళ్ల శాంసన్ రాజస్థాన్ రాయల్స్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. క్రికెట్‌తో పాటు ఫుట్‌బాల్ ఆటగాళ్లకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన సిక్స్ గన్స్ స్పోర్ట్స్ అకాడమీని ఎంపీ శశి థరూర్ ప్రారంభించారు. ఈ అకాడమీని కేవలం క్రికెట్‌కు మాత్రమే పరిమితం చేయలేదని.. ప్రతిభ కలిగిన ఫుట్‌బాల్ క్రీడాకారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా శిక్షణ ఇస్తామని శాంసన్ వివరించాడు. తిరువనంతపురంలో అకాడమీ ఉన్నప్పటికీ సెలక్షన్ క్యాంపులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని పేర్కొన్నాడు. సంజు తండ్రి ఢిల్లీ పోలీసు డిపార్ట్‌మెంట్ తరఫున ఫుట్‌బాల్ క్రీడకు ప్రాతినిధ్యం వహించాడు. అకాడమీకి అతని తండ్రి సహకారం అందించనున్నాడు. దేశవాళీ టోర్నీల్లో అద్భుతంగా రాణించిన శాంసన్ రాయల్స్ జట్టులో చేరడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నాడు.

ఫెడరర్ డబుల్ ధమాకా
ఆరు పురస్కారాలతో కొత్త చరిత్ర



మొనాకో : ప్రతిష్టాత్మక లౌరెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డుల్లో స్విస్ టెన్నిస్ దిగ్గజం ఫెడరర్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఏడాది వరల్డ్ స్పోర్ట్స్‌మెన్ ఆఫ ద ఇయర్‌తో పాటు బెస్ట్ కమ్‌బ్యాక్ పురస్కారాలను సొంతం చేసుకున్నాడు. దీంతో కెరీర్‌లో మొత్తం ఆరు లౌరెస్ అవార్డులను గెలుచుకున్న తొలి క్రీడాకారుడిగా రికార్డులకెక్కాడు. గతంలో ఎవరికీ ఇన్ని అవార్డులు దక్కలేదు. వరల్డ్ స్పోర్ట్స్‌మెన్ అవార్డు కోసం రాఫెల్ నాదల్ (టెన్నిస్), క్రిస్టియానో రొనాల్డో (ఫుట్‌బాల్), లూయిస్ హామిల్టన్ (ఫార్ములావన్) నుంచి గట్టిపోటీ ఎదురైనా చివరకు ఫెడ్డీ విజేతగా నిలిచాడు. ప్రమాదకరమైన మోకాలి గాయం నుంచి కోలుకుని ఆస్ట్రేలియా ఓపెన్, వింబుల్డన్ టైటిల్స్‌ను సాధించడం ఫెడరర్‌కు బాగా కలిసొచ్చింది. మహిళల కేటగిరీలో అమెరికా టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్‌కు స్పోర్ట్స్ వుమెన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం దక్కింది. ఆస్ట్రేలియా ఓపెన్‌తో కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్‌ను దక్కించుకోవడం ఆమెకు అవార్డును తెచ్చిపెట్టింది. ఓవరాల్‌గా సెరెనా కెరీర్‌లో ఐదు లౌరెస్ అవార్డులు ఉన్నాయి. ఇప్పటివరకు ఏ మహిళా క్రీడాకారిణి కూడా ఇన్ని అవార్డులు సాధించలేదు. నాదల్ ఖాతాలో మూడు అవార్డులు ఉన్నాయి. 36 ఏండ్ల వయసులో నంబర్‌వన్‌కు చేరుకుని ఈ అవార్డును గెలుస్తానని అనుకోలేదని ఫెడరర్ అన్నాడు. ఈ ఏడాది నాకెంతో ప్రత్యేకం. లౌరెస్ అవార్డులను నేను చాలా గౌరవిస్తా. ఈ ఏడాది మరో రెండు గెలువడం చాలా అద్భుతంగా అనిపించింది. నాకు మద్దతుగా నిలిచిన లౌరెస్ అకాడమీకి కృతజ్ఞతలు. అని ఫెడరర్ పేర్కొన్నాడు.

బంగ్లా కోచ్‌గా విండీస్ లెజెండర్!

ఢాకా : శ్రీలంక టూర్ కోసం బంగ్లా తాత్కాలిక కోచ్‌ను నియమించింది. వెస్టిండీస్ లెజెండరీ పేస్‌బౌలర్ కోర్ట్నీ వాల్ష్ ఈ సిరీస్‌కు కోచ్‌గా వ్యవహరించనున్నాడు. 2016 నుంచి వాల్ష్.. బంగ్లాదేశ్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. వరుసగా విఫలమవుతున్న టీమ్‌కు బాధ్యత వహిస్తూ.. గతేడాది అక్టోబర్‌లో కోచ్‌గా ఉన్న చండికా హతురసింఘ తన పదవికి రాజీనామా చేశాడు. అప్పటి నుంచి ఈ పదవి ఖాళీగానే ఉంది. మాజీ కెప్టెన్ ఖాలెద్ మహ్మూద్ టీమ్ డైరెక్టర్ కమ్ కోచ్‌గా కొన్ని రోజులు బాధ్యత వహించాడు. అయితే శ్రీలంకతో సొంతగడ్డపై జరిగిన టెస్ట్, టీ20 సిరీస్‌లను బంగ్లాదేశ్ ఓడిపోయింది. ఇప్పుడు వాల్ష్‌పై భారీ ఆశలు పెట్టుకుంది ఆ టీమ్. శ్రీలంక, ఇండియాతోపాటు బంగ్లాదేశ్ కూడా తలపడే ట్రై సిరీస్ ఈ నెల 6 నుంచి మొదలుకానుంది. దీనికోసం టీమ్‌ను ప్రకటించింది అక్కడి బోర్డు. షకీబుల్ హసన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ధీరుల ఘాథ దీనంగా..



- ఓ వెలుగు వెలిగిన విండీస్ అర్హత కోసం ఆరాటం
- రేపటి నుంచి ప్రపంచకప్ అర్హత పోటీల్లో ప్రాతినిధ్యం
- రెండు స్థానాల కోసం పది జట్ల పోటీ
- పసికూనలతో పోటీపడే పరిస్థితికి వెస్టిండీస్
- సూపర్ ఫాంలో ఆఫ్ఘనిస్థాన్
- ఛాన్స్ ఎవ్వరికో చూడాలి

హైదరాబాద్ : వెస్టిండీస్ క్రికెట్ జట్టు అంటేనే... ప్రపంచ క్రికెట్‌లో ఒక సంచలనం... ప్రపంచకప్‌ను విశ్వానికి పరిచయం చేసిన ధీరులు వాళ్లే... ఆటకు దూకుడు నేర్పింది వాళ్లే... భయానక బౌలింగ్‌ను రుచి చూపించిందీ వాళ్లే...క్లైవ్ లాయిడ్, రిచర్డ్స్ మెరువులు.. వాల్ష్, ఆంబ్రోస్‌ల నిప్పులు చెరిగే బంతులు.. క్రికెట్‌ను కొత్త వుంతలు తొక్కించిన లారా బ్యాటింగ్ విన్యాసాలు... క్రిస్‌గేల్ చేసిన విధ్వంసం..ఇలా గతమంతా ఘనం... ప్రస్తుతం మాత్రం భయానకం... ప్రపంచ క్రికెట్‌ను శాసించిన జట్టు ఇప్పుడు ప్రపంచకప్ అర్హత కోసం పాకులాడుతుంది. నేపాల్, హాంకాంగ్ వంటి పది చిన్నజట్లతో పోటీకి దిగుతున్నది.

ఇంగ్లండ్ ఆతిథ్యమిస్తున్న 2019 ప్రపంచకప్‌కు అర్హత సాధించాలని వెస్టిండీస్ జట్టు పరితపిస్తున్నది. నిజానికి 2007 ప్రపంచకప్‌లో 16 జట్లు పాల్గొనగా, 2011, 2015లో 14 జట్లు పాల్గొన్నాయి. అయితే ఐసీసీ 2019, 2023కు గాను జట్ల సంఖ్యను పదికి కుదించడంతో విండీస్‌కు తిప్పలు మొదలయ్యాయి. ఐసీసీ వన్డే చాంపియన్‌షిప్‌లో సెప్టెంబర్ 30,2017 వరకు అగ్రస్థానంలో ఉన్న 8 జట్లు నేరుగా ప్రపంచకప్‌కు అర్హత సాధించాయి. మిగతా రెండు బెర్తుల కోసం పది జట్లు అర్హత మ్యాచ్‌ల్లో పోటీకి దిగుతున్నాయి. ఇందులో వెస్టిండీస్ ఉండడమే ఇప్పుడా జట్టు దీనావస్తను ఎత్తిచూపిస్తుంది. ఈ మ్యాచ్‌లు జింబాబ్వేలో మార్చి 4 నుంచి 25 వరకు జరుగనున్నాయి.

శిఖరం నుంచి పాతాళానికి

1975లో తొలిసారి క్రికెట్ ప్రపంచ కప్ జరుగనున్న లాయిడ్ నాయకత్వంలోని వెస్టిండీస్ విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో లాయిడ్ 82 బంతుల్లోనే సెంచరీ చేసి దూకుడుకు నిర్వచనం చెప్పాడు. ఆ తర్వాత 1979లోనూ ఇంగ్లండ్‌పై గెలిచి రెండోసారి జగజ్జేతగా నిలిచింది. 1983లో కపిల్‌దేవ్ సారథ్యంలోని భారత్, వెస్టిండీస్ హ్యాట్రిక్ కలలను చెరిపేసి విజేతగా అవతరించింది. అప్పటి నుంచి వెస్టిండీస్‌కు ప్రపంచకప్ అందని ద్రాక్షే అయింది. 1996లో సెమీఫైనల్, 2011, 15లో క్వార్టర్ ఫైనల్స్ మినహా మిగతా ప్రపంచకప్ టోర్నీల్లో గ్రూప్ దశకే పరిమితమైంది. ఇప్పటి వరకు జరిగిన అన్ని (11) ప్రపంచకప్ టోర్నీల్లోనూ విండీస్ ఆడింది.

గేల్ ఒక్కడు చాలా?

ప్రపంచకప్‌కు అర్హత సాధించగలదా..? అని వెస్టిండీస్ జట్టును విమర్శకులు వెక్కిరిస్తున్న వేళ ఆ దేశ బోర్డు కనీసం సత్తా ఉన్న ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. క్రిస్‌గేల్, శామ్యూల్స్‌ను జట్టులోకి తీసుకున్నా.. పొలార్డ్, నరైన్, బ్రావో, రస్సెల్ వంటి మ్యాచ్ విన్నర్లను పక్కన పెట్టింది. జాసన్ హోల్డర్ సారథ్యంలోని విండీస్‌లో బ్రాత్‌వైట్, బిషూ, ఎవిన్ లూయిస్ తప్ప చెప్పుకోతగ్గ ఆటగాళ్లెవరూ లేకపోవడం ఆ జట్టు క్వాలిఫయింగ్ ఆశలను దెబ్బతీసే అవకాశం ఉన్నది. 2017లో వెస్టిండీస్ 22 వన్డేలు ఆడి కేవలం 3 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఇందులో గేల్ ఆరు మ్యాచ్‌ల్లోనే ఆడాడు. అయితే అర్హత పోటీల్లో గేల్ తన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తే విండీస్‌కు ప్రపంచకప్ బెర్త్ ఖాయం.

కసికూనలతోనే..

వెస్టిండీస్ జట్టు తమ ప్రత్యర్థులను పసికూనలే కదా అని భావిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఆఫ్ఘనిస్థాన్, జింబాబ్వే, ఐర్లండ్ జట్లతో విండీస్‌కు గట్టి పోటీ ఎదురవనున్నది. ముఖ్యంగా గత ప్రపంచకప్‌లో ఆడిన ఆఫ్ఘనిస్థాన్ ఈసారి క్వాలిఫయింగ్ పోటీలో ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. స్పిన్ బౌలర్ రషీద్‌ఖాన్, జర్దాన్, నబి, షెహజాద్ వంటి కీలక ఆటగాళ్లు ప్రత్యర్థులకు సవాల్‌గా మారనున్నారు. ఇక 2015 ప్రపంచకప్‌లో విండీస్‌కు షాకిచ్చిన ఐర్లండ్ మరోసారి ప్రతాపం చూపెట్టాలని ఉవ్విళ్లూరుతున్నది. సొంతగడ్డపై ఆడటం జింబాబ్వేకు అనుకూలించే విషయం. తొలిసారి ప్రపంచకప్‌కు అర్హత సాధించాలని పట్టుదలతో ఉన్న నేపాల్‌నూ తక్కువ అంచనా వేయలేం. ఐపీఎల్ వేలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లెగ్ స్పిన్నర్ సందీప్ లమిచ్చానే నేపాల్ జట్టులో కీలకం కానున్నాడు. పై జట్లలోని స్పిన్నర్ల నుంచి విండీస్ బ్యాట్స్‌మన్‌కు ప్రమాదం పొంచి ఉన్నది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·